THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204305
UNIVERSAL LIBRARY

NARMADA

PU[illegible]KUTSEEYAM.

P. Z. Narasimha Rau,

శ్రీ

నర్మదాపురుకుత్సీయము.

[అయిదంకముల నాటకము.]

ఇ3 305

ప్రచండ చాణిక్యము; సారంగధరచరిత్రము
మొదలగు నాటకములు రచించిన,

పానుగంటి లక్ష్మీనరసింహారావుగారిచే

రచియింపఁబడి,

తణుకు

శ్రీ సౌదామినీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి

ప్రకటింపఁబడియె.

1909

కాపీరైటు] మూడవకూర్పు 1000 ప్రతులు. [రిజిష్టర్డు.

వెల 0—12—0

పీఠిక.

ఇది నా ప్రథమనాటకము. షట్చక్రవర్తులలో నొకఁడని ప్రసిద్ధిఁ గాంచిన పురుకుత్సునిగూర్చి శ్రవ్యప్రబంధము లేదనియెంచి దీనిని వ్రాసితిని. ఆ న 1900 సం॥ యేప్రియల్ 27 తేదిని మొదలుపెట్టి ఆన 1900 సం॥ మెయి 26 తేదిని దీనిని ముగించితిని.

ఆంధ్రభాగవతమునఁ బురుకుత్సచక్రవర్తినిగూర్చి రెండుపంక్తుల కంటె హెచ్చుగ వ్రాయఁబడి యుండకపోవుటఁబట్టి కొంతకథను గల్పింపవలసివచ్చెను. పండితులు గుణమును గ్రహించి దోషముల నాకు దయతోఁ దెలియఁజేసినచో సవరించుకొందును.

కొన్ని సంవత్సరములక్రిందట నే గ్రంథప్రతులన్నియు విక్రయమై పోవుటఁబట్టి మహారాజరాజశ్రీ శ్రీపీఠికాపుర సంస్థానాధిపతులగు శ్రీశ్రీ రాజా రావు వేంకటకుమారమహీపతిసూర్యారావుబహద్దరు వారు దయాపూర్వకముగ నొసఁగిన ద్రవ్యసాహాయ్యముచే దీనిని తిరిగి ముద్రింపించితిని. లోకోపకారధురీణులగు వీరికిఁ బరమేశ్వరుఁడు సర్వసౌఖ్యముల నిత్యాధికముగ నిచ్చి రక్షించుగాక. ఈనడుమను వీరియాస్థానమున జరిగిన వీణాగానవినోదమున నేనొసఁగినపద్యము నిచ్చటఁ బొందుపఱచితిని.

సీ. స్వజనుల నేరీతిఁ బరిపాలన మొనర్తు
వాశ్రితు నెవ్వాని నాచరింతు,
వాదాయమున నెంత యర్థ్యాళికిచ్చెద
వెదటు చేసిన భృత్యు నెదగణింతు,
వవనిపాలుర నేడియార్జించినాఁడవు
కవితగానంబు నేకరణి విందు,
వెట్లుగా పృథుసౌఖ్య మీక్షింపఁగానుంటి
వాత్మసంస్తుతుల కేమందువయ్య,

గీ. సరిగ ధని సగమ పనినిసరిగగరిమ
మరి మరిగ పాపనినిగని సరిసరియను
వీణ కాని ‘మా’, వెన్క ‘నీ’ వీణవరుస
మీఁద ‘నీ’, వెన్క ‘మా’, సూర్యమేదినీశ.

పిఠాపురము.
9-11-09.

పానుగంటి లక్ష్మీనరసింహారావు.

ఈనాటకమున వచ్చుపాత్రలు.

పురుషులు.

పురుకుత్సుఁడు—కథానాయకుఁడు.

విదూషకుఁడు.

చిత్రకేతుఁడు—గంధర్వుఁడు.

అంశుమంతుఁడు—ఉరగలోకరాజుయొక్క ప్రధాని.

విశ్వామిత్రుఁడు—ముని

నారదుఁడు—ముని

ఇంద్రుఁడు. చంద్రుఁడు. బృహస్పతి. సూర్యుఁడు.	దేవతలు.

మాంధాతుఁడు—ఉరగలోకరాజు.

సూత్రధారుఁడు—అంతరనాటకములోనివాఁడు.

స్త్రీలు.

నటి—అంతరనాటకములోనిది.

శచి—ఇంద్రునిభార్య.

సుమతి—పురుకుత్సునిదేవి.

కల్యాణి—సుమతియొక్క చేటి.

నర్మద—కథానాయకురాలు.

నవమాలిక—నర్మదయొక్క చేటిక.

శ్రీ

నర్మదాపురుకుత్సీయము.

నాంది

ఉ. అందఁగరాని సీమలకు ♦ నందఁగఁజేసి ఘటింపరాని గీ
తిం దనరారు కార్యముల ♦ తిత్వోచితంబుగ సంఘటించి ర
క్తిం దెరపైని బొమ్మలకు ♦ తే తెలియుతక్కులనాడఁజేసి స్వ
చ్ఛందముగాఁగ జీవకళ ♦ సాకెను లోకవిభుం దలంచెదన్.

సూ—(ప్రవేశించి) పారిపార్శ్వకా!

పారి—(ప్రవేశించి) పిలువనక్కఱలేదు. కానిన్వృత్తికై నువుకోర్వుఱుపంబడిన లోలి తెలియుతక్కులు మాకు నిన్వృత్తియందుకూడఁ దప్పవాయేమి?

సూ—(నవ్వుచు) ఇప్పుడాడఁబోవు నర్మదాపురుకుత్సీయనాటకమెవరు రచియించిరో యెఱుఁగుదువా?

పారి—ఎఱుఁగుదును పానుగంటి లక్ష్మీనరసింహారావు.

సూ—ఔను ఇదియాతని ప్రథమనాటకము ఆతఁడేమతమునఁబుట్టెనో యెఱుఁగుదువా?

పారి—ద్వైతమతమునఁగాదా

సూ—ముక్తిదశాసందర్భమునఁ దన్మతసాంప్రదాయము కొంచెము హెచ్చుతగ్గుగ నీవనినట్టిదే కద!

(నేపథ్యమున) ఓహో!

పారి—మతసాంప్రదాయములు పూర్ణముగఁ దెలియకముందే మీరుచేసిన సిద్ధాంతమునకు వెనుకనుండి యెవ్వఁడో మహానుభావుఁడా మోడమా?

(నేపథ్యమున) ఎవ్వఁడో మహానుభావుఁడీసమయమందే యూర్ధ్వలోకమునుండి యిచ్చటికి విచ్చేసినట్లుతోఁచుచున్నది.

సూ—నాటకమారంభమైనది పాతాళవాసియగు నంశుమంతుఁడు స్వర్గవాసియగు చిత్రకేతునిగూర్చి యిట్లుపలుకుచున్నాఁడు. మనము లోనికిఁ బోవుదము.

(నిష్క్రమించుచున్నారు)

ఇది ప్రస్తావన.

---

*

శ్రీ

నర్మదాపురుకుత్సీయము.

ప్రథమాంకము.

రంగము—విశ్వామిత్రాశ్రమపరిసరారణ్యభూమి.

[ఊర్ధ్వలోకమునుండి చిత్రకేతుండును, ఉరగలోకమునుండి యంశుమంతుండు నేక కాలమున చెంగొనుకనై ప్రవేశించుచున్నారు.]

అంశు—ఓహో! ఎవ్వఁడో మహానుభావుఁ డిటునిటు చూచుచు నూర్ధ్వలోకమునుండి యిచ్చటికి విచ్చేసినట్లు తోఁచుచున్నది.

గీ. ఉరగదేవలోకంబుల ♦ నుండి యొకట
దిగితి మిద్దఱు వేడ్కలు ♦ దిక్కులందు
ప్రాగ్గిరి శశి, ప్రతీచిని ♦ భాస్కరుండుఁ
బూర్ణిమాసంధ్య నొకసారి ♦ పొలుచునటుల.

ఆతనిసమీపించి యెవ్వరో తెలిసికొనెదను.

(సమీపించి) నమస్కారము మహానుభావా!

చిత్ర—మహనీయా! అనేకనమస్కారములు.

గీ. ఎవరు మీరని యడుగంగ ♦ నితనిజిహ్వ
సంభ్రమము నొంద మనసు త ♦ త్సంభ్రమంబు
బాపలేదయ్యెఁ గర్ణంబు ♦ బలిమిచేస
వారుబట్టిన దాఁటున ♦ శ్వాంబుకరణి.

అంశు—నే నురగలోకవాసుఁడను, అంశుమంతుం డనువాఁడను, భూలోకమందలిచిత్రములను జూడ వచ్చినాఁడను. తా మెవ్వరో సెలవిచ్చెదరా?

చిత్ర—నే నింద్రలోకమున నుండువాఁడను. ఇంద్రునియానతిపైని తఱుచుభూలోకమునకు వచ్చి యిచ్చటివిశేషము లాతనికి విన్నవించుచుందును. చిత్రకేతుఁ డని నన్నుఁ బిలుతురు.

అంశు—ఆహా! చిత్రదర్శనార్థమై వచ్చిననాకు చిత్రకేతుదర్శనమే ప్రథమముం దయ్యెఁగదా! ఇఁక ముందు చిత్రమున కేమికొదువ? అయ్యా! మనయాకస్మికసఖ్య మత్యంతసౌఖ్యప్రద మగుఁగాక.

చిత్ర—మిత్రమా! చింతనాపూర్వమైన సుఖముకంటె ఆకస్మికసుఖమే వేయిమడుంగు లధికముసుమా!

అంశు—సందేహ మేమి మిత్రమా! ఇంద్రునకు క్షేమమేకదా.

చిత్ర—వయస్యా! ఏల యిట్లడుగుచుంటివి!

గీ. మూఁడులోకంబు లేలుచు ♦ పూర్ణభోగి
కేల యక్షేమములు గల్గు ♦ బేలసఖుఁడ!
సుధకు నాకరమైనట్టి ♦ విధున కేల
చల్లఁదనమున కొంకలోటు ♦ సంభవించు?

అంశు—మిత్రమా! అది సరి కాదు. త్రిలోకరాజ్యభారనిర్వహణశీలుఁడని చెప్పితివికదా.

గీ. కార్యభారవహుఁ డగువాఁడు ♦ గాసిఁ జెందుఁ
గార్యభారంబు లేకున్నఁ ♦ గడు సుఖించుఁ
దలను బరువున్నవాఁడు బా ♦ ధను వహించు
లేనిమానిసి నిదురను ♦ మేను మఱచు.

మారాజుగారు వేఱొక కార్యభారంబునఁ జింతాక్రాంతులై యున్నారు.

చిత్ర—అట్టికార్య మేదైయుండు నని నే నడిగిన మన్నింతురుగాక.
అంశు—అయ్యా! మఱి యేమియు విశేషము లేదు.

గీ. పసిమిమిసమిసకలక్రొత్త ♦ వయసు సొగసు
సుతకు నర్మద కనుకూల ♦ పతిని గూర్చు
వంతచే నున్నవాఁ డాఁడు ♦ బడుచుఁ గాంచు
వారి కందఱి కది తల ♦ వ్రాఁత కావె?

చిత్ర—కర్ణములకు భూషణములుగ మీనర్మదాసౌందర్యకథన మెన్ని మాఱులో వినియున్నాను.

ఆ. వె. అట్టిదాని నీయ ♦ నగుఁ జక్రవర్తికి
పరున కీయరాదు ♦ సురల కొసఁగ
కంబుజాక్షునకునె ♦ యచ్చసాలగ్రామ
మాల భక్తుఁ డిచ్చు ♦ మాక్కిఁగాఁగ.

అంశు—ఓ హేమామిత్రమా! చక్రవర్తి యని బాగుగ జ్ఞాపకముచేసితివి! ఈమహీకాంతను తనభుజపీఠిని లాలించునతఁ డిప్పుడు పురుకుత్సుఁ డేకదా! ఆతఁడుమహాభాగ్యసంపన్నుఁడును, విశేషశేముషీసనాథుండును, సర్వలక్షణసంపూర్ణుఁడును, కాంతాజననవీనకుసుమసాయకుండు నని శ్రవణానందకరముగ విన్నవాఁడనే కాని నేత్రసాఫల్యముగఁ జూచియుండలేదు. మిత్రమా! మీ రెప్పుడైన నాతనిఁ జూచితిరా?

చిత్ర—చూచుటయే కాదు. చూచి యపరిమితానందమునుగూడఁబొందితిని. కొన్నిదినములక్రిందట నొకనాఁడు,

గీ. వేఁటనొకఁ డిరుచేతుల ♦ నీటుగవను
బట్టి కరిరాజసంఘంబు ♦ భంగపఱిచె
బాలభానుండు దనకిర ♦ ణాళిచేత
నంధకారంబు సమయించు ♦ నట్లుగాఁగ.

(అంత తెరలోఁ బెద్దకలకలము)

గీ. భవ్యతేజస్కుఁ డీచక్ర ♦ వర్తిఁ గాంచి
యాటవికజంతువులు చేష్ట ♦ లణఁగి సొలసె
పక్షిరాజేంద్రు నీక్షించి ♦ పడగ లవని
వ్రాల్చి నిశ్చేష్టతను బొందు ♦ పాములట్లు.

అంశు—ఓహో! ఏమి నాయదృష్టము! మిత్రమా! ఆమహాచక్రవర్తి వేఁటమార్గమున నియ్యెడకే వచ్చునట్లు తోఁచుచున్నది.

గీ. ఆతనిని నేను దర్శింప ♦ యత్నపడఁగ
నాకడ కతండె వచ్చుచుం ♦ డఁగఁ బోలు
ఫలము గ్రహియింపఁ జూతాగ్ర ♦ భాగ మెక్క
నుండఁ దటుకునఁ జేఁబడు ♦ పండురీతి.

చిత్ర—మిత్రమా! అట్లనుమానము! అట్టి యపూర్వదర్శనమువలన యథార్థముగ సఫలుఁడ నైతివికదా.

గీ. వెడదయురమున గిరజాలు ♦ వ్రేల సూక్ష్మ
మధ్యుఁడై వచ్చు నల్లదె! ♦ ముందసఖుఁడు
వెంటరా, నక్కపోతుతో ♦ వెంటనంటి
రాఁగ విహరించుకేసరి ♦ రాజుపోల్కి.

అంశు—ఈమహారాజు నే నెన్నఁడును జూచియుండకపోయిన నీ నిమిష మందీతని దూరమున నుండి చూచినంతమాత్రముననే చెప్ప నలవికానియనురాగమును, బంధుప్రేమయు నితనియందు నాకే మో యకారణముగఁ గలుగుచున్నది.

చిత్ర—సఖుఁడా! అట్టివికార మందఱకును సహజమేసుమా!

గీ. పుణ్యసంబంధములు రాక ♦ మునుపె వాని
భావిఫలములు కించిత్తు ♦ పరిభవించు

వర్షరహిత మైనను మృగ ♦ శీర్షయుక్తి
వసుధ కిసుమంత యుపశాంతి ♦ వచ్చుఁ గాదె.

కాశ్యప మిత్రమా! నీయీమనస్స్థితినిఁబట్టి చూడఁగ మీనవ్వుదకీతఁడు పతి కాఁగలఁడని తోఁచుచున్నదిసుమా!

అంశు—నీయూహ యేరాజరాజుగూడ స్థిరసఖుపవలెనుగదా. మిత్రమా! తిరస్కరిణిచేఁ బ్రచ్ఛన్నులమై యిక్కడనే యుండి వీరిసంభాషణము విందము.

చిత్ర—అట్లే.

(అంతట రాజును విదూషకుఁడును బ్రవేశించుచున్నారు)

విదూ—ఓస్త్రీలో వడ్డించినభక్ష్యములను దినలేక గ్రుడ్లు మిటకరించుకొని యటునిటు జూచువానివలె సొమ్మసిల్లి భీతిచే నిశ్చేష్టతను బొంది పాదాక్రాంతము లైనవేఁటజంతువులను జంపలేకపోయితివి!

పురు—(నవ్వుచు) ఆహా! విప్రవర్యా! శూరధర్మము నెంతబాగుగ వెల్లడించితివి! గర్వాత్ములను గాక సవినయులకు శిక్షయేల?

అంశు—ఈచక్రవర్తి మృదుమధురగంభీరభాషణములు నామనస్సునకు సంగీతమువలె నాహ్లాదమును గలుగఁజేయుచున్నవి.

విదూ—జాటుమాటైన మిత్రమా! అందఱును బైరాగులైన నూరఁ బూలదండ లమ్ముకొనువానికావడిమోఁత యెంతసార్థకమో నీధనుర్భారమును నాకట్టిమోఁతయు నంతసార్థకమేకదా?

అంశు—మిత్రమా! ఇంతదివ్యమంగళవిగ్రహమును నేను చూచియుండను. ఇతఁ డల్లుఁడుకాఁగలమహాభాగ్య మురగలోకాధిపతి కెన్నఁడగునోకదా.

పురు—మిత్రమా! ఇంతకుముందు మనము సంచరించినయరణ్యభాగముకంటె నీయరణ్యభాగము విలక్షణముగ నున్నది.

సీ. ఫలభారమునఁ జెట్లు ♦ వంగెను పక్వత,
త్త్వజ్ఞానమునను వి ♦ ద్వాంసులట్లు
కొండనేత్రమ్ముల ♦ నుండి నీరము బారు,
సరసులకరుణార ♦ సమ్ముభంగి
నళినీతయుతతరు ♦ లలరుల రాల్చున,
లపుష్పాంజలులు సూత్ర ♦ ధరులవలెను
వివిధపక్షులకల ♦ రవము లేకంబయి,
భాసిల్లు బలుమేజు ♦ వాణివలెను
గీ. పచ్చికబయళ్లు, కొలఁ ♦ కులు, భగ్నలతలు,
జాజిమంకెనలపొదలు ♦ సరసవస్తు
లగతి భాసిల్లు వనమహా ♦ లక్ష్మిమెడను
మంజుతమపంచరత్నాల ♦ మాలలీల.

ఓహోహా! మిత్రమా! నీమనస్సున కీవనశోభ యెక్కకున్నదికాఁ బోలు నేమి?

గీ. సరసుమది కెక్కు వరవస్తు ♦ సారశోభ
మూఢుమది కెక్కునే? గాజు ♦ బుడ్డిలోనఁ
బ్రతిఫలించెడుదీపిక ♦ వట్టిబొమ్మ
రాతిలోపల నేరీతిఁ ♦ బ్రతిఫలించు?

విదూ—నాతో మాటలాడకుము. నాకు విరహబాధ భరింపశక్యము గాకుండ నున్నది.

పురు—రసహీనుఁడ వని యాక్షేపించితి వనియా! విరహభారవశుఁడ నైతి నని చెప్పుచు రసజ్ఞతను కొనితెచ్చుకొనుచున్నావు?

గీ. వస్తుగుణగ్రహణశక్తి ♦ భవముతోడఁ
బుట్టవలెఁ గాక కొనితెచ్చి ♦ పెట్టఁగలమె?

సహజమాధుర్యకవితాప్ర ♦ శస్త్రధార
సలవరచుకొన్న నేరీతి ♦ నందవచ్చు?

అయినను మిత్రమా! నీవిరహబాధకు కారణమేమొ చెప్పుము.

విదూ—ఈయాకాశమే కారణము.

పురు—తెలివితేటలందు నీకు కనిష్ఠసోదరులైనయాపక్షులు నిన్నువిడిచి యాకసమున నెగురుచుండ వానిని జూచుటచేతనా నీ కీవిరహబాధ తటస్థమైనది?

విదూ—అట్లుకాదు. గాఢాంధకారబంధురంబైనయామనస్సునందలి రహస్యము పిల్లికన్నులవాఁడు గ్రహింపవలెఁ గాని నీవలన నేమగును?

పురు—ఆరహస్య మేదియో శీఘ్రముగఁ జెప్పుము.

విదూ—ఆకాశముఁ జూచినంతమాత్రమున విరహ మొదలుకు కలిగిన దసఁగా నూరి మోపనెషము లేకుండ మసూచిమచ్చలచే నిండిన నాప్రియురాలిమోము నీచుక్కలచేనిండినయాకాశము నాకు జ్ఞాపకము చేయుచున్నది.

పురు—(నవ్వుచు) ఆహా! ఏమి నీయదృష్టము!

విదూ—ఇంకను వినుము. ఆకాశమునందుఁ బ్రకాశించెడునీచంద్రుఁడు నాప్రియురాలిమోమునందలి యొంటికంటిని స్మరింపఁజేయుచున్నాఁడు.

పురు—నక్షత్రాగమమును, చంద్రుని నెంతబాగుగ వర్ణించితివి! చాలు. అదిగో! చూడు మాదిక్కున కొండకాలువయొక్క తూరుపుగట్టున పుష్పించియున్న యశోకవృక్షముక్రీనీడనుగాఁబోలు నేదియో యొకమృగము నీరు ద్రావుచున్నట్లు గన్పట్టుచున్నది. బాగుగఁ బరిశీలించుము.

విదూ—చిత్తము (ఆదిక్కునఁ జూచుచున్నాఁడు.)

చిత్ర—సీ. వరధనుఃపాణి యగుచు ర ♦ వలతురాయి
దాల్చి సఖుఁడౌఁడ నీరాజు ♦ పొల్చుచుండె
వీఁక భృంగితోఁ గూడుపి ♦ నాకపాణి
యైనచంద్రార్ధశేఖరు ♦ ననువు మెఱసి.

అంశు—ఆ. అట్టిశంకరునకు ♦ నర్ధాంగలక్ష్మిగాఁ
దుర్గ యయినరీతి ♦ దురితదూరుఁ
డితని కురగరాజ ♦ సుత దేవి యగునట్లు
హితులు మునులనుగ్ర ♦ హింత్రుగాక!

చిత్ర—హోమధూమవాసన కొట్టుచున్నది సమీపారణ్యభాగము మున్యాశ్రమ మైయుండనుకదా!

అంశు—అయినఁ బ్రమాద మేమి?

విదూ—నీవుచెప్పిన పుష్పించినయశోకవృక్ష మిప్పటికి నాకంటఁబడినది.

పురు—ఇంకను బాగుగఁ బరిశీలించుము.

విదూ—మిత్రమా! జంతు వని భ్రమపడితివిగదా! సూక్ష్మముగఁ బూయుటచేతఁ దెల్లఁబడినకుండపై మసిబొట్లను బెట్టి యీయశోకవృక్షమునకు దృష్టిదోషము తగులకుండ నెవ్వరో దానిమొదట నుంచినదృష్టిపిడతసుమా!

చిత్ర—నీకంటె దృష్టిపిడత మఱెవరు?

పురు—సీ. పచ్చనిశరీరమున జిగ్గు ♦ మచ్చ లొలయఁ
గంధరము సాఁచి వెనుముందు ♦ కాలుమోపి
చెవుల వెనుకకు నిక్కించి ♦ చెలఁగి నీరుఁ
ద్రావుచున్నది చింకయై ♦ తనరవచ్చు.

అయినను మిత్రమా! దానిపార్శ్వభాగముమాత్రము కొంచెము కనఁబడుచున్నది. నీవుకూడ జాగరూకతతోఁ గనిపెట్టుము.

విదూ—ఇఁక కనిపెట్ట నవసరములేదు. అదిగో! ప్రేలరియొక్క నాలుక వలె బారెడుతోఁక కూడ నాడించుచున్నది.

పురు—తల మిక్కిలి చిన్నదిగను, తోఁక మిక్కిలి పొట్టిదిగను, కనఁబడుచున్నది. చిఱుతపులి కాదని తోఁచుచున్నది.

విదూ—ఆలాగున నూహింప వీలులేదు. బుద్ధిహీనమైన చిఱుతపులికి తల చిన్నదిగనే యుండును. శూరుఁ డెవ్వఁడైన తోఁక నఱికి యుండవచ్చును. ఈవిధముగాఁ బుద్ధిహీనుని యాచనవలె శూన్యమును, మీఁదిమిక్కిలి లజ్జాకరము నైనదిగఁ గాన్పడు మిత్రమా! శీఘ్రముగా బాణమును సంధించి ఠఁగున రాతితో గొబ్బఁపుచ్చె నూఱుగొట్టునట్లు దానితలఁ గొట్టుము.

పురు—ఇదిగో! బాణము సంధించితిని. (కొంచెము సేపూరకుండి) మిత్రమా! ఏమోచేతనో కాని మనస్సు మిక్కిలి కలతనొందినదిసుమా!

గీ. తోఁచ కొలఁదిఁ దిరుగుచుండ ♦ దుముదుము మఱియు
కప్పుసు కుతికలంబడును గై ♦ ర్యాబు దక్క
నైన్య మూఁతగ నొకసారి ♦ ధాటిలేచుఁ
బైకి సుడిగుండమునఁ బడు ♦ వానిఁ బోలె.

విదూ—నే నిప్పుడు బాగుగఁ బరీక్షించితిని. చిఱుతపులియే గాని వేఱొండుగాదు. తప్పక్రిందున కన్నులు శౌరి చెట్టును పాడుచేసినట్లు లేనిపోనిసందేహములు మనస్సును పాడుచేయును.

పురు—మిత్రమా! నాయెడమకన్ను అదరుచున్నది. ఏమికీడుతటస్థపడునో కదా.

విదూ—శకునములు, స్వప్నములు మనోదౌర్బల్యముగలవారిని బాధించవలసినవేకదా.

పురు—నిశ్చయముగా నాకును చిఱుతపులివలెనే కనఁబడుచున్నది. ఇదిగో బాణమును వదలెదను.

(అని కొంత సేపూరకుండి)

గీ. వేట వేడుక బాణంబు ♦ వెడల మీట
నుండ వెనుకకు మది లాగు ♦ చూడుమయ్య!
గాలి పైకెత్తుకొనమన్న ♦ గాలిపడగ
లాగి బిగబట్టు సూత్రంబు ♦ లాగు సఖుఁడ!

విదూ—సంధించినబాణ ముపసంహరించుట యిక్ష్వాకువంశమువారి మర్యాద కాదుసుమా!

పురు—(కోపముతో) ఏమీ! ఇదిగో బాణమును పడవిడిచెదను. (బాణమును విడుచుచున్నాఁడు)
(అంతఁ దెరలో) హాహా! విశ్వామిత్రమహర్షి పుణ్యాశ్రమమునందలి గున్న నెమలి నేల చంపితివా! ఈవార్త మహర్షి విన్నచో నెట్లోర్చుకొనునో!

(మరల తెరలో)

గీ. ఎవఁడవురా! నీవు మూర్ఖుండవైన ♦ యాశ్రమమున
శిష్యులరక్షితమగు వాటికి లోఁ ♦ బాటచేనావు
గులుకుచును ముద్దు గొలిపెడు ♦ చిలుకతలను
నొప్పి నొప్పింపఁ దగునె ♦ నొవ్వు నగుము.

పురు—⎫ (నోట మాటరాక భయముచే వడఁకుచున్నారు)
విదూ—⎭

చిత్ర—ఇది విశ్వామిత్రమహాశ్రమము. అది శిష్యగణము విశ్వామిత్రుని దని తోఁచుచున్నది. అదిగో! అతఁ డిట్లువచ్చుచున్నాఁడు.

గీ. కనుల నిప్పులురాల భీ ♦ కరపు కేక
లిడుచు ఘుమఘుమలాడుచు ♦ ముడుచుమోము
నలుపువారఁగ నదె వచ్చు ♦ లలిని మోడుపు
గిడ్డతోఁ గూడుఘనఘనా ♦ ఘనముమాడ్కి—.

అంశు—వర్షాకాలప్రమేఘమును సూర్యరశ్మినే గప్పియుండు గదా.

చిత్ర—పినాకినిగూడఁ బహునైచట కలదు. ఇతఁడు సహజరాజసుఁడు.

గీ. జన్మరాజను లచ్చ్ప్ర ♦ శస్తసత్త్వ
మొన్న తపములఁ జేసిన ♦ నేఁయు డెట్టులు?
మధుపురం దియువదియొక్క ♦ మూఁటు భావ
నలను జేసిన శ్రీమ ♦ జలనుబాలి.

(నేపథ్యమున)

గీ. గాఢనాదమున్మృగమునకు ♦ కరిలితశక్తి
కన్న గాననిను నమున ♦ నెన్న కేపుమ
కునునునుమార మునుదీని ♦ నసయుడంచె
నతః దుష్ప్రోత్కగతుఁ డను ♦ నగునుగాత!

పుష—శివశివా!
చిత్ర—హాహాహా!
అంశు—హరిహరా!
విదూ—కటకటా!
(అందఱు నొక్క సారి యనుచున్నారు.)

పుష—గీ. చిత్రకూటపురి యని దుష్ప్రని ♦ జెందినాఁడ
మునిమృగంబయ్యెనది; యేది ♦ భూమిఁ బ్రాత
బడినకాయ్యాను జుట్టిన ♦ పాముటంచు
ప్రబుసి నిర్భాగ్యతనుకట్టి ♦ నైచిత్రి నది
లింగమునఁ బెట్టి పూలవాఁ ♦ లికయ యయ్యె.

ఓ హా గాఢనాదన! తుమించలేకపోయితివి కదా!

చిత్ర—ఆహా! మహారాజా! ముని మృగమయ్యెనని చెప్పినమాటలు యాదృచ్ఛికముగఁ బలుకఁబడిన నైన నిట్టి మహాచక్రవర్తి మొదల నిర్దాక్షిణ్యమును గనఁబఱచినయీతని మొదల యథార్థములగుచున్న వినుమా!

(అంతట విశ్వామిత్రుఁడు ప్రవేశించుచున్నాఁడు)

విశ్వా—గీ. సహజనిర్దోష మది ముని ♦ సంగతిని మ
చ్చింతనిర్దోష మద్దాని ♦ హాంత! గూర్చి
తౌర! స్ఫటికము మఱి దేవ ♦ తార్చనంపు
పెట్టెలోనిది పగులఁగఁ ♦ గొట్టినటులు.

ఛీ! నీమోముచూడరాదు. (అని వెనుకకుఁ బోవ యత్నించుచున్నాఁడు.

పురు—(అంతలో పురుకుత్సుఁ డతనిపాదములమీఁదఁ బడుచున్నాఁడు) మహానుభావా! క్షమింపుము.

విశ్వా—లెమ్ము లెమ్ము.

విదూ—"బ్రాహ్మణత్వ దండముతో సరి," యన్నట్టు లో మునికులతిలకా! ఈచక్రవర్తిని క్షమించవలయును.

విశ్వా—(తనలో) ఓహో! పురుకుత్సుఁడా యితఁడు?

పురు—గీ. ఆశ్రమాక్షత యొక్కటి ♦ యనవల దుప్పి
పురుగ నెన్నఁట మఱియొంపు ♦ మునులు మిమ్ము
జూడ నజ్ఞతాదోషము ♦ క్రొవ్వడునొ?
బాలతర శిరాకను మంచు ♦ బాయునటులు.

విశ్వా—(తనలో) విశ్వామిత్రుఁడ నైన నాకును చక్రవర్తియైన యీపురుకుత్సునకును సమానప్రమాదములే తటస్థించినవికదా.

గీ. మునులమ్రొక్కుచు నెఱుఁగక , పలియటంచు
తీవ్రనారాచహతి వీఁడు ♦ ద్రెళ్లఁ జేసెఁ
జక్రవర్తిగ నెఱుఁగక ♦ జడుఁ డటంచుఁ
దీవ్రశాపాశుగమున మొ ♦ త్తితిని యితని.

(ప్రకాశముగా) రాజా! భయపడకుము.

అంశు—శీఘ్రకోపికి పశ్చాత్తాపప్రారబ్ధ మెన్నఁడు నున్నదే కదా.

పురు—ఓమహర్షిచంద్రమా!

గీ. చక్రవర్తిని భూవలయా ♦ శ్రమములందుఁ
నీమముబారయక యుండ ర ♦ క్షించుభార
మీతలనె యున్నచో మేర ♦ నెఱిఁగిమీఱఁ
గలనె? తనసొమ్ము తాను దొం ♦ గిలుట యెటులు?

అయినను, ఓమునిశార్దూలమా!

గీ. ఏను రాజను; మీరు మ ♦ హానుభావు
లరు; ప్రమాదము నాది; యా ♦ వంతలోటు
మీకు; కొండంత శాపము ♦ నా కిపిటిరి;
శక్రుఁ డొకవంక గిరిశుఁ ♦ డలుపుకరచి.

విదూ—మహర్షిచంద్రమా! మాంధాతయొక్క పుత్త్రునితని కటాక్షింపుము.

విశ్వా—(తనలో) నాకు మిక్కిలి ప్రేమాస్పదుఁడైన మాంధాతకు కొడుకనికూడ జ్ఞాపకము చేయుటచే మఱింత చింతగ నున్నది.

విదూ—(తనలో) లింగముమ్రింగినపూజారివలె నీముని మాట్లాడఁ డేమి?

విశ్వా—భయపడకుము వత్సా! ఊఱడిల్లుము.

పురు—భయపడకు మని సెలవిచ్చితిరి గాన మనవిఁ జేసెదను.

గీ. నీదుకోపాగ్నిఁ గలిగిన ♦ నాదుకుడుపు
చిచ్చు దీరఁగ నీలోనికిఁ ♦ బెచ్చుకొనుము
ధాత్రిబాధించుమిత్రకోర్థి ♦ తగ్రహణి
తిరిగి మిత్రుఁనిఁ జేసిన ♦ కరణి గాఁగ.

విశ్వా—నీవు వదలినబాణమును నీవు వెనుక కాకర్షింపలేనట్లు నేనును నాశాపమును మఱలింపలేను. కాన నధోలోకగతి స్వల్పకాలమైనను దప్పదు.

పురు—తప్పదా! మునికులసార్వభౌమా!

గీ. బ్రహ్మసృష్టించునిక్ష్వాకు ♦ వంశజులకు
సురలోకమె గతి యింత ♦ వఱకు నిప్పు
భళిర! తపస్వి నీకవు ♦ బ్రహ్మవిదుఁడు
నాకధోలోకగతినిచ్చె ♦ నాంపుగాదె.

అంశు—శెభాసు! రాజా! బాగుగ నెత్తిపొడిచితివి.

చిత్ర—నెత్తిపొడిచిన బాగుగనే యుండును.

విదూ—మహర్షిశేఖరా! శాపమునకు గడువైనను సెలవిమ్ము.

పురు—మిత్రమా! గడువుతో బనియేమి?

గీ. ద్యుమణికులజుండనగు నాక ♦ ధోగతి రాక
ఘటికగా నేమి వేయేండ్లు ♦ గాఁగ నేమి
యతి వ్యభిచరించువాఁడైన ♦ నాతఁ డెంత
కాల మొందఁజాలఁడో యను ♦ గడువు లేల?

విశ్వా—(తనలో) (పైపద్యముయొక్క కడపటి రెండుపాదములు తిరిగి చదివి) అనుశీతనిమాటలాతని శాపముకంటెను నాశాపముకంటెను తీక్ష్ణతరములై మేనకాసంగమమును నాకు జ్ఞాపకము చేయుచు మర్మములు నాటుకొనుచున్నవి గదా.

అంశు—ఆహా! రాజేంద్రా! శాపమిచ్చినమునిసింహ మెదురుగ నుండ గగడువునుగూర్చి నీ వడుగకపోవుటయేగాక నీప్రియసఖుఁ డడిగిన నంతనిర్లక్ష్యముగ గడు వవసరము లేదని చెప్పితివి!

చిత్ర—

గీ. సుగతి లేదని యెఱుఁగునీ ♦ సుస్థిరునకు
సాహసముగాక మఱి యేమి ♦ సఖుఁడ! మాన
మంతముచు బొందుగౌరవ ♦ వంతున కిలఁ
బ్రాణమన్నఁ దృణప్రాయ ♦ మానుగాదె!

విశ్వా—(సాలోచనముగా) అధోలోకగతి స్వల్పకాలమైనఁ దప్పదు. తరువాత సూర్యలోకమునకుఁ బోయి యక్కడ నిద్రాదిదేవతల దర్శించి తిరిగి భూలోకమునకు వచ్చి ప్రాణాధిక యగునీదేవి వలన సూర్యసమానుఁ డగుపుత్త్రునిఁ గాంచి సుఖింతువు.

విదూ—(తనలో) ఏమి యీ ద్రావిడ ప్రాణాయామము!

విశ్వా—గీ. నీ వధోగతి నొందుచు ♦ నెమ్మి నిద్రఁ
జెందక పైకెగురుచుఁ జాల ♦ సుఖము నిచ్చు
వెనుకకును గొంత పసుపెల్లి ♦ వెడలునరుఁడు
పైపైకెగురును ముందుముందుఁ ♦ బెట్లునట్లు.

విదూ—ఆహా! ఈతఁ డెంత గొప్పదైన హేతువును జెప్పినాఁడు! ముందు గుఱ్ఱమెక్కు యోగము తప్పకుండుటకుగాను నీకా శిష్యుడు విరుగఁగొట్టినాఁ డని చెప్పినట్లున్నది.

విశ్వా—రాజా! తడవైన దింక మేము పోవలెను.

పురు—(నమస్కరించి)

గీ. ఎవని ఘనకీర్తి నీభువి ♦ నొక్కి వగిచెను
వాఁడె మీపాదములమీఁద ♦ బడినవాఁడు
సూర్యచంద్రలోకస్థపాలన ♦ సుస్థిరాస
నిద్రఁ దేలుసాంచారునకన ♦ కొరగినట్లు.

విశ్వా—మీరు భద్రమగుఁగాక (అని నిష్క్రమించుచున్నాఁడు.)

విదూ—మహారాజా! ఒక్కసారి దేహము గలిగినది ఒక్క భూలోకభారమే మీమీఁద నుండఁగా ముల్లోకముల భారముకలయింద్రుని తోఁ బోల్చుకొంటిరేమి! అధోలోకమునకుఁ బోవుభార మొకటియుఁ దరువాత సూర్యలోకమునకుఁ బోవుభార మొకటియుఁ గలియుటచేత నటు లంటి నని నే ననుకొంటిని. సాలెపురుగు పైకెగరఁబోయి కాలూఁత జారి గోడమీఁదనుంచి బల్లి క్రిందపడి

నట్లు నీ జీవనమృగమును జంపునాశచే నధోలోకమునకు పాలు గావలసివచ్చెనుగదా.

పురు—ఛీ! మిత్రమా! ఇక్ష్వాకుకులసంభవులను సంధించినబాణ ము పసంహరించుట మర్యాదకాదని హృదయమునాట నీ వను మాటచేత సందిగ్ధమానసుండ నయ్యును బాణమును వదలితిని. కాని నేను బుద్ధిపూర్వకముగా విడిచియుందునా!

విదూ—చాలుచాలు! మహారాజా! తన యౌషధములచే బ్రతికినం దన ప్రయోజకత్వ మఱియుఁ జచ్చిన రోగియొక్క నిర్భాగ్యత యని యుం బలుకు వైద్యునివలె కార్య మనుకూలించిన తన ప్రయోజ కత్వమును చెడిపోయిన నన్యకరులయప్రయోజకత్వ మనియు స హజముగ రాజులకు నీతులనే పుట్టెనా! ఇట్టిచీవా ట్లు దినుమని బ్రహ్మ నాతలనే వ్రాసెనా?

పురు—(విదూషకుని చేపట్టుకొని) నీవు నాసఖుడవు కాని, సేవ కుండవు కావుసుమా!

విదూ—ఆహాహా! (అని నవ్వుచున్నాఁడు)

పురు—(నవ్వుచు) అయినను కోపదీపితుఁ డైనయామునిసింహు నిట కాకర్షించుటను నీవే ప్రథమకారణమవు.

ఆ. నీదుమాట వించు ♦ నేఁ జేయుపనిచేత
నాకు శాప మయ్యె ♦ నీకు లేదు
వఱపు గూసెనంచు ♦ వాపోవుకరి మృగ
నాథుబారిఁ బడును ♦ నక్క కేమి?

విదూ—ఆహా! మిత్రమా! నాకు మునివలన శాపము లేదని విచారించుచుంటివా! కొంపఁ గాల్చుటకు కొఱకచ్చునిప్పైన నేమి, పిడక నిప్పైన నేమి. తిట్లు తినుటకు నీవలనైన నేమి, మునివలనైన నేమి. నీవలన నిప్పుడే యాయవశిష్టముగూడఁ దీఱినదికదా.

అంశు—మిత్రమా! రాజుస్వభావమును బరిశీలించితివికదా!

ఆ. తానుశాపతప్తుఁ ♦ డైనను చిన్నిపూ
దేనెపలుకుగమిని ♦ దేర్చు సఖుని
పొంతవాని కమృత ♦ పూరాభరస మిచ్చు
గానుగందుఁ జెఱకు ♦ కల్పకరణి.

పురు—నీకు శాపము లేకపోయినదని నావిచారము కాదుసుమా!

ఆ. గొప్పకష్ట మెంతొ ♦ గొప్పవానికిఁగాని
బడుగులకును సంభ ♦ వంబు గాదు
పిడుగు గోపురమునఁ ♦ బడుగాని బాలల
పిచుకగూటబడునె ♦ పేర్మిసఖుఁడ!

అంతయె నాయభిప్రాయము. నీ వన్యథా తలఁచితివి.

అంశు—మిత్రమా! నా కొక్కయాలోచనతోఁచుచున్నది. శంఖమునఁ బోసినఁగాని తీర్థము గాదనురీతిని నీచెవినిఁ బడినఁగాని యది పూజ్యమైనదిగాదుసుమా.

చిత్ర—ఏదియో చెప్పుము.

అంశు—ఏదనఁగా రాజేవో మాటలాడఁదనున్నాను. అదిముందువిందము.

పురు—సీ. విమలమును ప్రభావంతంబు ♦ విగతదోష
మైననాచిత్త మందు న ♦ వీనముగను
కలుషదుఃఖ మీపట్లను ♦ గలిగెఁగాదె
పద్మహితునకు రాహుసం ♦ స్పర్శమట్లు.

విదూ—పులుగుప్రాలినగృహమును శీఘ్రముగ విడిచిపెట్టవలసినరీతిని విశ్వామిత్రుఁడు వచ్చిపోయినయీతావును శీఘ్రముగ విడిచిపెట్టఁదగును.

పురు—మిత్రమా! ఇంతకంటె నేమియాపద రాఁగలదు?

అంశు—మిత్రమా! నేచెప్పఁబోవున దేదనఁగా నిప్పుడే నురగలోకమున కీరాజును గొనిపోయి నర్మదోద్యానవనమందు చలువరాతిన్నెపై నితనిఁబరుండఁబెట్టెదను. నర్మదాపురుకుత్సు లన్యోన్యవీక్షణమున మోహావిష్టులై దంపతు లగుదురు గాక.

చిత్ర—తథాస్తు. అటులైన విశ్వామిత్రునిశాప మిప్పుడే ఫలింపనున్నది కాఁబోలును. మోహనవిద్య నీవు నేర్చినయెడలఁ దత్ప్రభావమున నీరాజునకును విదూషకునకును నిద్దుర గల్పించి రాజును మాత్రము తీసికొనిపొమ్ము.

విదూ—ఈశాపమం దెక్కువపటుత్వము కనఁబడదు. మిత్రమా! విశేషదుఃఖకారణమనియును దోఁచుట లేదు.

పురు—ఎందుచేత?

విదూ—అత్యంత సౌందర్యవతి యగుభార్యతోఁ జిరకాలము సుఖ మనుభవించి యూర్జిత్య తేజుఁ డగుకుమారునిఁ గాంచెద నని యాను హాగ్లి పలికెసుగదా. ఇకవలకు సుపుత్రు గలుగఁడేమో యను చింతచేఁ దపించుచున్ననీ కీశాపము వరమే యయినదో సంతసించుటకు బదులు సంతపించుచుంటి వేల?

పురు—ఓయి వెఱ్ఱివాఁడా!

గీ. నాకధోలోకగతి యుండ ♦ నాకు వేల?
పుత్త్రు లేల? ధనం బేల? ♦ బొంది యేల?
సద్ధిలోఁ బడి మునిఁగెడు ♦ సతనిచుట్టు
కెంపు లేల? వజ్రములు మా ♦ క్తికము లేల?

విదూ—రాజా! విచారింపకుము! అదృష్టదేవత గయ్యాళిపెండ్లామువలె నొకప్పు డొకచెంప గట్టిగ ముద్దు పెట్టుకొనును. మఱియొకప్పుడు చెంప విరుగఁ గొట్టును. ముద్దునకుఁ జెంప నిచ్చి దెబ్బకుఁ జెంప నీయకుండఁగలమా! ఈయకపోయిన నప్పుడైనఁ

గొట్టక పోవడు. లెమ్ము రాజా పోవుదము. (అని రాజును లేవదీయుచున్నాడు.)

చిత్ర—మోహనవిద్యను ప్రయోగించితివా?

అంస—ఇదిగో ప్రయోగించితిని.

పురు—(కొంచెముదూరము నడచి) మిత్రమా! నాకుఁ గన్నులు దిరుగుచున్నవి. ఒక్కత్రుటికాల మిచటఁ గూర్చుండెదను.

విదూ—మంచిది (అని యిద్దఱును గూర్చున్నారు.)

పురు—

గీ. పరసతిఁగడోఁచు తెప్పల ♦ ఋషులను మాటుఁ
దప మిగుల బరువగు చుంగ ♦ దముల దూలె!
నడుకులేనట్టియూహలు ♦ మదినిఁ గ్రమ్మె
నిదురవచ్చెను నని తోఁచు ♦ నేస్తకాఁడ.

విదూ—సహవాసదోషముచేతఁ గాబోలును, నాకు నట్లేయున్నది.

పురు—అట్లైనఁ గొంతసేపు విశ్రమింతము.

విదూ—అవశ్యమట్లే. నీవు గురుక పెట్టెదవు కాన దూరముగఁ బరుందము. (అని యిద్దఱును నిద్దురపోవుచున్నారు)

చిత్ర—(సారిని సమీపించి) ఉచ్చునఁబడినకొండముచ్చువలె నీబ్రాహ్మణుఁ డెట్లుముడుచుకొని పరుండెనో చూడుము.

అంస—ఓరాజా! క్షమింపుము.

ఆ. హంసతూలతల్ప ♦ మందు నిద్రించు నీ
మొరకు నేల నిద్ర ♦ బుచ్చినాఁడఁ
బూలపాన్పుపైనఁ ♦ బూబోఁడితోఁ నిన్నుఁ
జేర్చి వేగ లోటు ♦ దీర్చుకొందు.

మిత్రమా! ఇఁక రాజు నెత్తికొని యురగలోకమునకుఁ బోవ సెలవిచ్చెదవా? (అని రాజు నెత్తికొనుచున్నాఁడు.)

చిత్ర.—ఆ. భూభరంబుమోయు ♦ పురుకుత్సునీతని
నొక్కచేత నెత్తి ♦ యుంటి వీవు
భూమిమోయు శేషుఁ ♦ బోలుసారఁ గరకంక
ణముగఁ జేయుభూత ♦ నాథుకరణి.

ఇప్పుడు నీబాహుబంధమందుఁ జిక్కినయీమహారాజు నర్మదా బాహుబంధమందు ముందు స్థిరముగఁ జిక్కుఁగాఁక.

ఆ. స్నేహబంధమునకు ♦ నేనివ్వ వేఱ్వేఱు
తుదల మైత్రి మీఱు ♦ బోదలుబర్వ
తోడఁ గ్రింద కేగఁ ♦ దోడనేపైఁబోదు
నేచి నీరుఁదోడు ♦ నేతమువలె.

విప్రవర్యా! లెమ్ములెమ్ము (అనియిద్దఱును నిష్క్రమించుచు న్నారు.)

విదూ.—(లేచి)ఓహో! యెవ్వరో పిలుచుచున్న ట్లున్నవారు (కన్ను లు నులుపుకొనుచు) రాజా! ఇంటికి పోవుదము లెమ్ము. (క న్నులు తెరచి) ఏమీ! రాజు లేఁడయ్యెను! అయ్యో! యేమై పోయెనో కదా! నేనే యిదివఱకు సజీవుఁడనై యుండఁగ రాజు న కేమిభయము కలిగియుండును? వేఁటతోఁగూడ వచ్చినభటు లందఱును రాజును లేపి తీసికొనిపోయి యుందురు కాఁబో లును. రాజు నను మఱచి యేగియుండవచ్చును. అయ్యో! ఈ యరణ్యారోదన మెందులకు? ఇంటికిఁ బోయి సావకాశముగ నే డ్చిన మంచిది. (అని నిష్క్రమించుచున్నాఁడు)

ప్రథమాంకముసంపూర్ణము.

శ్రీ

నర్మదాపురుకుత్సీయము.

ద్వితీయాంకము.

రంగము—ఉరగలోకము నర్మదోద్యానవనము.

[నర్మదయును చేటిక నవమాలికయుఁ బ్రవేశించుచున్నారు.]

(ఒకమూల చలువరాతిన్నెపై పురుకుత్సుఁడు నిద్రించుచున్నాడు.)

(నర్మదయు నవమాలికయుఁ బూలచెట్లకు నీరుఁబోయుచున్నారు.)

నవ—నర్మదా! ఈపూలచెట్లు మిక్కిలి యదృష్టమును చేసికొనినవి సుమా!

నర్మ—ఎందుచేత?

నవ—మహారాజపుత్త్రికవైన నీవలన సేవఁ గొనుటచేత.

నర్మ—పూలచెట్లు చక్రవర్తిచేతనైనను సేవఁగొనఁదగినవే కదా!

నవ—పుష్పవతి యగుకొమ్మను నీవుమాత్రము సేవ నొందుటకపేక్షించ గూడదు!

నర్మ—నీవు సేవఁజేయుచు నుంటివే కదా!

నవ—నాసేవ కేమిలెమ్ము; నీకుఁ బతిచేయవలసిన సేవమాట జెప్పితిని.

నర్మ—(నవ్వుచు) స్వచ్ఛమై లావణ్యవంతమై యొంటరియై యున్నయీ బొండుమల్లియపూవు నీకంటికి శోభగ నున్నదా? లేక ముండ్లపొద పైఁ బ్రాకినయీచంపకలత శోభావంతముగ నున్నదా?

నవ—ఆహాహా! నర్మదా! విశేషకళానంతుఁడై నీహృదయమును సంపూర్ణముగ రమింపఁజేయఁదగినవాఁడు లభించునప్పుడల వివాహోద్దేశమునే మాని యేకాంతమునైనను నుండెదఁగను, స్వచ్ఛముగను గాలము గడపుచుందువా!

నర్మ—కానిమ్ము? రమణ, చంద్రునంతవానైన నిరీక్షించుట యుచితమే కదా!

నవ—నీచంద్రికగారినిమాత్రమునకలనవచ్చునా చంద్రునిపోలినవాఁడైన—

నర్మ—శుక్రకాంతిచేఁ గలువ వికసింపునా?

నవ—(నవ్వుచు) ఈనగలోపలిరాయన్యులక్షణము సేకొనుచే యయిరా!

నర్మ—సఖీ! వారిని చూపింప సమకొందువా?

నవ—ఆత్మస్తుతి చేసికొనుచుంటివా?

నర్మ—నేను బంగారమువంటిదాననైనను మణినే యపేక్షింతును. తృణమువంటిదాననైనను మణినే యపేక్షింతును. భగవంతుఁడు నాకనులాదుంచినయట్టి మనోపాత్రమొక్కస్వభావమును వెల్లడించుచుంటినే కాని వేఱుగాదుసుమా!

నవ—భూలోకమున మనమహారాజేంద్రు నెవరైన సరింతురా?

నర్మ—చూచి చెప్పవలసినదేకదా!

నవ—భగవంతుఁడనుగ్రహించినయెడల శీఘ్రముగా జూతుమేమొ!

నర్మ—ఆదృష్టినే యుంటచేత నిద్రబోవుచుండఁగఁ జూతుమేమొ!

నవ—ఆహాహా (అనినవ్వుచు) కలలోనా? నర్మదా! ఈదినము నీమోమొకవిలక్షణకాంతిచే శోభించుచున్నదిసుమా!

నర్మ—నీకన్నులు మాఱియుండవచ్చును.

నవ—అట్లైనచో దృష్టిభేద మన్నివస్తులయందుఁగూడఁ బరిణమించవలసినదికదా—ఒక్కనీమోమునందుమాత్రమే యపూర్వశోభ భాసించుచున్నదిసుమా!

నర్మ—ఎల్లా!

నవ—కంటిని ప్రమాదవశముచే నులుముకొనిన వ్రేలితోఁ జెక్కు నంటుటచేఁ గాఁబోలును! చెక్కుపై నల్లని కాటుకచుక్కయును, చెమటచేఁ గాఁబోలును! కొంచెము జారి యుపపాయపైనబొట్టును సంపెఁగపూలగుత్తియొద్ద నుండుటచేఁ బసపు రాచినట్లు కనఁబడుచున్న నీమోమును, జాజిపూఁబొదరింటఁ దూఱుటచే నాలత నీతలపై రాల్చిన కుసుమములనుజూడ నీమో మింతంతనరానికాంతిచేఁ బ్రకాశించుటయేకాక శీఘ్రముగ నీవు వివాహమగుదువనుటను సూచించుచున్నది.

నర్మ—(సస్పృహము) ఓసివెఱ్ఱిదానా అభిమానమువలన నిట్టివింతలు నీకు కనఁబడుచున్నవి.

నవ—సఖీ, నర్మదా! ఈవింత లేమి యటుండనిమ్ము. ఇరావతముపై రత్నఖచితమగుగంధపుఁబెట్టెపట్టుచలువరాతిన్నెపై నేదియో కన్పట్టుచున్నది చూడుము.

నర్మ—నవమాలికా! అపుడసుమా! అది యేదియో చూచి వేగ రమ్ము.

నవ—సఖీ! ఇద్దరమును పోవుదము.

నర్మ—నా కెడమతొడ మిక్కిలి యదరుటచే నడువఁ గొంకుచున్నాను. నీవే పొమ్ము.

నవ—(అక్కడికి పోయి యాశ్చర్యముగఁ జూచుచున్నది.)

నర్మ—(తనలో) మహాసుందరపురుషుఁడును, అమూల్యమణిగణ ఖచితభూషణుండును, మహారాజలక్షణలక్షితుండు నగు నొకమహానుభావుఁడు నిన్నరాత్రి నాకు స్వప్నమున సాక్షాత్కరించి వడఁకెడు నాకరమును దనకరమునఁ బట్టి “ఈమణికొఱకే నేనుమా యీలోకమునకు వచ్చితి” నని చెప్ప తంబురతీఁగ నొకకొస

మీాట ధ్వనియుఁ గంపమును తీఁగయంతయు వ్యాపించునట్లు మొదలాపాదమస్తకము ఝల్లుఝల్లుమన నల్లనకన్నులు విచ్చి తిని. శుభస్వప్న మైనవెంటనే రానియ్యఁగూడనినిదుర తనయంతఁ దానె మాయ మాయెను. హృదయమా! అట్టిమహాపురుషు నెన్నఁడైనఁజూచి——

నవ——(సంభ్రమముతో వచ్చి) సఖీ! నర్మదా! నర్మదా! సఖీ!

నర్మ——ఏమీా! అంతసంభ్రమమునకుఁ గారణ మేమి!

నవ——ఎండదగిలిన మృగరాజము చలువకొలఁకు చెంతనీడనున్న పాలరాతిపలకపైఁ బరుండి నిదురఁబోవునట్లుపరో కిరీటాంగదభూషణుఁడగునొకమహాతేజశ్శాలి యీచంద్రకాంతశిలావేదికపైఁ బరుండి నిదురించుచున్నాఁడు.

నర్మ——చాలు !చాలు! సఖీ! నీమాటలను నేను నమ్మను.

నవ——సఖీ!పరిహాసముగాదు.యథార్థమే చెప్పుచుంటినిచూతువుగానిరమ్ము.

నర్మ——(తనలో) దీనిపైఖరి చూడఁగ యథార్థముచెప్పుచున్నట్లు తోఁచుచున్నది. అసత్యవార్తనుగురించి సాక్ష్యమిచ్చెడునప్రామాణికుల పరస్పరాసందర్భవాక్యములవలెఁ గాక దీనినోట వెడలుమాటలను కనులసంభ్రమము, చెక్కులవిలక్షణకాంతియు సందర్భముగ స్థిరపఱుచుచున్నవి. కావున,

నవ——సఖీ! యెందులకీయాలోచన? పోయియుండినయెడల నీసరికిఁ జూచి తిరిగి వచ్చియుందుము.

నర్మ——అట్లయైన పోదము రమ్ము (ఇద్దఱును రాజునొద్దకుఁబోయి నిలువఁబడి యాశ్చర్యముతోఁజూడసాగిరి)

[అంశుమంతుఁడు ప్రవేశించుచున్నాఁడు]

అంశు——ఆమహారాజుపైఁ బ్రవేశపెట్టినమోహనవిద్య నుపసంహరించుట మఱచియే వెళ్లితిని. ఈసరికి నర్మద యాతనిని చూచినదో

లేదో కదా! (అటునిటు పరిశీలించి) ఆహా మంచిసమయమునకు వచ్చితిని. తిరస్కరిణిచే నిచట ప్రచ్ఛన్నుఁడనై యీచిత్రమును జూచెదను.

గీ. పరమలావణ్యయుతగాత్ర ♦ వల్లియురగ
రాజపుత్త్రిక యీమహా ♦ రాజుదాపుఁ
జేరినది యల్లదేసూన ♦ వారభార
సారమాలతి సురపొన్నఁ ♦ జేరులీల.

నవ—సఖీ! నాపలుకులు బూటకము లంటివే.

నర్మ—(నవమాలికయొక్క నోరు మూసి) నిమ్మళముగమాటలాడుము (నిట్టూర్పువిడిచి) ఇప్పుడైనను నాకన్నులను నేను నమ్మలేకున్న దానను.

నవ—(నవ్వుచు) నీచేతితో స్పృశించిన యథార్థమని నమ్ముదు వేమో.

నర్మ—(తనలో) నిన్నను స్వప్నావస్థయందుఁ జూచినపురుషుఁడు వీని వలెనున్నాఁడు. ఇదినాకు తిరిగి స్వప్నావస్థయేమో! (ప్రకాశముగా) నవమాలికా! నేను నిదురబోవుచుంటినా! మేల్కాంచియే యుంటినా?

అంశు—ఆహా! మదనవికార మారంభమైనది.

నవ—"నిదురబోవుచుంటినా మేల్కాంచియుంటినా" అనినన్నడుగుచుంటివా! అడిగినవా రెవరో యదిద్యైన నెఱుగుదువా!

నర్మ—(కోపముతో) ఏమి, అంతపరిహాసము.

నవ—నిదురబోవుచున్నరాజును జూచినమాత్రముననే వానితోనైక్యమగుటచేత నీవును వానివలెనే నిదురబోవుచున్నట్టు భ్రమసితివా!

నర్మ—నీవు నన్ను కలఁత పెట్టుచుంటివిసుమా.

నవ—ఈమహారాజు నిన్నుకలఁతపెట్టుచుండ నన్ననెద వేల?

నర్మ—(తనలో) హృదయమా! నిదురఁబోవువాని చూచినంత మాత్ర
మున నేల యింత యుబ్బుచుంటివే, ఆమహాపురుషుఁడు మేల్కొ
చి యాదరించువాఁ డైన నీ వెట్లుండుదువో కదా! (ప్రకాశ
ముగా) సఖీ! మనలోకమునందలి పురుషులకంటె భిన్నలావణ్యరూ
పాతిశయములుకలయీపురుషుఁ డెవ్వఁడై యుండవచ్చును?

నవ—నీచిత్తాకర్షకుఁడగుటచే నితఁడు సత్పురుషుఁడై యుండును.

నర్మ—సఖీ! ఆలాగైనచో మనకేమి కొదువ? ఈపురుషునిఁజూచి నేను
మోహావేశిని నగు నేను ధైర్యము గోలుచున్నానుకదా!

నవ—(నవ్వుచు) అవివేకయుక్తనా నీమనసు చాలదు.

నర్మ—సఖీ! ఈతని నిక్కడికి కెవరు తీసికొని వచ్చినారో!

నవ—నీయదృష్టదేవత,

అంశు—గీ. నిన్ను దప్పక చెప్పితి ♦ నిన్నె గాంచ
నిమ్మ పురుషుని మీఁద వలచుచు ♦ నే నిపుడుస
లౌ నొనరఁగుమిద్వవే ఘనత్వ ♦ మెల్ల సరిగ్గ
వనిని గని సంతసము బొందు ♦ గుణము గలిగి.

నర్మ—(తనలో) రాజా! నాభాగ్యమునిపిలుచు భాగ్యము నాకెప్పుడు కలుగునో కదా!
(ప్రకాశముగ) సఖీ! వీనిమోము చిన్నబోయిన ట్లున్న దినుమా.

నవ—నిన్ను జూచుటవలన కాలగుననే యుండును.

అంశు—ఆహా! శాపముచేఁ గలహృదయవేదనను నిదురబోవుచున్న
వీని మోమునం దాముదములఁ గనిపెట్టెనో. ఆహా! మోహ
ముయొక్కసామర్థ్య మింతం తనరాదుగదా.

ఆ. అతఁడు సుఖనిద్రఁ డయ్యె ♦ నం చక్కఁ గనిపెట్టె
వానిపైని రాగ ♦ వశతచేత
నొసర రాగమునకు ♦ నొడలెల్లఁ గన్నులే
వేయియుండకముల ♦ వేల్పులీల.

నర్మ—సఖీ! మోమునందలియావిన్నగాటుగూడ నొకశృంగారముగ నున్నది.

అంశు—ఇది స్వభావమే.

ఆ. విభునిలోటు లైన ♦ వేయి శృంగారంబు
లగుట నిజము సుదతి ♦ యాసేలమును
బలుకె లోనఁగియున్నఁ ♦ బలుగాజకణికతోఁ
జూచు బెట్ట రత్న ♦ శోభ గనవె.

నవ—సఖీ! నీవు పతిపాదసాన్నిధ్యమందుఁ గూర్చుండుము. గాఢముగ నిద్రబోవుచున్నాఁడు.

నర్మ—నీవుఁ గూర్చుండినచో నేనుగూడఁ గూర్చుండెదను.

నవ—[నవ్వుచు]అలాగా? సరే (అని యిద్దఱు వాని పాదములయొద్దఁ గూర్చుండిరి.)

నర్మ—[తనలో] ఈమహారాజనందనుఁ గూర్చుండి పరమానంద మిప్పు డొందుచుంటినికదా. అతఁడు మేల్కాంచినవెనుక నన్నంగీకరించునో తిరస్కరించునో?

నవ—సఖీ! నీ వేమి యాలోచించుచున్నావు?

నర్మ—నీవేమో వ్రాయుచున్నట్లున్న దది యేమి?

నవ—మఱేమియు లేదు. నిన్నె వ్రాయుచుంటిని. నీవలన నేర్చినవిద్యయే కదా.

నర్మ—నన్నేల వ్రాయుచుంటివి?

నవ—విశేషమేమియు లేదు. సఖీ! నర్మదా! ఈమహారాజచంద్ర కాంతవేదికపైఁ బరుండు శేషశయనుఁ డగు శ్రీమహావిష్ణువువలెఁ బ్రకాశించుచున్నాఁడు. మన యిద్దఱము—

నర్మ—(కోపముతో) ఛీ! యేమనఁబోవుచుంటివి?

నవ—(అక్కడనుండి లేచి యావలకు వచ్చి) నేను భూదేవివలె నుంటి

ననినే ననిపోవుదు ననికదానికింతయహంకారముకలిగినది. వరుఁడు నీకింకను లభ్యుఁడు కాకయుండెను; నేననఁదలఁచినమాట నీవుపూర్ణముగ వినకయేపోయితివి. ఎందులకే నీ కింతయసూయ! కానిమ్ము. కైలాసగతుఁ డగుశంకరుని యర్ధాంగలక్ష్మి యగుదుర్గామహాదేవివలె నీ వుంటివన్న నీకు సంతోషమేనా?

అంశు—శబాస్ నవమాలికా?

నర్మ—(దిగుచు) ఛీ! సఖి? న న్నెత్తిపొడుపుమాట లాడెదవా?

అంశు—

ఆ. అతివలందు బురుషు ♦ లందు హేతువు లేక
యే యసూయఁ జెంది ♦ యెప్పు డులుకు
నాఁడువారిచిత్త ♦ మలరారు గాలియే
లేక కదలురావి ♦ యాకుభంగి.

తడవైన దింక రాజుపైఁ బ్రవేశపెట్టినమోహనవిద్య నుపసంహరించెదను.

నవ—[రాజును సమీపించి తాను వ్రాసినచిత్రపటమును రాజుప్రక్కను పెట్టుచున్నది.]

నర్మ—నాపటము నారాజుప్రక్క నెంచుల కుంచితివి?

నవ—నీరాజుకనుక నే యుంచితిని. ప్రక్క నెందుల కుంచితి నని యాక్షేపించుచుంటివా? పోనిమ్ము. భావిప్రుంభావసూచనగాఁ బైన నే పెట్టెదనులెమ్ము.

[అని నిమ్మళముగాఁ దీసి యతనివక్షముమీఁదఁ బెట్టుచున్నది.]

నర్మ—ఛీ! ఏమిపని జేసితివి! [అనిరాజునొద్దకు పోయి యాపటము నాతనివక్షమునుండి లాగుకొనఁబోవునెపమున నతని బాగుగ స్పృశించుచున్నది. చిత్రఫలక మచ్చటనే పారవేయుచున్నది.]

[అంతలో రాజు మేల్కాంచుచున్నాఁడు.]

[అంతట నర్మదానవమాలికలు శీఘ్రముగఁ బరుగెత్తి పూలచెట్లవెనుక దాఁగిరి.]

నవ—ఎంతగడుసుదానవు. రాజును స్పృశించుటకుఁ జిత్రఫలకము దీసికొనువంక దొరకినదా?

నర్మ—(తర్జనితో బెదరించుచున్నది)

పురు—[లేచి కన్నులు మూసికొని] ఓ హా! గాధినందనా!

ఆ. వెనుక నిద్రలేచు ♦ వెంటనే “శివశివా”,
యంచుఁ దలఁతు నిప్పు ♦ డంచు “గాధి
నందన”, యని చిత్త ♦ మందు ముందుగ నుంచుఁ
బెట్టువానికంటెఁ ♦ దిట్టువాఁడె.

అంశు—ఆ. పరమభాగ్యకలిత ♦ పురుషుల కిలలోనఁ
దిట్టు దీవనగుట ♦ వట్టిమాట
తాదు చేతఁ బరసు ♦ వేది కల్గెడువాని
కవని మట్టి బంగ ♦ రైనరీతి.

నీవు మహాదృష్టవంతుఁడవు రాజా!

పురు—(కన్నులువిచ్చి;)ఏమీ యిష్టసఖుఁడుగూడ లేఁడయ్యెనేమయ్యెనోకదా? (అటునిటు కలయఁ జూచి)-ఈస్థల మంతయునుక్రొత్తగనున్నదే! నే నిదియుం దెన్నఁడును జూచి యుండను. విశ్వామిత్రుని యాశ్రమమున మొదట నిద్రించితిని. ఇచ్చట మేల్కాంచితిని. ఇది యాయాశ్రమము గాదనుట స్పష్టము.

సీ. పెంపుడుపక్షుల ♦ ప్రియవాక్యములె కాని,
కొంటెశిష్యులవేద ♦ ఘోష మిల్ల ?
లలితదోహదవాస ♦ నలు గుభుల్ కొను గాని,
హోమాగ్నిపరిమళ ♦ మేమి లేదు

పడఁతులు కొప్పున ♦ ముడుచుపుష్పాలె గాని,
పుంజ కుత్తమములెం ♦ పూలు కొలఁది
ఠీవి యోగ్యతను కుటీ ♦ రములు గిములె గాని,
గూఢసౌధహర్మ్య ♦ గుహాలు లేవు.

గీ. గాన మున్యాశ్రమంబిది ♦ కాదు నిజము
ననవనారంభ సౌధాపన ♦ విపణులైన
స్త్రీలయుద్యానవన మిది ♦ నేయుఁ గాదె
పైఁటకొంగేదొ కాషాయ ♦ శాటి యేనొ!

సవ—మహానుభావా! బాగుగఁ గనిపెట్టితిరి.

నర్మ—సఖీ! ఆపురుషుఁ డింతసంభ్రమ మందుచుండె నేమిచెప్పవమ్మా! ఇప్పటివఱకు నామహానుభావుని చర్య యగ్రాహ్యమై యున్నది.
(తనలో) హృదయమా! ధైర్యము నవలంబించుము.

పురు—ఇది యామహామునియాశ్రమమే కానియెడల నే నిక్క డెక్కడ నుంటిని? ఆహా! యింకను నిద్రపోవుచుంటి నేమో (కన్నులఁ దుడుచుకొని) ఏమీ ప్రత్యక్షముగా జాగ్రదవస్థలోనే యుంటి నికదా.

గీ. కనులు గాంచెదఁ, గర్ణముల్ ♦ వినెదు నిపటి
కలితషట్పదకలకంఠ ♦ కలరవముల,
మంచి దిదియుంచుఁ గాదంచు ♦ మనను నిచ్చ
యించు, నిదురించు నే నెటు ♦ లెంచువాఁడు.

ఒకవేళ—

గీ. గాటముగఁ కలఁ గని మేలు ♦ గాంచునరుఁడు
స్వప్నవస్తువులనె చూచు ♦ సరణి నుండు
వనమునను బాముఁ గని యుంటి ♦ నెనయునిదికి
యేది ప్రాకృత పాముగా ♦ నెంచునీతి.

ఇట్టియవస్థలో నుంటినేమో—అదియేమైన మొదల శీఘ్రముగా నష్టస్మృతము శివనామస్మరణచే నివారణ కావలసినదే కదా.

గీ. భూతగణనాథ! భూనాథ ♦ పృథ్వీశా
నాథ! లాలితగణనాథ! ♦ భాగ్యశాలి
నాథ! నాగేశయాప్తసఖ ♦ గౌరీనాథ
నాథ! లోకనాథనాథ! యు ♦ నాథనాథ.

(రాని కన్నులు దెరచి యిటునటు జూచుచున్నాడు.)

అంగు—ఆహా! మహారాజా! నీకింత శ్రమమామునకు నేను కలుగఁజేసితినిగదా.

పురు—ఏమీ ఇంతవరకు వెనుకటివలెనే యున్నదే! ఇది స్వప్నవిషయమైన దృశ్యము కాదు. మరి ఏ ప్రదేశమునను? ఇది భూలోకమే కాదేమో!

గీ. ఉర్వి నున్నదియగు రాదు ♦ సురగుణాంశ్రిత
తులసివనములు మొగ్గనొ ♦ సలలితాశ్ర
గూఢ మాధవీకాంతల ♦ నీడ నొప్ప
భూమి యిది కాదు కానను ♦ బుధసౌధము.

అంగు—అప్పుడు చక్రవర్తి!

గీ. బూటకంపుమైనయూహలు ♦ బోఁగ విడిచి
తుదకు నిజమును గ్రహియించి ♦ పొందలి తెర
లోకవిభో బోధిస్సు మ ♦ నవసి యరసి
మనల నొట్టులో యిటు జేయ ♦ మనుజులకు ని.

నవ—ఈమహానుభావునిమాటలవలన నితఁడు భూలోకవాసియై యేకారణమునవో యిచ్చోటికి వచ్చినట్లు తెలియుచున్నది.

నర్మ—ఓమహాపురుషా! ఇది యగలోక మని గ్రహించినట్లుగనె నిన్ను వరించుకాంతయిచ్చటనేయున్నదని కూడగ్రహింతువుగాక.

పురు—ఛీ! మూఢా! పురుకుత్సా! ఇదిభూలోకము గాదని భ్రమించుచుంటి వేమిరా!

ఆ. నాదుబాహుపీఠి ♦ నేదయ లాలించు
భూమి నేను వేఱు ♦ బొంద నగునె?
నేను బ్రతికియుండ; ♦ సూనంబుఁ జెడకుండ
దానిపరిమళంబు ♦ దలగునొక్కొ?

అంశు—ఓహో! మహారాజా!

ఆ. తప్పితప్పి తుదకు ♦ నొప్పు గాంచఁగఁబోయి
తిరిగి మోసపోయి ♦ తివి తరంగ
మొకటి వచ్చి తీర ♦ మొందింప వేఁటొంట
వనధిఁ ద్రోయఁబడిన ♦ మనుజాకరణి.

నవ—సఖీ! ఇతఁడు భూమినిఁబాలించుపురుకుత్సరాజేంద్రుఁ డని వింటిమి. నీ వదృష్టవంతురాలవు.

నర్మ—(తనలో) హృదయమా! శాంతి నొందుము.

పురు—అయ్యో! ఇది భూలోక మని తోఁచకున్నది ఇఁక మఱి యేమైయుండునో కదా! నేను పురుకుత్సుఁడనేకదా?

(తలపంకించి కిరీటమును జేతఁ బట్టుకొని)

ఆ. మహితతేజుఁడైన ♦ మాంధాత మాతండ్రి
బెట్టుదీని నేనె ♦ పెట్టఁ దగుదు
హరునిచేఁ ద్రిశూల ♦ మలకుమారస్వామి
పట్టఁగాని యెవఁడు ♦ పట్టఁగలఁడు?

ఆహా! ఏమియుఁ దోఁచకున్నది చిత్తమా!

ఆ. కానియూహ లెన్నొ ♦ కావించి నిజమును
దెలియలేక సొమ్మ ♦ సిలితి వీవు
గదినిమూయఁబడిన ♦ కలకంఠ మిటునటు
నెగిరి యేచ్చి సీర ♦ సించుగలిని.

ఓహో! విశ్వామిత్రా! నీకధోగతియగునంటివిదేనా?

అంశు—సత్యము, సత్యము, ఇదే.

నర్మ—(తనలో) అయ్యో! విశ్వామిత్రునివలన నధోగతిపాలగు మని శాప మియ్యఁబడితివా! శాపమున్న సరే! మఱి యేదోషము న్న సరే! నిన్నే నేను వరింతును.

పురు—గీ. ఇంతకంటె నధోగతి ♦ యేది గల్గు
నేడనుంటిని? యెవఁడను? ♦ యేదిస్థితియొ?
మెఱుఁగ కీరితిఁగేకల ♦ నిడుచునుంటి
సంధియొక్కి నజ్ఞాతుని ♦ చందమునను.

ఆహా! పరమేశ్వరుఁడా! ఎట్టియవస్థ తటస్థింపఁజేసితివి! కానిమ్ము; పురుకుత్సుఁ డధైర్యపడువాఁడా! ఈధనువు చేతనుండఁ బురుకు త్సు నెదురాఁడువా రెవరు! (అని లేచుచున్నాఁడు.)

అంశు—ఓయివెఱ్ఱిరాజా! నీధనువు నిన్ను గాచు ననుకొంటివా?

ఆ. తుంటవింటఁ దూఁపు ♦ నంటించి చలముతో
నిన్ను వ్రేయఁ గంతుఁ ♦ డున్నవాఁడు
ధనువు వదలి యదిగొ ♦ తరళాక్షికన్నెమ
వింటిప్రాపుఁ గాంచి ♦ విజయి వగుము.

పురు—ఎచ్చటికిఁబోదును! ఇచ్చటస్థితిగతులు తెలియుట కేమియు నా ధారము లేదయ్యెను.

ఆ. నేను పలుకుమాట ♦ నేనె యాకర్ణింప
వలయుఁగాని వినెడు ♦ వాఁడు లేఁడు
తనప్రతిధ్వనులను ♦ తానె వించును గుహా
బొబ్బరించుసింహ ♦ పోతమట్లు.

నర్మ—(తనలో) వినెడువారే కాక విని నీయిష్టానుసారమే ప్రత్యుత్త ర మిచ్చువారునుగూడ నిక్కడ నున్నారు. ఇటు రమ్ము.

పురు—(అటునిటు నడచి) ఏమిది? భూర్జపత్రమా! (సంభ్రమముతో దీ సికొని)

గీ. మణులనైనను కాలితోఁ ♦ జెనకువాఁడ
దీని సంభ్రమంబునఁ దీసి ♦ తిని విశేష
మలజడినిబొందు నాయున్కి ♦ తెలియ నేట
మునుఁగువాఁడు తృణంబైనఁ ♦ గొనినకరణి.

(చిత్రఫలకమువంక దేరిపార చూచుచున్నాఁడు)

నవ—సఖీ! నీవిగ్రహమును భుజపత్రమందు చూచుచున్నాఁడు. ఇఁక నీవు గెలిచితివి.

నర్మ—సఖీ! నిజముగా నాచక్రవర్తి నాకు లభించకుండినయెడల నేను జీవించెదనా?

పురు—(పటమును జూచి మందహాసమును జేయుచున్నాఁడు.)

నవ—నర్మదా! నీరూపమును జూచి రాజు మందహాసము జేయుచున్నాఁడు.

నర్మ—అయ్యో! సౌందర్యవతిని కానని నవ్వుచున్నాఁడేమో! నీవు యథార్థరూపమునే లిఖించితివా! లేక యసందర్భముల నేమైన వ్రాసితివా?

నవ—సఖీ! రాజేమో మాట లాడఁబోవు చున్నాఁడు.

నర్మ—అయ్యో, ఏమనునోకదా!

పురు—(పటమువంకఁ జూచి) ఆహా!

గీ. కన్ను లుండినఫల మది ♦ గాంచినాఁడ
నోరు నెవ్వాంగ స్తుతి సేయ ♦ నోఁచినాఁడ
పులక లెత్తంగఁ గౌఁగిటఁ ♦ బొందువాఁడ
ప్రతిమ! నాచింతఁ బాపఁగ ♦ వచ్చినావు.

నవ—సఖి వింటివా! ఇఁక నీయవశిష్టమేకదా.

నర్మ—ప్రతిమకు నీవు నానైజసౌందర్యముకంటె నెక్కువ గలిగించ లేదుకదా.

నవ—ఎక్కువ గలిగించుట కవకాశ మేది?

పురు—ఓహో! ఈకాంత నా కెట్లు లభించునో! దీని నెనయకుండిన యెడల నే నెట్లు బ్రతుకువాఁడ.

గీ. పద్మపత్త్రాక్షి, వికసిత ♦ పద్మవదన
దీనిఁ గూడక నే నుంటి ♦ నేని నాదు
జీవనము నిందనీయమై ♦ పోవుఁ గాదె
పద్మలత లేనికొలనిజీ ♦ వనముభంగి.

నవ—గంభీరమైనగర్జలతోఁ గూడినమేఘమునుండి జాఱినస్వచ్ఛోదకబిందువులను వానకోయిల గ్రోలునట్లు వీని రసవంతంబు లగుగభీర వాక్యములను జెవులారఁ గ్రోలి నీచిత్తతాప మార్పుకొనుము.

నర్మ—నాకొఱ కామహారా జింత పరితాపపడుచున్నాఁ డని నేను వ్యసనము నొందు చుంటిని.

అంశు—రాజా! మునివాక్యఘాతము విశేషమా? కుసుమకోదండ నిర్ఘాతసాయక ఘాతము విశేషమా!

పురు—గీ. తిట్టె ముని యంచు గిజగిజ ♦ కొట్టుకొనఁగ
నట్టె పైఁబెట్టునను పూవు ♦ టమ్ము బెట్టి
కొట్టె సుమసాయకుఁడు దయ ♦ కట్టిపెట్టి
కలుగుకంటిని వ్రేలితోఁ ♦ గలఁచినట్లు.

ఆ. కాంతచింత నాకు ♦ గడువిశేషం బైన
కారణమున వెనుక ♦ గల్గుచింత
వేగ నడఁగిపోయెఁ ♦ బెద్దదీపము చిన్న
దీపమునకుఁ గ్రింద ♦ దాపినట్లు.

ఓహో! చిత్తమా!

ఆ. ప్రతిమఁ జూడ నిట్టు ♦ లతిసంభ్రమము బొందు
నీవు కాంతఁ జూడ ♦ నిలువఁగలవె?
కలను ధనపుఁబ్రాతుఁ ♦ గాంచి పొంగెడువేద
దృష్టనిధినిఁ బొందు ♦ రీతిగాఁగ.

ఏమైనను సరే. దానిని వెదకి చూచెదను [అటునిటు నడచి]

గీ. సుమములార! శ్రీచందన ♦ ద్రుమములార!
వల్లులార! సారంగీమ ♦ తల్లులార!
ప్రసవహాస, చందనగంధి, ♦ రమ్యగాత్రి
వల్లి, గజయాన, జూపుఁడీ ♦ పరమదయను.

ఓహో! ఈయరణ్యమును జూడ నత్యద్భుతరామణీయకఖని యైయున్నది. ఇంత యపూర్వలావణ్యమైనయుద్యానవనమును మున్నెన్నఁడును కనియు వినియు నెఱుంగను. ఇది యథార్థమ యునవనము గాక మాయావన మని తోఁచెడిని.

గీ. మాయచేఁ బుట్టువస్తువు ♦ మహితశోభ
సత్యమౌవస్తువున కేల ♦ సంభవించుఁ?
చిత్తకల్పితసౌఖ్యవి ♦ శేషమహిమ
యిలను బ్రత్యక్షసుఖమున ♦ కేలఁగుందు?

ఆహా! ఆహా! ఆహాహా!

గీ. చుట్టు జాజిమొక్కలగమి ♦ శోభఁజెంద
నడుమసఖిశోడ నయ్యదె ♦ వెలుగుచుండె
నెలఁత పరివేషయుతరోహి ♦ ణీసమీప
గతశరత్కాలవిధుకళా ♦ కలికవలెను.

గీ. వనితరూపంబు లావణ్య ♦ వైభవమును
గన్ను లున్నందు కిప్పుడే ♦ గాంచకుండఁ

బాఁచిని నాకన్నులును రెండు ♦ మూయసాగెఁ
జలివెలుఁగురాకచేబద్మ ♦ ములనుబోలె.

అయ్యో! నాప్రారబ్ధ మేమో! ఈనెలఁతకూడ మాయాకల్పిత యని తోఁచుచున్నది. అట్లు కానిచో నిట్టి సౌందర్య మలభ్య ముగదా! [నర్మదవంక కొంచెము సంకుచితాస్యుఁడై చూచు చున్నాఁడు]

నర్మ—అయ్యో! సఖీ! ఇఁక నాయాశ వ్యర్థ మయినది సుమా! రా జేమో కోపదృష్టినిఁ జూచుచున్నాఁడు.

పురు—ఇక్కడికి నే నెట్లువచ్చితినో తెలియకున్నది. ఇది యేలోకమో. తెలియ కున్నది. నే నెవ్వఁడనో కూడ ననుమానింపవలసినట్లు యున్నది. ఈవనమెవరిదో యగమ్యాగోచరమై యున్నది. ఆకాంత మతెవ్వరో యేమి తెలియఁగలను? ఆహా! ఇది యంతయు విశ్వామిత్రునిమాయ కదా! అయ్యో! గాధినందనునియింద్రజాలమునఁ బడి చెడితినికదా! ఆహా! గాధినందనా!

గీ. చిఱుతపులినిఁ బెట్టి ♦ చేయి జారగనిచ్చి
దుప్పిఁ జేసి కొంప ♦ ద్రోచినావు
వనము మార్చి స్త్రీల ♦ నునిచి నోరును జార
నిచ్చి యేమి చేయ ♦ నెంచినావు!

అంశు—ఓయి వెఱ్ఱిచక్రవర్తీ! ఈభ్రమ నిన్నింకను విడువకున్నదా! ఓహో! కామదేవా!

ఆ. ఇంక వెఱ్ఱిభ్రమల ♦ గొంకెమునీతని
పోరి నిఁకొక్కగట్టి ♦ పోటుఁ బొడుము
నుకువుచుండి తప్పు ♦ పొడిదెబ్బలను లక్ష్య
పెట్టనట్టిశిష్యు ♦ మొట్టునట్లు.

నర్మ—అయ్యో సఖీ! ఇఁక నుపేక్షింప నాజీవనాపేక్ష నీకు లేదును మా! ఆమహారాజు నిచ్చటి కెట్లు తీసికొనివచ్చెదవో!

నవ—అవశ్య మిప్పుడే తోడ్కొని వత్తును. (అని రాజువద్దకు వచ్చి నిలిచినమస్కరింపుచున్నది.)

పురు—కళ్యాణమస్తు! ఎవరవునీవు?

నవ—నే నురగలోకమహారాజు పుత్త్రికయగునర్మదయొక్కసఖిని.

పురు—ఇదియురగలోకమా! ఈవనము మాయావనము కాదుగద! మీకాంత మాయాకాంత కాదా! నీవును మాయాస్వరూపమవు కావా!

నవ—ఇది యథార్థమయినయురగలోకము, మేము యథార్థమయిన కాంతలము. మానర్మద యచ్చట నున్నది. కానఁ దా మచ్చటికి దయచేసి మాచెలికి మీదర్శనలాభమును గలిగించి యాకన్యారత్నముచే నొసఁగఁబడు—

పురు—(నవ్వుచు) కన్యకారత్నమేకద. అటులైన మాయాకన్యకయైనను, నీయాహ్వానమునకు సమ్మతించితిని.

ఆ. ఉర్వి మాయ యంచు ♦ నూరకుంటిమె నీదు
కాంత మాయయైన ♦ చింత లేదు
మాయలోనిమాయ ♦ మఱి సౌఖ్య మగునాట
కంబులోని నాట ♦ కంబుకరణి.

అంశు—ఆహా! ఏమి ఈమదనవేదాంతము.

నర్మ—(తనలో)ఓయదృష్టదేవతా! నన్ను శీఘ్రముగఁ గటాక్షింపుము.

పురు—మీచెలి యొద్ద కిదుగో వచ్చుచుంటిని. దారి చూపుము. ఓకాంతా నీపేరేమి.

నవ—అయ్యా! నన్ను నవమాలిక యనిపిలుతురు.

పురు—నవమాలికా! ఇఁక నా కీచిత్రఫలకముతోఁ బని యేమి!

ఆ. పడఁతిఁ జూడనపుడు ♦ పనికివచ్చెనుగాని
పడఁతిఁ జూడ దీని ♦ పని యిఁ కేల?
కత్తి కంఠసూత్ర ♦ కాలంబునను కాని
కలయనున్న వేళఁ ♦ గత్తి యేల?

(అని చిత్రమును బారవైచుచున్నాఁడు)

అంశు— భళీ! రాజా! వివాహము కాకమునుపే గర్భాధానమును సూచించుచున్నావు!

నర్మ— చిత్రమా! ఉప్పొంగుచుంటివిగదా! (నవమాలికాపురుకుత్సులు నర్మదాసమీపమునకుఁ బోవుదురు)

నవ— పొడుపుకొండపై చంద్రుఁడెక్కినట్లీ సీచంద్రకాంతశిలావేదికపై నో రాజా! తాముదయచేయుఁడు.

నర్మ— (తనలో) ఓసివెఱ్ఱిదానా! నాచిత్తమువలెనదియును గరఁగిపోవునుకాదటే!

పురు— (కూర్చుండి) నర్మదా! నీవుకూడ కూర్చుండుము.

(నర్మదానవమాలికలు నిలుచుండియున్నారు.)

పురు— నవమాలికా! మీసఖి క్షేమమేకదా

నవ— తమయనుగ్రహమువలన క్షేమమే-అయిన-

పురు— అయిన నేమి?

నవ— మరియేమియు లేదు. తా మేమో పరితాపపడుచుండి రనుచింత యామెకు గలిగియుండెను.

పురు— ఆపరితాపమైనను, మీసఖినిఁగూర్చియేకదా!

నర్మ— నేను మీకట్టివిచారమును గలిగించితి నని లజ్జపడుచున్నదానను.

పురు— నీవుస్వయముగా గలిగించినపరితాప మేమియు లేదు. నీచిత్రఫలకముఁ జూచి యత్యానంద మొందితిమి. నీయథార్థస్వరూపమును

జూచి పరవశులమే యయితిమి. ఇఁక నా కిదివరకుఁబరితాపముగ లుగఁజేసి నీకటాక్షము మున్నచో శిక్షాపాత్రుఁడు కానున్న వాఁడు.

నవ—ఎవఁడయా! వాఁడు!

పురు—మన్మథుఁడేకద.

నవ—నీవుపరితాపకారణమవు కావని యామహారాజు పలుకుచున్నచో నింకను లజ్జయెందులకు? మో మెత్తి వారితో మాటలాడుము.

నర్మ—నాకు వంకలు దిద్దుమని నీతో నెవరును జెప్పియుండలేదు.

పురు—నర్మదా! ముఖము వంచినయెడల ముఖచంద్రకాంతిచేఁ గుచచక్రవాకములు పరితపించునుసుమా!

నర్మ—సఖీ! ఇతఁ డెదుట వెల్గుచుండనట్టిలోపము తటస్థింపదని నీవు చెప్పరాదా. (అని మోమెత్తి కన్నులార జూచుచున్నది.)

పురు—ఆకారణముననేకదా నీనేత్రపద్మము లిప్పుడు సంపూర్ణముగ వికసించినవి.

నవ—నర్మదా! నీవు నిలుచుండుటచేత మహారాజునకు బాధగ నున్నది సుమా.

పురు—బాధలేదు సరేగదామీఁదిమిక్కిలి యానందకరముగ నున్నది.

నవ—(తనలో) ఎందుచేతనో యిటు లనుచున్నాఁడు!

పురు—నావంటివాని నీకాంత పతిగ నంగీకరించు నని యాశనాకు లేక పోయినను, అంగీకరించితి నని చెప్పువిధముగ సతి పతియెదుట నిలువబడిన ట్లీమెనాయెదుట నిలువబడుటయే నాకుపరమసంతోషముగనున్నది.

నర్మ—(కూర్చుండి, తనలో)ఈయస్వాతంత్ర్యమును నాకుమనోహరముగనే యున్నది.

పురు—నవమాలికా! ఒకరియెదుట నొకరు గూర్చుండ నామెయు నేను నెట్లుంటిమో చెప్పఁగలవా?

నవ—వేఱే చెప్పనేల? పెండ్లికొడుకు, పెండ్లికూఁతురువలె నున్నారు. నేనుమాత్రము నడుమ తెరవలెనింకకొంచెమస్ఫుగ నున్నదానను.

నర్మ—మహారాజా! మీవృత్తాంతము కొంచెమింతకుముందే యిచ్చట వినియుంటిమి. మీకు కాకోపిష్టమునియొక్క శాపముగలిగెనని వి చారించితిని.

పురు—శాపముపరమేయయినట్టి నామాహాత్మ్యమువల్లనే కదా దుర్లభ మయినయురగలోకమును జేరి సతిని నన్నిక్కడకుఁ దీసికొనివ చ్చినాఁడని తోఁచుచున్నది. ఆతనివరమాహాత్మ్యమువల్లనేక దాయిట్టియపూర్వదివ్యసలాభముగలిగినది. అంతమట్టనకేయాము నియొక్కవరమాహాత్మ్యముకంటెనైన నీకటాక్షమాహాత్మ్యమును, నాభాగ్యరేఖయేకదా!

నర్మ—ఒకలోకమువారము మీరు, వేఱొకలోకమువారము మేము; మీ కును మాకును సఖ్యము గలిగెడని జేకదా.

పురు—అట్టు లనుచుండి నేల?

గీ. తరణియెక్కడ యెక్కడ ♦ ఫణిమణి; ఫణితి
యెడ శశి యెడ; యూర్ధ్వ ♦ జ్యోద్ధశక్తి
నొకరి చుట్టను దినుసను ♦ నొకరుమిఱవ
కెట్టివట్టిచో సహవాస ♦ మొట్టు లొదవె?
(నర్మద కోపరక్తనేత్ర యగుచున్నది)

గీ. కొమ్మ నర్మద కేమొకో ♦ కోపరక్తి
గండఫలకములందునఁ ♦ గానుపించెఁ
బండుతమలపాకులను బైబై ♦ నూడునెఱ్ఱ
యవిసిపువ్వులు ప్రతిఫల ♦ మైనయట్లు.

నవ—కోపకారణ మేమో మీరెఱుఁగనిది కాదు. ఆసంగతి నేను చెప్పి నయెడల బాగుగ నుండు నని మీ రడిగితిరి గాన చెప్పెదను.

ధరణీమిత్రులకును కువలయకువలయహితులకువలెనే ఇచ్చట
దూరసంగమమునుమాత్రమే సూచించితి రని——

నర్మ——ఛీ! అనవసరపుమాట లాడెద వేల? అవతలికి పొమ్ము.

నవ——(నవ్వుచు) చేత పండు చిక్కిన పిమ్మట డాంకెక్కటితో నవసరమేమి? (అని నిష్క్రమించుచున్నది)

(నర్మద నవమాలిక వెంటఁ బోవుచుండఁగాఁ బురుకుత్సుఁ డడ్డగించుచున్నాఁడు)

పురు——పలుపలుకు లేల? నేను నిన్ను సంపూర్ణముగఁ బలచితిని. భూలోకరాజన్యు లందఱును నాపాదసేవఁ జేయుచుండ నేను నీపాదసేవఁ జేయుచు భూలోకమున నీతో నుండఁగలమహాభాగ్యము నీవు నాకు లభింపఁజేయునయెడల——

నర్మ——మీరు మహారాజులు. స్త్రీలోలురు. ఆశ్లేషించితి ననితలఁపకుఁడు. ఇదివఱకుమీకెందఱుభార్యలో నేనడిగిన నన్ను మన్నింతురుగాక.

పురు——ఇది వఱకొక్కభార్యయే కలదు. సుమతి యనునది.

నర్మ——ఆమె మీకు నర్ధాంగలక్ష్మియేకద,

అంశు——ఆహా! భూలోకకన్యకల కుండుభాగ్యములో సగపాలైన నీ యురగలోకకన్యకల కుండదుగదా!

పురు——గీ. ఆమె యర్ధాంగలక్ష్మియే ♦ యైన నిన్ను
నెలఁత! నానెత్తిమీఁదను ♦ బెట్టుకొందు
నర్ధనారీశ్వరుం డైన ♦ యతఁడు పరమ
దయను దలమీఁద గంగను ♦ దాల్చుకరణి.

నర్మ——యథార్థమేనా!

పురు——ఉరగకాంతకువలె రెండునాలుకలుండునా?

నర్మ——మీరు దానికి ప్రభువే యయితిరే! అయినను నాచెలియాండ్రు నీచెలినిఁ బెట్టుము.

పురు—(చేతిని బట్టుకొని) ఇదియే పాణిగ్రహణముసుమా.

(నర్మదను కౌఁగిలించుకొనుచున్నాఁడు.)

అంశు—ఆహా వారిసౌభాగ్యము.

సీ. మంజుకాంతుల దేదీప్య ♦ మానుఁడతఁడు
కుసుమకోమలి యీనెలఁత ♦ గూడి కనుల
పండువయి యుండె వసనమహా ♦ భవ్యలక్ష్మి
యలవసంతునిఁ గూడుచు ♦ నలరినట్లు.

పురు—దేవీ! అదిగోచూడుము. పైనల్లుకొనినజాజిపూలతలు రాల్చిన కుసుమములచే వేయనిపానుపు గలిగి సమీపస్థమణులయొక్క, కాంతిచేఁ బెట్టనిదీపములు గలిగి ప్రకాశించుచున్న యీపూఁబొదరిల్లు మిక్కిలి శోభగ నున్నదిసుమా!

నర్మ—(గడ్డము పట్టుకొని) తొందరపడకుము. తండ్రిచాటుదానను. అతఁడు నాకు వివాహము శీఘ్రమునఁ జేయఁదలఁచి యున్నాఁడు. నీవును నేనును రేపు కలిసి యాతనిని దర్శించి అక్కడ సుముహూర్తంబున వివాహ మాడుదము.

అంశు—నర్మదా! బుద్ధిమంతురాలవు.

పురు—ఓహో! నర్మదా! నేనునీమాట కెదురాడఁగలనా! అయినను ఈనాయుంగరమును నీవు ధరించి నీయుంగరమును నాకిమ్ము. (ఉంగరములు మార్చుకొని) ఆహా! మణి మణినిఁ జేరుటచే నా యుంగరము నీచేతిని మఱింతశోభగా నున్నది.

అంశు—వీరిద్దఱు పరస్పరమోహావిష్టులైరి. ఇఁక నేను సంతసించితిని. ఈతని నిప్పుడే భూలోకమునకు దీసుకొనిపోక యిచ్చటనే యుంచినయెడల మహారాజుగా రెట్లనుమానింతురో. ఏమి యనర్థ మగునో. ఇతఁడా! మహారాజు; ఈమె మహారాజపుత్రిక. వీరిద్దఱిని మహారాజుగారిసెలవు లేనిదే శాశ్వతముగఁ గూర్చుట

తప్పునని. వీరికి నొకరియెడ నొకరికనురాగ మెటులుండునో కని పెట్టుటకు మాత్రమే వీరిని తీసుకొని వచ్చితిని. వీరిని శాశ్వతముగ సంధానపఱుచువాఁడా కామదేవుఁడే, అదియునుగాక.

ఆ. కష్టసాధ్యమైన ♦ కాంతపైఁ గలిగెను
శాశ్వతదయ సులభ ♦ సాధ్య గనునె?
రాతిమీఁదిగ్రాఁత ♦ రహిం నిల్చునట్టుగా
నిసుకమీఁదిగ్రాఁత ♦ యెటులునిల్చు.

కావున సులభసాధ్యయైన, నీనర్మదనుండి ఈరాజేంద్రుని ప్పుడే వేఱుచేసినఁ గానివీరిదాంపత్యసౌఖ్యము మరణాంతము నిలిచియుండదు. రాజా!

ఆ. ఇపుడు కష్టమైన ♦ నెంతో సౌఖ్యము ముందు
నీవుగాంచఁగలవు ♦ నిశ్చయముగ
ప్రథమమందుఁ గుట్టు ♦ బాధ నొందినఁగాని
కుండలములు చెవులఁ ♦ గూర్చఁబడునె?

గీ. మురియుచును ముక్కుఁగోలుచు ♦ మొనయువీరి.
బొదలు మోహనవిద్యచే ♦ బొదుపునాఁడ
పోరి గుణాళించి కుల్కు సా ♦ వురవపుకోటి
మీఁద వేవేగ వల్లేయు ♦ మృగయుమాడ్కి.

ఇదిగో మోహనవిద్యను బ్రయోగించితిని.

నర్మ—నాథా! నాకు నిద్ర వచ్చుచున్నది.

పురు—దేవీ! అభ్యంతర మేమి? నాతొడపై తల నిడుకొని పరుండుము. (నర్మదయట్లు చేయుచున్నది.) ఆహా ఏమిది నాకుగూడ నిదురవచ్చుచున్నది. నిలుప శక్యముగాకుండ నున్నది. ఇట్టినిద్ర యే భూలోకమున నుండగ నావహించినది. ఇప్పుడేమిమూడు నో కదా! ఓనర్మదా!

గీ. మబ్బుగ్రమ్మిననేత్రప ♦ ద్మములతోడ
నెట్టులో యొక్కసారి వీ ♦ క్షింతు నిన్ను
పట్టు తప్పుచునున్న నా ♦ బాహువులను
కాంత యొకసారి యెట్టులో ♦ కౌఁగిలింతు.
(అని నర్మదపై నిద్దుర బోవుచున్నాఁడు.)

అంశు—(వారిద్దఱిని సమీపించి) ఇఁక తిరస్కరిణితో పనియేమి.

గీ. మోహమును మెడఁ జుట్టి పరవశ ♦ పడినచక్ర
వాకములభంగి బలుపెన ♦ వైచుకొన్న
సర్పములభంగి నతఁడును ♦ సర్పకాంత
కౌఁగిళులఁ గూడి నిద్దురఁ ♦ గాంచువారు.

అయినను రాజును వేఱుచేసి భూలోకమునకుఁ దీసికొనపోకఁ తప్పదు.

గీ. కాంత నీకిట్లు జూపితిఁ ♦ గాంత నీకుఁ
దగు నను చుఁ దోఁచె నిఁకశాశ్వ ♦ తముగఁ గూర్ప
నెంచెదను బాగుగనఁ బ్రమా ♦ ణించిచూచి
పిదప మణియుంగరము జేయు ♦ విధముగాఁగ.

రాజునెత్తుకొని నర్మదా! లెమ్ము. లెమ్ము. (అని పైకినిష్క్రమించుచున్నాఁడు.)

నర్మ—(లేచి) నాతల నుంచుటచేత నీతొడ నొచ్చినదేమో కొంచె మొత్తుదునా? ఏమిది! రాజు లేఁడయ్యెను! ఆహా! ఏమిమోసమయ్యెనో కదా. ఓమహాచక్రవర్తీ! పురుకుత్సా! ఎటుబోయితివి. ఈయుద్యానవనమందలివిచిత్రములను జూడఁబోయితివా. ఓనాధా! నన్నువిడిచియెక్కడికేగితివి? సులభముగ లభించితి వని మిగుల నుప్పొంగితినే. నెత్తిమీఁదఁ బెట్టుకొందు నంటివే. పాతాళమునకు నడఁగఁద్రొక్కి పోయెదవా! రేపు వివాహమాడుద

మీదినమునకు శాంతించుమన్నఁ గోపము వచ్చినదా! ఓదైవమా! నా కీపాపపునిష్ఠుర మేల యీసమయమునకే తెచ్చితివి. అయ్యో! కన్నులు తెరచియున్నను కన్ను లగపడుట లేదు. నాథా! నిన్ను జూచినకన్నులు వేఱువస్తువులను జూడవు. మహారాజా! రమ్ము. నానేత్రపర్వమును జేయుము. నామోహ మెట్టిదియో కనిపెట్ట నిట్లు చేసితివా? ముమ్మాటికి నిన్నేనమ్మినదానను. అరుంధతి పూజ్యుఁడయినవసిష్ఠమహర్షిని త్రికరణశుద్ధిగఁ బ్రేమించినరీతిని ఓచక్రవర్తీ! నేను నిన్నే ప్రేమించితిని. ప్రేమించినవారి విడనాడ న్యాయమా? సమస్తధర్మశీలుఁడవు. నీకునన్ను విడనాడ నెట్లు మన సయ్యెను! వెన్నెట్టుకుఁ గాళ్లెట్లాడెను. ఇదిగో నీముద్రుటుంగరమింక నావ్రేలినే యున్నది. నీయంగదములకొనలు దగిలి నాబాహువు లివిగో గీచికొనిపోయెను. నీచిహ్నములు నాయందుండ నీవుమాత్రము పోయెదవా! ఉరగకాంతప్రగనుక నీకు రెండునాలుక లని యాక్షేపించితివి. నాథా! నీ కొక్కనాలుకయే గదా! మహారణ్యమందుఁ దనతోడపయి శయనించిన పరమసాధ్వియైనదమయంతిని నలచక్రవర్తి విడనాడి పోయినట్లు చేసితివా! నవమాలికా! నవమాలికా! (నవమాలిక ప్రవేశించుచున్నది.)

నర్మ—నానాథుండు నాతండ్రిగారినిఁ జూడ మందిరమునకు వచ్చినాడా?

నవ—ఏమీ! ఇచట లేఁడా?

నర్మ—అయ్యో నాయాశ లన్నియు నిరాశ లయినవి. మహారాజెక్కడకో పోయినాఁడు కానబడఁడు.

నవ—దేవీ! ఊఱడిల్లుము.

నర్మ—ఊఱడించుకొనఁదగిన విచారము కాదు. స్థితిచేత మనకంటెఁ బైలోకమువాఁడు. మహాచక్రవర్తి. ఇదియును గాకనాచేత కో

రికొనఁబడినవాఁడు. పరమసులభుఁడు. అట్టివానిఁ బాసి నే నుం
డఁగలనా!

నవ—ఆతఁడు విశ్వామిత్రునిమాయచే నిచ్చటకు వచ్చినాఁడు. తిరిగి యాతనిమాయచే భూలోకమునకుఁ బోయియుండును. ఆతఁడు భూలోకచక్రవర్తి యనియు, పురుకుత్సుఁ డనియు, మన మెఱుఁగుదుముగద. అతనినిఁగూడ చూచినవారముగద.

నర్మ—అతనియుంగరముగూడ నావ్రేలి నేయున్నది.

నవ—ఇఁక నేమి! కామగమనముచే భూలోకమునకుఁ బోయి యాతనినిఁజూతము. ఆతఁడు బుద్ధిపూర్వకముగా నిన్ను వదలి భూలోకమునకుఁ బోవువాఁడు కాఁడు. నిన్ను విడుచుటచేత నాతఁ డెంతపరితాపపడుచుండునో! ఏమియు వగవకుము కంట తడిపెట్టకుము. ఈయెడబాటు మఱింత సౌఖ్యమునకే కలిగిన దని భావింపుము.

నర్మ—(నవమాలికకాళ్లపైఁ బడి) వెనుక యామహాచక్రవర్తిని సంఘటనచేసినది నాఘటనకాదు! ఇఁకముం దెట్లు నన్నీదుఃఖాబ్ధినుంచి తరింపఁజేయుదువో.

నవ—నీ వేమియు సంకోచింపకుము. ఈమందమారుతము, ఈచిలుకలు, కోయిలలు మొదలగునవి నీ విచ్చట నున్న మఱింత బాధించునుగాన శీఘ్రము పోవుదము రమ్ము.

నర్మ—భూలోకమున కెప్పుడు పోవుదము?

నవ—శీఘ్రముగ నే పోవుదము రమ్ము.

[ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.]

ద్వితీయాంకము సంపూర్ణము.

శ్రీ

నర్మదాపురుకుత్సీయము.

తృతీయాంకము.

రంగము—భూలోకము.

పురుకుత్సుని రాజమందిరసమీపోద్యానవనము.

[విదూషకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

విదూ—నిద్రయు, మోహమును, ఒక్కతల్లికిఁ బుట్టినకవలపిశాచములు. తలకుమ్మరిసారెవలె తిరుగునట్లుచేసి, కన్నులఁజిళ్ళపెంకులవలె దృష్టిరాహిత్యముకలవానిగఁ జేసి, చెవులను నిరక్షరకుక్షులవలె శబ్దగ్రహణశూన్యముగఁ జేసి, యిదమిత్థమని నిశ్చయించఁగలబుద్ధినిమనుమీఁదనుండి పిల్లినివలెఁ గ్రిందకుఁ బడఁ గొట్టి, అసందర్భంబునుఁ అహేతుబద్ధంబును అలౌకికంబు నగుచికిబికి యూహలచే సాలీపట్టునం దీఁగవలె మనస్సును గిజగిజ కొట్టుకొనఁగఁజేసి, మతి దేశాంతరముపోయినవానివలె కారణములేని నవ్వుల నవ్వఁజేసి, నిర్భాగ్యురాలగుభార్యవలెఁ జీటికిమాటికి నేడువఁజేసి, యొకప్పుడు మూతిని కుక్కమూతి యొండుజిల్లెడుకాయవలెముడుఁగునట్లుచేసి, యొకప్పుడు బ్రహ్మకాయవలెవటవట వదరు నట్లు చేసి, గాలివలె కామగమనమును కలుగ జేసి, మీఁదిమిక్కిలి దేహస్మృతియే లేకుండ జేసి, మనుజులను వేధించుటయందు నీనిద్రామోహములకు సమాన మయ్యు నసమా

నశక్తియే కదా! ఒక్కపిశాచ మావహించినవానికే యింతయ పస్మారమగు నని చెప్పునెడల మసూచిలో విసూచిరీతి నొక పిశాచములో రెండవపిశాచ మావహించినవారిస్థితి చెప్పుట య సాధ్యముకదా. అటులే మారాజుగారికిని ద్రాపిశాచముందుమో హపిశాచముగూడ నావహించినది. ఉరగలోకమున కేమోపో యినాఁడఁట! అక్కడ నొక్కదివ్యమంగళవిగ్రహమును గాంచి నాఁడఁట! దాని నేమో కౌఁగిలించినాఁడఁట! తెల్లవారకమును పే భూలోకంబున నున్నాఁడఁట! ఆహా! ఏమి సందర్భముగను న్నది! నేనే యిట్టియసందర్భవాక్యముల నాడినచోఁ దలపై క ఱ్ఱినాట్లను పెట్టుదురుగదా. అసందర్భప్రలాప మదృష్టవంతుని ప్రాపుఁ జేయుటచే శిష్టాగ్రము గాకుండుటయే కాక నొకప్పుడు పూజ్యముగూడ నగును. రాజువిచారగ్రస్తుఁడుగ నున్నమాట నిజము. నీరుల్లి దరుగువారికన్నులవలెఁ గన్నులు కలిగి, కుళ్ళ మామిడిపండువలెఁ గొంచెము దించుకొనిపోయినచెక్కులుగలి గి, కొలిమితిత్తులవలె నిశ్శ్వాసంబు గలిగి, మరకట్టెలమీఁదివాని వలె నొకచోటనైనఁ గాలు నిలువక, శ్రమపడుచున్నమాట ని జమే. కాని, తత్కారణమైనయురగలోకగమనముమాత్రము మిథ్య. అడుగో! రాజు దొడ్డిసంభావనకుఁ బరువెత్తు బ్రాహ్మ ణునివలె నిట్లెంతశీఘ్రముగ వచ్చుచున్నాఁడో?

పుర—(ప్రవేశించుచున్నాఁడు.)

సీ. కలుముల నీనెడు ♦ కళుకుకాటుకసోగ,
కన్నులుగలకల ♦ కంఠకంఠి
ముద్దులొల్కెడుచెక్కు ♦ టద్దాలఁగొంచెము,
కోలవాటగుమోము ♦ గ్రాలుదాని
శ్రీకారములఁబోలు ♦ చెవులను రతనాల,
గ్రాలెడుజూకాలు ♦ వ్రేలునబల

పొడుగనియనిపించు ♦ పూవంటినునుమేన,
దిగుపాటుపుట్టిచేఁ ♦ దనరుకాంత,
గీ. అందుఁ బదునాలుగేండ్లప్రా ♦ యంపుయువతి
మాఁదుచేతి కటారి యై ♦ యుర్వి దాని
బాసి మనుబారి పగగూరి ♦ పలవరింతు
నారి నేఁజేరి సుఖియించు ♦ దారి యేదో?

విదూ—(రాజునుసమీపించి) స్వప్నావస్థయందుఁ గాంచినచంచలాక్షి కొఱ కింతవిచారించ నగునా?

పురు—చాలు! ఎన్నిమాటలు చెప్పినను నీకు నమ్మకము లేదుకదా?

విదూ—జ్ఞానసంపూర్ణుఁడ నగుటచే నా కట్టినమ్మకము లేదు. స్వప్నములు కొన్నికొన్నిప్రకృతులం దత్యద్భుతవికారములు కలుగఁజేయును. స్వప్నములలో లేచి చదువుకొనువారును, గ్రామాంతరములకుఁబోవువారును, నగల నిడువారును గూడఁ గలరు. ఒకనాఁటిపగలు నేను నిదుర బోవుచుండ పనసతొనలు తినినట్లు కలఁగని నిదుర మేల్కాంచినతర్వాత మూఁడుగడియలవఱకును కడుపునొప్పిచేత బాధ పడితిని. దుస్స్వప్నములయొక్క యత్యద్భుతమాహాత్మ్యము నిట్లు బాధపడునాకుఁ దెలియఁదగినదే కానినీకేమి తెలియును?

పురు—నీ విప్పు డేమైన స్వప్నావస్థయం దుండి పలవరించుచుంటివా?

విదూ—పచ్చకామెరలు గలకన్నులకుఁ బ్రపంచ మంతయుఁ బెండ్లికూతురుమొగముగనే యుండునుగదా!

పురు—ఇదిగో యుల్లిచూడుము.

గీ. వెలఁదియుంగరమును నాదు ♦ వ్రేలఁ బెట్టి
రమణి వ్రేలిని నాయుంగ ♦ రంబు నిడితిఁ

ప్రేమచేఁ గాంతుఁ డొకముద్దు ♦ వెలఁది కియ్య
నింతి యొకముద్దు కాంతున ♦ కిచ్చురీతి.

ఈమణియుంగరమైన నీసంశయాంధకారము బాపఁగలదా?

విదూ—ఏది! మణియుంగరమునుజూడనిమ్ము.

పురు—ఇదుగో (అని చూపించుచున్నాఁడు.)

విదూ—ఆహాహా! సత్తుగిన్నె మొగమువలె నిగనిగలాడుచున్నది. ఇది యెఱ్ఱకన్నులాగున మిక్కిలి యెఱ్ఱగ నున్నది. నీలము కాదుగద.

పురు—(నవ్వుచు) ఆహా! రత్నశాస్త్రపాండిత్యము! దీనియందలి మాణిక్యమును బరీక్షించుమని నీకుఁ గనఁబఱుపలేదు. ఈయుంగరమునుజూచియైన నీదుర్భ్రమ పోగొట్టుకొందు వని—

విదూ—నిప్పుఁజూడ వెలుఁగుబంటి పారిపోవకుండునా! అట్లే

పురు—మణిస్పర్శచేవిరహవ్యాప్తి మాయమగుటయాశ్చర్యమా?

విదూ—కడుపునిండినవాని కాఁకలిగొలుపుపిండివంటయొక్క పరిమళ మెంతవిశేషమో కదా. అటువలెనే మహాసుందరుఁడ వైన నిన్ను వలపింపఁజేసినకాంత యెంతసౌందర్యవతియో కదా! సామాన్యసుందరులకు నామెకును మామూలుభోజనమునకు విందునకును గలిగినభేదముండుట కవకాశమున్న దేమి?

పురు—వయస్యా! భోజనప్రియా! నాకు రత్నాకరునివలె మహామణుల కేమియు లోటు లేదు గదా.

విదూ—(నవ్వుచు) విద్వచ్ఛిఖామణి వైననామాట చెప్పవేమి?

పురు—

గీ. మన్మణులయందు ప్రథమమౌ ♦ మణియుఁగూడ
దీనియెదురను దేజోవి ♦ హీన మయ్యెఁ
జుక్కగమిలోన నెక్కుడౌ ♦ ఱిక్కఱేఁడు
పద్మహితు రాక వెలవెల ♦ బాఱుకరణి.

గీ. ఈమణికి నామణికి భేద ♦ మెంత కలదొ
యింతులకుఁ గూడ నట్లె యా ♦ యింతి మొదటి
దన్నెలఁతలందు దానిరూ ♦ పెన్న నేల?
మిన్ను చేనంటునరుపాడ ♦ వెన్నఁదరమె?
ఓయురగలోకవాస్తవ్యా!
(అంతట నంశుమంతుఁడు ప్రవేశించుచున్నాఁడు)
గీ. నెలఁత నిన్బాయువంతచే ♦ జిలజిలయని
కఠినమణికూడ నీరును ♦ గ్రమ్ముచుండ
నునుకనులు నావి నీరొల్క ♦ జనదె యినుమె
కరగ నగ్గివేడిమి, వెన్న ♦ గతి యిఁకేమి?
అంశు—ఆహా! నాచెలికాఁ డగుచిత్రకేతుఁ డిచట నాతోఁ గలసికొని
యెద నని చెప్పి యింకను రాకున్న వాఁడు. ఓహో!
గీ. సఖుఁడు తనుజూడఁ గాంతను ♦ జారవిడిచి
పల్లటిల్లెడునీరాజు ♦ పరిఘవిల్లు
గ్రుస్సిమిడకరించుక తన్ను ♦ గూబ చూడ
కాంతఁ బాసినచక్రవా ♦ కంబురీతి.
పురు—మిత్రమా! దీర్ఘాలోచనము జేయువానివలెమాటలాడకుంటి వేమి?
విదూ—అవశుఁడ నయ్యెను, యథార్థమును గనిపెట్టితివి. సృష్టిసం
బంధమయినయొకరహస్యము నాలోచించుచుంటిని. సముద్ర
మునకుక్షారోదకము కలుగుటకుఁ గారణమునుగురించి.
పురు—ఎట్లాలోచించితివి!
విదూ—ఎట్లనఁగా మోహావశు లయినస్త్రీలుస్త్రీలకొఱకుఁ బరస్పర
ము నేడ్చుటచేత,
పురు—సృష్టిరహస్యములో మదనరహస్యము వేఱొకటియా? స్త్రీలు
స్త్రీలకొఱకు కేడ్చుట యేమి?

విదూ—కంటఁదడిపెట్టుకొనుటయేకదా పౌరుషలక్షణములలో సగ్ర
గణ్యమైనది.

పురు—గీ. నాదుకంటికి దీపంబు ♦ నాదుమదికి
నూఁత యొడలికి గందంపు ♦ పూత నోటి
కమృత మగుదానిఁ బాయ ధై ♦ ర్యంబు పూదె!
పాపతో దృష్టిపూ నసం ♦ బద్ధ మగునె?

వయస్యా! ఆకాంతారత్నమును నీవు చూచియుండక పోవుట
చేతను, మన్మధనారాచతీక్ష్ణత్వము నెఱుంగక పోవుటచేతను, నీ
వట్లనుచుంటివి.

విదూ—ఆహా! మదనసాయకవ్రణవ్యధ నే నెఱుంగ ననుచుంటివా?
పూర్వమొకసారి నే నొకపిల్లిని వలచి ధైర్యమును గోలు
పోయి—

పురు—ఛీ! తిర్యగ్జంతువునుగూడఁ వలచితివా?

విదూ—కీటకమును వలచుటకంటె గౌరవహానియుఁ బ్రాణహానియు
కాదుగదా.

పురు—నాసర్మద కేవలసర్పరూపమున నున్నదని భ్రమించుచుంటివా?

గీ. పామురూపంబు వేశినే ♦ పరగు నాశ్ర
యమునుపెనవైచుతత్స్వభా ♦ వము మదీయ
గాఢపరిరంభణమునందె ♦ కానిపించు
మానినులకెల్ల నది తల ♦ మానికంబు.

గీ. నేను గూర్చుండ నాతొడ ♦ పైని శిరముఁ
జెట్టి తెగబారెఁడగుజడ ♦ వెనుక గ్రాల
నుంతవంకగ శయనించెఁ ♦ గంతుఁ డలసి
తనతొడను జేర్చుకునసజ్య ♦ ధనువుభంగి.

గీ. ఉండవలసినయావస్తు ♦ వుండకున్న
సత్వమణి హస్తికనకరా ♦ జ్యాను లేల?
భక్తి నిలువనియోగికి ♦ వందనోము
ఖములు, గంపెఁడుజడ లున్నఁ ♦ గార్య మేమి?

విదూ—నీకాంతను నీవు జేరునుపాయ మిప్పు డాలోచించితిని. ఆటు లుచేసినయెడల నిశ్చయముగ నీవు సఫలుఁడ వగుదువు. నేనుజెప్పినట్లు చేసెదవా?

పురు—గీ. వేసవిని మండుశుప్కాట ♦ విని హసించి
మండుచున్నది చిత్తంబు ♦ మదనబాణ
వహ్ని చేఁదాప మార్పంగ ♦ వలయుఁ జమ్ము
వెలయనామార్గమేదియో ♦ వేగ చెప్పి.

నేను జెప్పినట్లు చేసెదవాయని యేలయడిగెదవు. ఏమైనను సరే చేయుటకు సిద్ధముగ నున్నాను.

గీ. బ్రదికియుంటకు ఫలమైన ♦ పడతిఁ బాసి
వనటఁ జెందెడునే నింతి ♦ నెనయుదారి
కలుగఁగం జేయ కొంటలుందు ♦ గరళమైన
రోగి త్రాగఁడె విరిగి యా ♦ రోగ్యమునకు.

అంశు—ఓరాజా!

గీ. క్రూరరతికాంతసంతప్త! ♦ క్రుచ్చుమాట
లాడుసీతనిద్రా పేల ♦ యందితయ్య!
దిమ్మ విరుగఁగ మిడియెండ ♦ బొమ్మ జెముడు.
కంచెనీడకుఁ జేరుసిం ♦ గంబుకరణి.

విదూ—ఈనిమిషమందే వేటకుఁబోవలయును—విశ్వామిత్రుని యరణ్యమునకే పోవలయును—ఈసారి దుష్యినిజాపిన శాప మీయఁడు కావునఁ జావకుండ నామునినే కొట్టినయెడల నధోలోక

గతి శాశ్వతముగ నగు నని శాప మిచ్చెను—అంత నీకాంతను నీవు నిరంతరముగ ననుభవింతువు—రాజేంద్రా! నీవధోలోక మునకు బోయితినని చెప్పితివికదా. రాజకార్యమును మఱచి కేవలరాగపరవశులై కాలముబుచ్చువారి నెవరినైన నాలోక మున నాలోకించితివా?

పురు—ఏమి! నన్నే చూచితిని.

విదూ—అయ్యో! ఏలినవా రుండఁదగినంతయధోలోకమే లేదుగదా.

పురు—ఎందుచేత.

విదూ—భూలోకమునందుండి కేవలకాంతాపరాయణులైనవారికొఱకీ యధోలోకము బ్రహ్మచే సృష్టింపఁబడినది. ఆయధోలోకము నకుఁబోయి యచ్చట కాంతాలోలుపులైనవా రుండురను ముందు దృష్టిలేక వారికి దగినలోకమును సృజింపక పోవుటచే బ్రహ్మయజ్ఞుఁడు నపూర్ణుఁ డయ్యెను జుమా.

పురు—మునిని బాణములవాఁడికింటెను నీమాటలవాఁడియెక్కువగ నున్నది.

విదూ—అటులైన మిత్రమా! దానిని బడితివి.

పురు—ఎట్లు?

విదూ—రాజా! తనగౌరవమును రక్షించుకొనఁదలచినవాఁడు కాంతల వలలో నెప్పుడును పడఁడు. మోహము, గౌరవలతకు వేరుపురుగు సుమా! కాంతనువలపించి దానిని గడ్డముపట్టుకొని బ్రతిమాలిం పఁజేసి యంగీకరించనియెడలఁ గాళ్లపైఁ బడునట్లుచేసి, మహా రాజునైనను బికారినిజేసి, యతిశౌర్యవంతునైనను జెవులపిల్లివ లెబెదరువానిఁగఁజేసి, మగడుకొట్టిన బొంకులాఁడివలె నేడ్చువా నిఁగఁజేసి, గౌరవమును హరింపఁజేయుటలో మోహమునకుఁ గ లసామర్థ్యమవర్ణ్యముగదా. అట్టిదో నాఁడుపోవుచున్నది నెగసన

ద్రోచినటులుమర్మభేదకర మగుమాటలచే మానుషమును బ్ర జ్వలింపఁజేసినయెడల దానివిరోధి యగుమోహము శీఘ్రముము బలహీన మగునుగదా. రాజా! ముల్లు నూడఁదీయ సూది కావ లయునని యెఱుఁగవా?

పురు—చెప్పలాగ్నుకొనిపోయి కొంచెము హోరు గలిగి శ్రవణశక్తి తగ్గుచున్నది. నీవు విశేషించి మాటలాడిన ప్రయోజన మేమి యు లేదు. ఓయురగలోకవాసినీ! ఓనర్మదా! నాకనులకు దృష్టి శక్తిగూడమందము గాకమునుపే యొక్కసారి యిటు వచ్చి నన్ను గౌఁగిలించుకొనుము. (అప్పుడు నర్మదయు నవమాలిక కయు బ్రవేశించుచున్నారు.)

నర్మ—నిన్ను నే నెఱుఁగ నని రాజు నన్ను తిరస్కరించు నేమో?

నవ—అసంతుష్టురాలా! ఊరకుండుము. (అటునిటుజూచి) నర్మదా! నీ వెంతయదృష్టవంతురాలవే! అదుగో! రాజు. అచ్చట విర హభారవశుఁడై ప్రియసఖునితోడ నేమో చెప్పుకొనఁ బోవు చున్నాఁడు.

నర్మ—మన మిచ్చట కొంతసేపు దాఁగియుండి వా రేమనుకొనియెద రో వినినపిమ్మట వారినిఁ జేరిన మంచి దని నే నూహించెదను.

అంశు—ఆహా! నర్మదా! వచ్చితివా! ఎంతసాహసముగలదానవు!

[తల పంకించి]

గీ. పిల్లి బావురుమను నుల్కు ♦ వెలదులైన
మోహ మావేశమైనఁనం ♦ బుధులు దాఁట
గలరు లోకముల్గానిలో ♦ కములనైనఁ
బడయుదురు గాలివడి గాలి ♦ పడగఁబోలి.

ఓచిత్రకేతుఁడా! పురుకుత్సునే చూచితివి కాని నర్మదనుఁజూచి యుండవుకదా. అహా! ఇంతయపూర్వదర్శనముగూడ నీకుశీఘ్ర ముగఁ గలుఁగుఁగాక.

(అంతట చిత్రకేతుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

చిత్ర—ఓహో! రాజుగా రిచ్చటనే యిష్టసఖునితో వేంచేసి యు న్నారు.

అంశు—పూజ్యుఁడైనచిత్రకేతుఁడా! నమస్కారము. మంచిసమయము నకు వచ్చితివి. అదిగో! మహారాజు విరహభారవశుఁడై విచా రించుచున్నాఁడు. వెనుక నుండుజలయంత్రమున కానుకొని సఖీ సమేతమై నర్మద ప్రకాశించుచున్నది. తిరస్కరిణిచేఁ బ్రచ్ఛ న్నుఁడవుకమ్ము.

చిత్ర—అట్లే. మిత్రమా! నమస్కారము. ఆలస్యముగ వచ్చినందులకు క్షమింపుము.

పురు—ఆ. చేటిదెప్పలకును ♦ జెక్కు లెఱ్ఱనఁజేసి
నన్ను జూచి చిన్న ♦ నవ్వునవ్వ
దానిమోము గ్రాలు ♦ తరళితచంద్రికా
ప్రతిఫలమున తామ్ర ♦ పర్ణిరీతి.

నర్మ—ఆ మహాదృష్టవంతురా లెవరో కదా!

నవ—నీవే! నిన్ను దెప్పినదాననునేనే.

చిత్ర—అంశుమంతుఁడా! వీరిద్దఱిని బాగుగ సంఘటించుటయందునీవు తుంటవిల్లులేనిమన్మథుఁడ వైతివికదా. ఆహా! నర్మదయొక్క సౌందర్య మత్యాశ్చర్యకరముగ నున్నది. ఇంద్రలోకమున నైన నిట్టిసౌందర్యవతు లొకరిద్దఱుందురేమో. ఈదినమున నింద్రుని యాజ్ఞచే నొకచిత్రము జరుగవలసి యున్నది.

అంశు—మిత్రమా! నేను వినదగినదేనా?

చిత్ర—వినఁ దగుదువు. చూడఁ దగుదువు. అందుకు నాకు సాహాయ్య ముకూడఁ జేయఁదగుదువు.

పురు—వయస్యా! మాట లాడ వేమి?

విదూ—నీకు చెవులు కొంచెము వినఁబడకుండుట యేలాగున్నది?
పురు—అలాగుననే యున్నది. మిక్కిలి యొడలంతయు మండుచున్నది. ఓహో నర్మదా!
(నర్మద తోట్రుపాటుతో ముందునకుఁ బోవుచున్నది.)
నవ—(నర్మదచేయి బట్టుకొని) నిన్నుఁ బిలుచుట లేదు.
పురు—॥ఆ. పడఁతిఁ జూడనపుడు ♦ పనికివచ్చెను గాని
పడఁతిఁ జూడ దీని ♦ పని యిఁకేల,, అని,
ఓనర్మదాచిత్రఫలకమా! నేను మూఢుఁడనై నిన్ను రగలోకమునఁ బారవైచితిని. నీ విచ్చటనున్న నాకుఁ గొంతతాపశాంతి కలుగునుగదా.
నర్మ—నీతో శాశ్వతముగ సుఖించుటకు నేనె వచ్చియుండ నాచిత్రఫలక మేల?
విదూ—విచారమేల! చిత్రఫలక మేను వ్రాయఁగలను.
పురు—నీ వాకాంతను జూడకుండ నెట్లు వ్రాయఁగలవు?
విదూ—వ్రాయుట చిత్రమేకదా!
పురు—చిత్రమే.
విదూ—కావున చిత్రమే వ్రాసెదను. మన్మథుఁడా గ్రుడ్డివాఁడు. వానిచేఁ బీడింపబడినకాముకుఁడా, గ్రుడ్డివాఁడే. ఇఁక చిత్రఫలకమును వ్రాయువాఁడు చూచకున్నవాఁడైననేమి? చేతికివచ్చినదేదో వ్రాసెదను. అదే నీకాంత యని శాంతి నొందినచాలదా? సుఖదుఃఖములు మనస్సునందలివి కాని బాహ్యవస్తువులందలివి కావుగదా.
అంశు—ఇంద్రునియాజ్ఞచే జరగవలసినరహస్య మేదియో చెప్పుము.
చిత్ర—నిన్న నీవును నేనును సమావేశమైనయపుడు జరిగినసంగతు లన్నియు పురందరునితో విన్నవించితిని. అతఁడు మిక్కిలి సంత

సించి మాంధాత తనకుఁ బుత్త్రసమానుఁ డనియును, పురుకు త్సుఁడు మాంధాతకొడుకు కగుటచే నాతఁడు తనకు మనుమఁ డగుననియును, తనకు మనుమరాలు కాఁబోవునర్మదను తాను చూడకయే వారివివాహమున కంగీకరింప ననియును, నాగలోకమునకుఁ బోయినర్మదను తనలోకమునకుఁ దీసికొనిరావలసిన దని సెలవిచ్చిరి.

అంశు—ఆహా! నర్మద యిప్పుడు కదా పరమపూజ్యురా లైనది.

గీ. మొదట రాజేంద్రుపుత్త్రిక ♦ విదశజక్ర
వర్తియిల్లాలు త్రైలోక్య ♦ పాలనాథ్యుఁ
డైనవజ్రికి మనుమరా ♦ లగునుగూడ
దానిభాగ్యంబు వర్ణింపఁ ♦ దరముగాదు.

చిత్ర—ఆకారణమున నాగలోకమున కేగి యచట నర్మదం గాన కిచటికి వచ్చితిని. అందుకొఱ కింతయాలస్య మైనది. రాజునకును నర్మదకును సమావేశ మైనవెంటనే నర్మద నింద్రలోకమునకుఁ గొనిపోయెదను.

నర్మ—రాజదర్శనము దిక్కుహస్తములతోఁ జేయవలసివచ్చెను. రెండు సిమ్మపండ్లైనను లేవయ్యెనుగదా.

నవ—బుద్ధిరాలా! ఉండియు లేనట్లు విచారించు చుంటివే!

అంశు—రాజు మిక్కిలి చింతాక్రాంతుఁడై యున్నాఁడు. మిత్రమా! చూడుము.

గీ. కన్ను లరమూసి చెక్కిటఁ ♦ గరము గ్రాల
శిరము నొకవైపునకుఁ జేర్చి ♦ చిటుచిటుకు
మంచు కన్నీళులొలికెడు ♦ నతఁడు గ్రాలు
వెలయ దైన్యంబు మూర్తిభ ♦ వించినట్లు.

నర్మ—ఆలస్యమేల? నాకాంతుని దరిఁజేరుటకు నేను మిక్కిలి సంభ్రమిం
చుచుంటిని. అతఁడు నాకొఱకు సంతాపపడుచుండ నే నుపేక్ష
సేయుచుంటిని.

నవ—ఇదిగో ఇప్పుడే పోవుదము. రాజేదో మాటలాడఁ బోవుచున్నాఁడు.

పురు—సీ. దడదడమంచు నా ♦ యొడలు తూలఁదొడంగె,
చేపట్టి యూఁపవే ♦ చిగురుఁబోఁడి!
కనుదమ్ములకు నంధ ♦ కారంబు గ్గె నీ,
తనుదీప్తిచే దాని ♦ దరుమగదవె?
నాభిదగ్గరనుంచి ♦ నాలుకవఱ కారె,
తరుణి! నీయధరామృ ♦ తంబు నిమ్మ!
భగభగయంచు తా ♦ పము గ్రమ్మె చల్లని,
యొడలితో కౌఁగిలి ♦ యొసఁగఁగదవె

గీ. మెడను తల నిల్వకున్న ది ♦ య్యెడను నాకు
చెవులు గడియలుబడియెను ♦ చెంతఁ జేర
రమ్మునర్మద! నర్మద! ♦ రమ్మురమ్ము!
నర్మదా! శోష మొందుప్రా ♦ ణములు నాకు.
నర్మదా! (అని మూర్ఛిల్లుచున్నాఁడు.)

నర్మ—నాథా, నాథా, ఇదిగో వచ్చితిని (అని కౌఁగిలించుచున్నది.)
అయ్యో, ప్రాణవల్లభుని కెటులుండునో కదా.

విదూ—(ఆశ్చర్యపడుచు) అయ్యో! రాజుమూర్ఛాగతుఁ డయ్యెను! ఆ
హా! ఎంతయిక్కట్టు తటస్థించెను? ఈమె నర్మదయే కాఁబోలు.

అంశు—గీ. చేత నెత్తితి నిరుమాఱు ♦ ప్రీతి నితని
నన్య; నైనను మది దుఃఖ ♦ మధిక మయ్యె
కనియు నెత్తి పెంచెడువారు ♦ గాంతురేని
సుతునిమూర్ఛల నేరీతిఁ ♦ జూడఁగలరొ?

నర్మ—నవమాలికా! నేనుగాఁగిలించివేయుందును. నీవు విసరుము. లెమ్ము. (ఆలోచించి) అయినను నీవెందులకు! నేనే విసరుకొనెదను.

చిత్ర—ఆ. రాజు మూర్ఛబడుచు ♦ రమణిబాహుల శాంతి
గొంచు నుండఁ దెలియఁ ♦ గొంచుబోదు
సంబుదంబు పర్వ ♦ తాగ్రాగ్రమశాంతికై
వ్రాల గొప్ప మబ్బుఁ ♦ బాపుకరణి.
ఛీ. దాంపత్యభంగకృత్యముగదా!

అంశు—వయస్యా! ఏమి ఆలోచించుచున్నావు!

చిత్ర—ఆ. వజ్రియాజ్ఞదీర్ప ♦ వచ్చును పాపంబు
దీర్పకున్న గొంతు ♦ దెగుట నిజము.
ముందు, వెనుక, గూడ ♦ పోవుచున్నది మది
రెండుతలలపాము ♦ రీతిగాఁగ.

అంశు—గీ. దంపతులు వీరు సుఖయించు ♦ దారి యట్టి
వజ్రికంటెను దెలియంగ ♦ వశమె నీకు?
మావులను మల్లె లోలయించు ♦ మాధవుండు
తోఁటగాచెడు కాపరి ♦ పాటిగాఁడె!

నర్మ—నవమాలిక! ఇంకను నాకాంతుఁడు లేవకున్నాఁడు.

చిత్ర—(రాజును కొంచెము సమీపించి)
గీ. లో నడంగిననెత్తురు ♦ సోన యచటి
వెలఁది నర్మదయో కాదొ ♦ తెలియ నేమొ
తొంగిచూచెను చెక్కుల ♦ తుదల చంద్రుఁ
గాంచు తెలినీటిపై మెట్ట ♦ కలువమాడ్కి.

విదూ—ఇప్పుడు రాజునకు కొంచెము స్వస్థత కలిగిన దని తోఁచుచున్నది.

నర్మ—సఖీ! రాజు కదలుచున్నాఁడు.

విదూ—రాజా! లెమ్ము.

పురు—(లేచి కన్నులు మూసికొని) ఓహోనర్మదా!

గీ. ఉసుకునామోము చల్లగ ♦ నొత్తి యుర ము
రమ్ముజేరిచి విపులసౌ ♦ ఖ్యమ్ము నిచ్చి
కౌఁగిలించితి వని కల ♦ గాంచినాఁడ
గద యభాగ్యునకుఁగలల ♦ గలిమి కాదె?

విదూ—రాజా! మహాభాగ్యవంతుఁడవు. ప్రత్యక్షమైననర్మదనే చూ తువు. కనులు విప్పుము.

పురు—(కన్నులు తెరచి) ఆహా! నర్మదా! ఆహాహా!

(అని తొందరగఁగౌఁగిలించు కొనుచున్నాఁడు.)

నర్మ—నాథా! నీ కిప్పుడు దేహమందు సుఖముగ నున్నదా!

పురు—గీ. నాసుఖంబున కేమి లే ♦ నాతి నీవు
సత్య మగునర్మదవు లేక ♦ స్వప్నదృష్ట
నర్మదవొ ముందు చెప్పుము ♦ నాకు శిరము
నిలిచినప్లైన సర్వంబు ♦ నిలుచుఁగాదె?

నర్మ—యథార్థముగ నేను నర్మదనే. ఇదిగో నీముద్రయుంగరమును చూడుము. (అనియుంగరమును చూపించుచున్నది.)

పురు—(చూచుచు) ఆనందపారవశ్యమున కన్నులు మూసికొనిపోవు చున్నవికదా.

చిత్ర—వయస్యా, తిరస్కరిణి నుపసంహరించి యప్రచ్ఛన్నరూపముతో నీమెను పైకి దీసికొనిపోదును. నీమోహనవిద్యా ప్రభావము నొక్కతెప్పపాటులో నాసమయమునందు కనుపఱచవలెను. వయ స్యా. ఈమె నాకు సహోదరి సుమా! నాకు సెలవిమ్ము.

(అనివెనుకనుండి వచ్చి గుబాలున నర్మదను పైకెత్తుకొని పోయినాఁడు.)

నర్మ—(పైకిపోవుచు)నాథా! పురుకుత్సా!శివశివా!నాథా! రక్షింపుము

పురు—అయ్యో! అయ్యో! నర్మదా! నర్మదా! (అని విలపించుచున్నాఁడు)

నవ—అయ్యో! సఖీ! అయ్యో! ఉరగరాజపుత్రీ! అయ్యో! నర్మదా! [అని గుండెలు కొట్టుకొనుచున్నది.]

విదూ—అయ్యో. ఏమి యీయింద్రజాలము! ఏమి యీయాశ్చర్యము! అయ్యో! రాజా! శాంతింపుము.

పురు—(మూర్ఛ క్రింద పడి లేవలేకయుండ సఖుఁడు వానిని కష్టమున పైకి లేవఁదీయుచున్నాఁడు) అయ్యో! నర్మదా!

అంతు—గీ. తన వెంబడినై చుదాని పై ♦ కిని గొనంగ
నెగిరిపడి తిరుగునపడి ♦ యిలకు నొరగ
నితఁడు జాలిని జాలిని ♦ నెగయు లాగ
లేరి నేలపై మొగుడాం ♦ గరముకరఁశి.

పురు—అదిగో! అదిగో! కాంత పోవుచున్నది. ఆహా! నర్మదా!

గీ. ఏమపుర న్నెట్టినె నట్టి ♦ యీక్షణముల
నన్నుఁ జూచుచు పైఁబోవు ♦ నన్నెలంత
బుస్సుమనుమంట లవనినై ♦ పునకుఁ బర్వ
లిప్పనను పై కెగయుపేక ♦ జువ్వమాడ్కి.

విదూ—(పైకి చూచి) ఆశ్చర్యము! ఆశ్చర్యము!

నవ—(పైకి చూచి) సఖీ! నర్మదా!

పురు—ఇఁకను నీయభాగ్యునియందు నీకు ప్రేమయెందులకు?

గీ. ఇద్దఱము గట్టికౌఁగిలి ♦ నెసఁగుచుండ
కంతుకేళిక చ్చెటనంటె ♦ నంత వెన్న
ముద్దరీతిని మింటికిఁ ♦ బోయితీవు
కష్టె నిచ్చట దిగద్రొక్కి ♦ కాటికొఱకె.

విదూ—మహామహులప్రార్థన మూర్తీభవించి స్వర్గమునకుఁ బోవునట్లుపోవుచుంటివా? నర్మదా!

నవ—ఓపాతాళరాజపుత్త్రికా! కన్నీరు మున్నీరుగా నేడ్చునీనాథునివిడిచి చిన్నతనమునుండియు నెన్నడును విడువనిసఖినైననన్నుఁ బాసి యెచ్చటికిఁబోవుచున్నావు?

అంశు—వీరివిచారము జూడగ కడుపు దహించుకొని పోవుచున్నది. ఇక్కడ నుండఁజాలను. (అనినిష్క్రమించుచున్నాఁడు.)

పురు—అయ్యో! నర్మదా!

గీ. నీవు ననుఁ బాసి పోవఁగ ♦ నేను దిక్కు
లేనిపక్షికంటెను తక్కు ♦ వైనవాఁడ
వెలఁది పక్షియైనను నాల్గు ♦ విసురు లెగిరి
సాగనంపు నదియు జేయఁ ♦ జాలనైతి.

విదూ—మూర్ఖుఁడా! గుజ్జుమామిడిపండు తినుచిలుకను పిల్లి యెత్తుకొనిబోయిన ట్లెత్తుకొనిపోయితివిరా.

పురు—(తత్తరముతో) ఏమీ! ఏమీ! ఎవరైన. నెత్తుకొనిపోయిరా!

విదూ—నీవు చూడవైతివా!

పురు—ఛీ! ఈ వార్త నిప్పుడు చెప్పుచుంటివా! ఎంతబుద్ధిహీనుఁడవైతివి!

విదూ—దుఃఖము జ్ఞానము నాచ్ఛాదింపదా?

పురు—నిన్ననేల? నేనే నిర్భాగ్యుఁడను.

గీ. నాతి నెవ్వఁడో హరియింప ♦ నాదుకనులు
మూతఁబడియెను ప్రారబ్ధ ♦ మునను గాదె
కరమణిని చోరుఁడు హరింప ♦ కుదుక నిదుర
గాంచుమనుజునిమందభా ♦ గ్యంబుకరణి.

ఆహా! నర్మదా! నేను జీవించి యుండగ మీఁదిమిక్కిలి నీవు న

న్ను కౌఁగిలించి యుండ ని న్నెవఁడో తస్కరించుకొని పోవనే
ననదన్నై యిచ్చటనుంటినికదా! ఓనర్మదా!

గీ. మదనబాణాగ్ని తపియించి ♦ పిదప నిన్నుఁ
గాంచి శమియింప నెవ్వఁడో ♦ కొంచుఁబోయె
నెండ వడఁ బడి నోటికి ♦ నెత్తుపాన
కలశి నెగఁదన్నుకొనిపోవు ♦ గ్రద్దకరణి.

ఆహా! నర్మదా! నిన్ను హరించినవాఁ డెవఁడైయుండునో?
(నిట్టూర్పువిడిచి.)

గీ. మిస మిసగుయూవనము జూచి ♦ కసిమసంగి
యెవఁడో ని న్నెంచుగంధర్వ ♦ డేగియుండు
పుష్పప్రపావున సౌఖ్యంబు ♦ బొందుచున్న
యురగకాంతను పక్షీంద్రుఁ ♦ డోడియున్నట్లు.

(తన్నుద్దేశించి) ఛీ! మూఢా! పురుకుత్సా! ప్రాణాధిక యగు
కాంత నెవఁడో హరింప సిగ్గుమాలినవాఁడవై యేడ్చుచుంటివా!
వయస్యా! ధనుర్బాణముల నిటు తెమ్ము.

విదూ——(విల్లందించుచు) ఉండదెబ్బలకుచుక్కలు రాలునా!

పురు——(బాణమును సంధించి) అదిగో! అదిగో!

గీ. వెనుక తానుండి వనితను ♦ గొనుచుబోవు
నింతి జంపక 'యెట్లు వ ♦ ధింతు నతని
కుసుమములచాటునందున్న ♦ గుడ్లగూబ
గుసుమములగాల్ప కెట్టుల ♦ గూల్పనగును?

ఆహా! నర్మదా! ప్రాణేశ్వరీ! యెంతదూరమో పోయితివిగదా.
వయస్యా! అదిగో! చూడుము.

గీ. మెలఁతయాస్యంబు ధగధగ ♦ మెఱయుచుండ
కలికి తెలిచీరకుచ్చెళుల్ ♦ గాలిచేత

క్రమముగా గ్రింద కుబ్బుచుఁ ♦ గ్రాల తూర్పు
దిక్కునను చెలి యదె తోఁక ♦ చుక్క భంగి.

ధూమకేతుదర్శనము రాజులకు ప్రాణహానికరమే యయినను నాకు పరమసంతోషకరముగ నున్నది.

విదూ—నగధీరుఁడవు! నీవేయధైర్యపడుదువా?

పురు—గీ. బిట్టు మరుతాపమున వెత ♦ నట్టి యేచ్చి
కొనకు చెలిఁ గాంచి వెంటనే ♦ గూలిపోతి
రాళ్ళజడి నగాగ్రమున మా ♦ ర్గంబు దప్పి
మెఱుపుచే దారిగాంచుని ♦ మేఘమాందు
తల ఱిజిగి నేలఁబడుదురు ♦ దారియయ్యొ.

గీ. నిన్న నేఁబొల్లిపోటుకను ♦ నేఁడె యయ్యొ
కాంతఁ బాసితి నూ రేండ్ల ♦ కాపురంపు
ముచ్చటలు కొల్లచిటికెలోఁ ♦ జిచ్చుగలసె
మొండిబ్రతుకేల కాలిన ♦ మోడుకరణి.

విప్రవర్యా! ఇక్ష్వాకుకులసంభవులకు సంధించినబాణ ముపసంహరించుట మర్యాద కాదని చెప్పితివికదా.

విదూ—నిశ్చయముగాఁ జెప్పితిని.

నవ—రాజా! ఊఱడిల్లుము.

పురు—నర్మదా! ఓకాంతాలలామ! ఓప్రాణేశ్వరీ! ఇదుగో! నేనును వచ్చుచుంటిని. ఒక్కత్రుటికాలములో నిన్నుఁ గలిసికొనెదను.

గీ. కాలమా! నీకు వందనా ♦ గంగఁ జాల
మిడిమిడెండల వడదాఁకి ♦ యొడలునట్టి
పచ్చికాయనె యిచ్చెదఁ ♦ బుచ్చుకొనుము
మతిగతియె ప్రమాణముబహు ♦ మతికిఁగాదె.

హరహరా! (అనిబాణము తనపై వేయయత్నించుచున్నాఁడు.)

విదూ—(చేయి బట్టుకొని) రాజా! ఏమిపని చేయుచుంటివి! నేను బ్రాహ్మణుఁడను, వయస్సు మీఱినవాఁడను, నీతండ్రికాలమునుండి కొలువు సేయుచుండువాఁడను, నీసొమ్ము పెట్టుచున్నంతమాత్రమున న న్నింతయగౌరవపఱతువా! లోకముగానిలోకమునకు నీవు ప్రయాణమై పోవునప్పుడు దగ్గరనున్న పూజ్యుఁడనైననాతో చెప్పి పోఁగలదా? ఇంతవిశ్వాసహైన్యమా!

పురు—విప్రవర్యా! నమస్కారము నేను పోయెదను. సెలవిండు.

విదూ—ఎందులకు.

పురు—నాకాంతను నేను తెచ్చుకొనుటకు.

విదూ—నాయకుఁడు స్వయముగా నాయికకొఱకు పోయి తెచ్చుకొన్నక్రొత్తవాడుక నీనాఁడు కలిగినదికదా. ఇంత తెలియనివాఁడవుకనుకనే ఆకాంత నిన్ను విడనాడి పోయినది. ఇప్పుడైనను పూర్వాచరణము ననుసరించి చిరకాలసేవకుఁడ నైననన్ను దూతగఁ బంపుము. ఇక్ష్వాకుకులసంభవులను సంధించినబాణ ముపసంహరించుట మర్యాద కాదు! కాదు! ముమ్మాటికి కాదు. ఇదిగో వేదఘోషపవిత్రమగునాకంఠమును నీబాణమునకు గుఱి యిచ్చితిని. ఏమీ! సంకోచించెద వేల?

పురు—ఆహా! విప్రవర్యా! నన్ను వంచించితివిగదా.

విదూ—నిన్ను నీవే వంచించుకొంటివి. వేనవేలకుటుంబముల కాధారమగునూరిపై నిప్పు పెట్టఁ దలఁచితివా? కుసుమసుకుమార మగునీమేనును బాణాగ్ని కాహుతి చేసెదవా? ఇదిగో అగ్నిస్వరూప మయినగాయత్రి యిచ్చట వెలుఁగుచున్నది. అగ్ని నగ్నిలో ప్రవేశపెట్టుము.

పురు—బ్రహ్మహత్యాదోషము గట్టుకొందునా?

విదూ—ఆత్మహత్య యంతకంటె దోషమని యెఱుఁగవా?

పురు—నాకాంత నన్ను విడనాడి పోవుటచే నే నట్లు చేయ యత్నించితిని. ఇఁక నే నెట్లు బ్రతుకఁగలను?

విదూ—నీవలె రక్తము, మాంసము, చర్మము గలిగినయాకాంతయే నీకు స్వాధీనపడక పోయినప్పుడు రూపరహితమును, భగవదధీనమును నైనమరణము నీవశ మగు నని తలఁచెదవా? తలకుమీఱినపనులు తలపెట్టెదవా? చేతనైనయెడల నన్నుఁ గొట్టుము.

పురు—వయస్యా! ని న్నేల చంపుదును? ఆత్మహత్యనుగూడ చేసికొనను. లెమ్ము ఇఁక నీవు సంతుష్టిపడితివా!

విదూ—(పెద్దనవ్వు నవ్వుచు) ధనుర్బాణముల నిటు తెమ్ము.

పురు—(ఇచ్చుచు) నర్మదా, నీవు దాఁటిపోయితివికదా. ఇఁక నేను చిరకాలజీవినై యుండెదను.

ఆ. కనులు, చెవులు, నములఁ ♦ గాళ్ళును లేకుండ
చేతు లసలె లేక ♦ శిరము నేలఁ
గొట్టుకొంచు గాలిఁ ♦ బొట్టఁబోయుచు వేయి
వత్సరంబు లుందు ♦ పాములీల.

విదూ—ఆలాగున నుండినను నురగకాంతకు పతియే యనిపించుకొందువు.

పురు—బాణమును సంధించితివేల మిత్రమా!

విదూ—పుట్టముంగివలె నున్నదీనిని కొట్టుటకు (నవమాలికవంకకనుబఱచి)

పురు—నవమాలికా.

ఆ. చిన్నతనమునుండి ♦ జేసిన స్నేహంబు
వీడిపోయె నీకు ♦ వెలఁదితోడ
నిన్నగట్టుకొన్న ♦ నెఱకొంగుము ళ్లయో
నేఁడెవీడె నాకు ♦ నెలఁతతోడ.

మనమిద్దఱ మొకవస్తువునే గోలుపోవుటచేత సమానదుఃఖము
గలవారము. ఐనను, కాదు, నాదుఃఖమే యెక్కువకదా!

గీ. వెలఁదివెలఁదిమధ్య ♦ గలిగెడుప్రేమ య
భ్యసనమునను వచ్చు ♦ నది సహజము.
పురుషకాంతలందుఁ ♦ బోరిని సూదిని సూది
హత్త దంటురాతి ♦ హత్తుఁగాని.

విదూ—సత్యము! సత్యము! బూరెయు నేయియు కలియునుగాని బూ
రెయు బూరెయు హత్తునా?

నవ—అయ్యా నాకు సెలవిమ్ము.

విదూ—నీచెలి కెవరు సెల విచ్చిరి.

పురు—గీ, ఏగి క్రిందకు నచ్చుట ♦ నేర్వ మీావు
నాతి! నే నిచ్చటను రోద ♦ నం బొనర్తు
పైన నెలుఁగెత్తి చాతక ♦ పక్షి, క్రిందఁ
గప్ప, యొక్కవానకె యేడ్చు ♦ కరణిగాఁగ.

నవ—అయ్యా! నమస్కారము. సెలవు దీసికొనెదను.

పురు—సరే పొమ్ము. (నవమాలిక నిష్క్రమించుచున్నది.) ఏమియుఁ
దోఁచుట లేదు. మిత్రమా! ఏమి చేయుదము?

విదూ—ప్రశస్తమైనతెలకపిండి దెప్పించి—

పురు—వయస్యా! ఎప్పుడు భోజనదృష్టియేనా?

విదూ—ఏడ్చియేడ్చి మెరుగురాచిననీగొంతుకకు తెలకపిండివంటివస్తువు
మఱియొకటి కలదా? నీబొంగురుగొంతుకను విన్న దేవిగారు ని
న్ననుమానింపరా?

(అప్పుడు సుమతిచేటికయగుకళ్యాణి ప్రవేశించుచున్నది.)

కళ్యా—రాజేంద్రా! నమస్కారము.

పురు—(సంభ్రమముతో) ఇప్పుడు వచ్చితి వేల?

కళ్యా—దేవిగారి సెల వైనది. తాము దయచేయవలెను.

పురు—(అపవారించి) మిత్రమా! ఇప్పు డెట్లు పోదును! పోకపోయిన తానే యిచ్చటికి వచ్చునేమో! ఏమిచేయుదము?

విదూ—కళ్యాణీ! రాజుగారికి కొంచెము జబ్బుగ నున్న దని చెప్పుము.

పురు—మిత్రమా! అట్లనెద వేల? కళ్యాణీ! అతనికి తెలియదు. (తనలో) ఏమని తిరిగి వర్తమానము పంపుదును?

కళ్యా—ఏమి! మహారాజా! తాము చింతాక్రాంతులై యున్నారు.

పురు—(లేచి కళ్యాణిచేయి బట్టుకొని) ఏమియు చింత లేదుసుమా! దేవిగారికిఁ గొఱఁతు మున్న చింత యేల? చింతించుచుంటి నని చెప్పెద వేమో! ఇదిగో! బహుమానముగా ఈయుంగరమును తీసికొనుము. (అనియొకయుంగర మిచ్చుచున్నాఁడు.)

విదూ—నర్మద నీ కిచ్చినమణియుంగర మిచ్చెద వేమో సుమా! కొంప మునుఁగును.

పురు—(విదూషకునివంక నెఱ్ఱబారి చూచి) రాచకార్య మేదో సఖుఁడునుతానును పరిశీలించుచుండి రని చెప్పుము.

విదూ—చిత్తము. అటులే చేసెదను.

కళ్యా—మసూచికముతో వెనుకటిరోగములునశించినట్లు నీవర్తమానముతో నీవెనుకటిదుఃఖము లారినవా?

పురు—చాలు మిత్రమా! బాగుగఁ జేసితివి.

విదూ—అసలు పెండ్లాముయొక్క వార్తయే యిటువంటిపై దుఃఖముల కన్నిటికి నుచ్చాటనమంత్రము సుమా! వయస్యా! అన్ని విధముల దేవిగారు నిన్ను సుఖపెట్టుచుండ నీ వన్యకాంత నపేక్షించుట యుచితమా?

పురు—ఇష్టసఖా! సుమతితో సుమారు, ఇరువది సంవత్సరములనుండి సంసారమును చేయుచుంటిని. అయిన నొక్క పుత్రుఁడైన నెం

దవ డయ్యెను. మఱియొకకాంతను వివాహ మాడినయెడల నామొదలనయైనను నాకీగొలంత వాయఁగల దనునపేక్షచేన న్యకాంతాసక్తి నుంటినిగాని కేవల మనేకకాంతాలోలత్వముచేఁ గాదు. అట్లుండ నత్యంతసౌందర్యవతి యగునన్మదనాకన్నులను బడి కొండంతయాస కలిగించి తుద కీవిధముగఁ జేసి పోయినది. నన్మదను చూచునాశ నాకు లేదు. సంతానాపేక్ష మొదలే లేదు. మిత్రమా! ఏమిచేయుటకును తోఁచకున్నది. ఏమిచేయుదము.

విదూ—ఆశ లన్నియు నడుగంటినప్పుడు హరినామస్మరణకంటె చేయఁదగిన దేది! (హరినారాయణ హరినారాయణ) అని పాడుచున్నాఁడు.

[తెరలో హరినారాయణ హరినారాయణ యనిధ్వనికలుగుచున్నది.]

విదూ—ఏమీ నాప్రతిధ్వనివలెనే మఱియొకనాదము వినఁబడుచున్నది! ఓహో! ఎవరో మహాముని వీణ చేతఁబుచ్చుకొని నారాయణస్మరణచేయుచువచ్చుచున్నాఁడు దూర్వాసుఁడై యుండఁడుకద!

పురు—మిత్రమా! నారదమహాముని యైయుండును.

(అప్పుడు నారదమహాముని ప్రవేశించుచున్నాఁడు.)

పురు—మహర్షిశేఖరా. నమస్కారము.

నార—రాజోత్తమా! మనోరథసిద్ధిరస్తు.

పురు—తమయాశీర్వచనఫలముచే మనోరథసిద్ధి కావలెనుగాని నాయదృష్టఫలమునఁ గానేరదు.

నార—రాజా! అట్లనుచుంటి వేమి?

పురు—మహర్షిచంద్రమా! మఱేమియు లేదు.

నార—ఇంద్రునిసందేశమును వినుము. ఇంద్రలోకమం దొకచిత్రమగు నాటకమింద్రుని సన్నిధిఁ బ్రయోగింపఁబడును. ఒకభూలోకరాజ

స్యసిచరిత్ర నాటకముగ నాడఁబడును. ఆనాటకమును జూచుటకు మనుమడ వగునిన్ను స్వర్గమునకు వెంటబెట్టుకొని రమ్మని యింద్రుఁడు నన్ను ప్రార్థించి పంపెను. కావున నీవు నావెంట నిప్పుడేరావలయును.

పురు—అయ్యో! మహానుభావా! నాచరిత్రమే యొకచిత్రమైననాటకమైనది. దిక్కుమాలినవాఁడనై యిక్కడ విలపించునాకు వేఱు నాటకము లేల? ఉత్సవము లేల? తను వేల? ఏభోగము లైనను చిత్తశాంతిగలవానికి గదా!

గీ. ఆశ లన్నియు భగ్నంబు ♦ లైన తనువె
భారమైయుండఁగూలంగఁ ♦ బడితిఁగ్రింద
నుట్టిచేరులు నాలుగు ♦ నూడిపోవ
పాలకుండ భళ్లున నేలఁ ♦ బడినభంగి.

నార—రాజా! అంతయధైర్యపడుట కేమికారణము?

పురు—మహానుభావా! ఆజ్ఞ యిచ్చితిరి. గనుక మనవి చేసెదను.

ఆ. ఉరగలోక మొంది ♦ యురగకాంతను జూచి
పెండ్లి యాడి పెండ్లి ♦ పీటలందె
విధురదశను జెంది ♦ వెతలచేతను మోము
వాచి యుంటిఁ జావుఁ ♦ జూచుటకును.

నార—(తనలో) ఇది యంతయు నింద్రునిచే విన్నదే కదా. [ప్రకాశముగా] రాజా! ఉరగకాంతను పెండ్లికూడ నాడితివా!

పురు—మహానుభావా!

ఆ. ముద్దులుంగరములు ♦ మురిపెంపుకౌఁగిళ్లు
మదులు మార్చుకొంటి ♦ మఱియు నేను
త్రాడుగట్టినట్టి ♦ యాలోటు లేకుండ
గొంతు తాళిపోసి ♦ యింటి పోయె.

నార—ఆ. కష్టసుఖము లెందు ♦ గాత్రధారికి నైజ
మగును వాని కింత ♦ యడల నేల?
కాలగతిని సుఖము ♦ కష్టంబు వచ్చును
ధాత్రిగతిని పగలు ♦ రాత్రివోలె.

అనేకచక్రవర్తులు ప్రపంచమం దష్టకష్టములం బడి తుదకు ఫలముగాంచి సంతసించి రనుసంగతి ప్రత్యక్షముగ నాటకములవలనం దెలియును. నీవు నట్లే సుఖపడవచ్చును. ఇంద్రునియొక్క యాజ్ఞ, త్రిలోకసంచారి యగుమునియొక్క సందేశము, చూచునది నీతిబోధక మగునాటకము, చూడకుండం దగునా! విధేయుండ నై వచ్చితి వని యింద్రుండు సంతసించినను హరినామస్మరణ పరాయణుండ నగు నేను సంతసించినను నీమనోరథసిద్ధి యగును. కావున వేగము లెమ్ము.

పురు—చిత్తము. మహానుభావా! ఇదుగో! వచ్చుచున్నాను. వయస్యా! ఇంద్రుని యాజ్ఞచే నారదమహర్షి వారివెంట నే నింద్రలోకమునకు నాటకాలోకన కుతూహలమున వెళ్లితినని నీవంతఃపురమునకుంపు దేవిగారితోం జెప్పుము.

విదూ—చిత్తము. (నిష్క్రమించుచున్నాడు.)

పురు—మహర్షి శేఖరా! కామగమనుల రగుతమతో నేనుగూడ నూర్ధ్వలోకమున కెట్లు రాంగలను?

నార—నీ కట్టిసందేహ మేల? నామాహాత్మ్యమువలన నిన్నాకాశగమనమునం దీసికొనిపోయెదను.

[పురుకుత్సనారదు లిద్దఱును పైకిం బోవుచున్నారు.]

పురు—అయ్యో! నాకాంతయు నిటులే యెగిరిపోయెనుగదా [అనియిద్దఱును నిష్క్రమించుచున్నారు.]

తృతీయాంకము సంపూర్ణము.

శ్రీ

నర్మదాపురుకుత్సీయము.

[చతుర్థాంకము.]

రంగము—ఇంద్రలోకము.

(ఇంద్రుఁడు, శచీదేవి, బృహస్పతి, సూర్యుఁడు, చంద్రుఁడు; ప్రవేశించుచున్నారు.)

ఇంద్రు—ఆచార్యోత్తమా! తాము సెలవిచ్చినప్రకారము సర్వమును సిద్ధపఱచుటకుత్తరు వొసఁగినాను. ఇఁక నవశిష్ట మేమియు లేదు. పురుకుత్సునిరాకకొఱకే నిరీక్షించుచుంటిని. అయినను సేవకా! నాటకసంఘాధ్యక్షుని నిటు పిలువుము.

సేవ—చిత్తము. (అనిపోవుచున్నాఁడు.)

ఇంద్రు—శచీ! నీతోఁ నాకుఁ గలిగినపంతమునకుఁగదా ఈనాటక మిప్పుడాడించి పురుకుత్సు నిప్పటికి పిలువఁబంపవలసి వచ్చెను! అయినను నీవే గెలుతు వేమో! నీపంతము గెలుచుటయే నాకును బరమసమ్మతము.

శచి—(నవ్వుచు) మీరు లోకత్రయాధిపతులు. మీయిష్టమునకు వ్యతిరేక మెన్నఁడైన జరుగునా!

ఇంద్రు—పద్మబాంధవా! ఈదినమునత్వదీయవంశమణి యగుపురుకుత్స నర్మదనర్తనవిభ్రమము నిఁక జూచి మిగుల సంతసించెదవుగాక! కువల

యబాంధవా! నాటకసందర్శన కుతూహలుఁడనై యుంటి
వికదా!

(ఇంతలో సేవకుఁడు చిత్రవర్ణునితో ప్రవేశించుచున్నాఁడు.)

ఇంద్రు—ఏమీ! చిత్రవర్ణా! నాటకసమాజమున కధ్యక్షుఁడవైన నీచే సర్వమును సిద్ధపఱుపఁబడినదా?

చిత్ర—చిత్తము. దేవరయాజ్ఞ యనుల్లంఘనీయము కదా.

ఇంద్రు—శైలూషు లందఱును, వారివారిగ్రంథభాగమును బాగుగఁ జదివి యభినయించువారేనా!

చిత్ర—మహాప్రభో! నాటకముయొక్క ప్రయోగానుకూల్యమునకు నాదే భారము.

ఇంద్రు—(రహస్యముగ) శచీ! త్రిపురసుందరీవేషము వేయుదానితో మిగుల జాగరూకతతో నుండు మని చెప్పితివా! తెలివితక్కువగ నభినయించినయెడల శిక్షింతు నని కూడఁ జెప్పితివా!

శచి—ముమ్మాటికిని జెప్పితిని.

ఇంద్రు—చిత్రవర్ణా! పురూరవుఁడు వచ్చు వేళ యైనది. కావున నాటక మారంభ మొనరింపవచ్చును. పోయి సూత్రధారుని పిలువుము.

చిత్ర—చిత్తము (అని నిష్క్రమించుచున్నాఁడు)

సూర్య—

గీ. అహహ! నారదమునివర్య ♦ నెఱమ ప్రకట-
తనుమహాతపదీధితుల్ ♦ దనరుచుండ
గాలుపురురవుఁ డురుశర ♦ త్కాల మేను
సన్నిధిని జెంది వెలిగెను ♦ సన్నుఁ బోలి.

బృహ—

గీ. ఉన్నతో దారకులభవుఁ ♦ డొక్క దేవుఁడో
దుష్కళంకి యగాని స ♦ న్మార్గ లగుమ

రందఱును నారికేళాగ ♦ మందు నేది
యో యొదవినట్టిదయ్యెపు కాయసీతి.

చంద్రు—(తనలో) దుష్కళంకి నని యీముసలిముని న న్నాక్షేపించుచున్నాఁడు. ప్రత్యుత్తరమున కిది సమయము గాదు.

ఇంద్రు—(తనలో) ఈమహానుభావునిహృదయఫలకమునం దీతారాపతి చేసినయక్రమము శిలాశాసన మైనదికదా. ఆదిత్యా! పురుకుత్సుఁడింక నెంతదూరమున నున్నాఁడో చూడుము.

శచి—దేవ మంతటయును కన్నులుగలమీరు చూడక యాతనినిచూడుమనెద రేమి?

ఇంద్రు—(తనలో) ఆహా! ఈమె నాపూర్వకృత్యమును దెప్పి పొడచుచున్నది!

సూర్యు—పురందరా! నారదపురుకుత్సు లిద్దఱును వచ్చిరి.

(నారదపురుకుత్సులు ప్రవేశించుచున్నారు.)

ఇంద్రు—(లేచి) మహర్షిచంద్రమా! పురందరుఁడు భక్తినమ్రుఁడై నమస్కరించుచున్నాఁడు.

నార—కళ్యాణమస్తు.

ఇంద్రు—వత్సా! పురుకుత్సా! ఈయాచార్యోత్తమునకు ముందుగ నమస్కరింపుము.

పురు—సురగురూత్తమా! నమస్కారము.

బృహ—ఇష్టార్థసిద్ధిరస్తు! పురుకుత్సా! (ఇంద్రశచీదేవులను జూపించి)

సీ. వసుధర్మాధిగతులైన ♦ వారి కివుపు
రకును సాష్టాంగ మొనరింపు ♦ రాజవర్య
రజతగిరిగతగిరిసుతా ♦ రాజశేఖ
రులకు మ్రొక్కెడునలకుమా ♦ రునివిధమున.

(పురుకుత్సుఁడు నమస్కరించుచున్నాఁడు.)

ఇంద్రు—పురుకుత్సా! ఇష్టార్థ సిద్ధిరస్తు! ఆచార్యోత్తమా! పార్వతీపరమేశ్వరులకుఁ గుమారునివలె నమస్కరించుమని వీనికాజ్ఞాపించితిరి.

గీ. వీనితండ్రి మాంధాతకు ♦ నేను తండ్రి
వంటివాఁడ నాతఁడు భూమిఁ ♦ బాయ నేన
తండ్రి నౌదును వీనికిఁ ♦ దాపసేంద్ర
మీరు పలికినమాటలు ♦ మిథ్యలగునె!

బృహ—పురుకుత్సా!

గీ. అమిత తేజః ప్రశస్తుండై ♦ నట్టియతఁడె
సూర్యభగవానుఁడౌ దల ♦ పోకు మొక్క
మతనికులమునఁబుట్టితి ♦ వయ్య! కీర్తి
పుసకులమున జయంతుఁడవు ♦ పుత్త్రకుండ.

పురు—ఓ ప్రభాకరా! భవదీయవంశజుఁడను పురుకుత్సుఁడను నమస్కరించుచున్నాఁడను.

సూర్య—(లేచి కౌఁగిలించుకొని) వత్సా! చిరాయురస్తు!

గీ. పెద్దవాఁడను వయసునఁ ♦ బెద్దవాఁడఁ
దేజమున నస్మదాభసం ♦ దీప్తి నిన్ను
నాకులంబునఁ గాంచి య ♦ నాకులతను
గంటినది స్వభావము కుల ♦ కర్తలకును.

నార—(తనలో) వయసునఁ బెద్దవాఁడ ననుచున్నాఁడు. ఆదిత్యులందఱును ద్వాదశులే కదా? దంతము లూడుటచే కాదు. ఊడగొట్టఁ బడుటచే కాఁబోలును పెద్దవాఁడ నని చెప్పుచున్నాఁడు.

గీ. పద్మబంధుఁడు కువలయ ♦ బాంధవుండు
చక్రవర్తియుఁ జేరసీ ♦ స్థలము వెలుఁగు
భవ్యతమలోచనత్రయ ♦ భరితమైన
మదనసాదనువదనబిం ♦ బంబుకరణి.

ఇంద్రు—పురుకుత్సా! నీవలెనే కువలయపరిపాలకుఁ డైనయాచంద్రున
కు నమస్కరింపుము.

పురు—(భయపడి వెనుకకుఁ బోవుచున్నాఁడు)

బృహ—(తనలో) భళీ! రాజా! చండాలునిఁ జూచి దూరమునకుఁ బో
లఁగినట్లు తొలఁగుచుంటివే!

పురు—(తనలో) ఓరాజా! నీవు విచిత్రచరిత్రుఁడవు.

గీ. సతియు పతియుఁ గూడినఁ జాల । సౌఖ్య మొసఁగి
విప్రలంభమునను నిచ్చి । పిచ్చి సేయు
వెలయు పరిరంభసౌఖ్యంబు । నిచ్చి విరహ
మునను వేధించు హిమధాము । నమస్కరించి.

గీ. వారెల్ల నిమఁ గాంచుమాత్రనే । మాటలోఁదనె
మన్మథోగ్రాస్త్రములఁ బూను । మనుట యోగులు
నేనునీదరి జేరితి । నిప్పుడు సింహ
గర్జనముఁ జేయునాస్త్రగ్రగు । సరసిఁగాంగ.

(ప్రకాశముగ) ఓకువలయబాంధవా! నమస్కారము.

చంద్రు—ఇష్టార్థసిద్ధిరస్తు!

ఇంద్రు—పురుకుత్సా! ఇటుఁ గూర్చుండుము.

పురు—చిత్తము (అని కూర్చున్నాఁడు)

ఇంద్రు—సేవకా! నాటక మారంభించువేళ దాఁటవచ్చినది. సూత్ర
ధారునిఁ బిలువుము. (అంతలో సూత్రధారుఁడు ప్రవేశించు
చున్నాఁడు.)

సూత్ర—మహేంద్రా! నమస్కారము. నాటక మారంభించుటకు దే
వరవారియనుజ్ఞ వేఁడుచుంటిని.

ఇంద్రు—అది యిదివఱకే యియ్యఁబడినది.

సూత్ర—చిత్తము. (నారదుఁడు తుమ్ముచున్నాఁడు)

ఇంద్రు—ఋషిసత్తమా! తాము తమ్మిమ్మికే. నాటకప్రయోగము బా గుగ యుండక పోవునేమో! లేక మనము నాటకమును సాంతము గ జూచుట సంభవించ దేమో!

సూత్ర—

ఉ. ఎవ్వఁడు నిర్గుణుం డగుచు ♦ హీనశుభోన్నతసద్గుణాఢ్యుఁడై
యెవ్వఁడు దృశ్యమూర్తి యగు ♦ సృష్టచరాచరవస్తువాసియై
యెవ్వఁడు భోక్తయై యుండఁగను ♦ నెవ్వ డురమ్మునఁ గాంతఁ గట్టి వా
డవ్విభుఁ డాశ్రితార్తిహరి ♦ హర్తయొసంగెడు మీకు మోక్షముల్

(నాంది యైన తర్వాత తెరవంకఁ జూచి)

నటీ! సింగారించుకొనుట పూర్తి యైనయెడల నిటు రమ్ము.

నటి—(ప్రవేశించి) ఆర్యా! నమస్కారము. మీయాజ్ఞను చేయుటకు సిద్ధముగ నున్నాను.

సూత్ర—మహేంద్రునిసన్నిధానమున నిప్పుడొక నాటకమును బ్రయో గించవలసి యున్నది. త్రిపురసుందరీప్రార్థన మందుల కావశ్యక ము గాన నొనర్చెదము.

నటి—, సూత్ర— } గీ. దుర్గసంరక్షితాశ్రిత ♦ వర్గవిఘ్న
నామసంకీర్తనవినష్ట ♦ నవవిలాస
చాకచక్యచలితభర్గ ♦ చరణసేవ
కుసుమవందనములనుగై ♦ కొనుముతల్లి.

(పాటముండగ తెరయెత్తిన నాలయములో నర్మద ప్రతిమవలె ప్రవేశించుచున్నది.)

పురు—(తనలో) ఏమిది! ఏమిది! ఏమిది! నాప్రాణవల్లభ యైననర్మదా యేమి! హా! నర్మదవలెనే కాన్పించుచున్నది. (లేచి తొట్రుపా టుతో) అయ్యయ్యో! నర్మదయే కాఁబోలును! ఆహా! ఇచట కెట్లు వచ్చెనో కదా! ఛీ! నర్మదగ కాదేమో!

గీ. మృత్యువాతను బడినట్టి ♦ యెగిరిపోవు
నర్మదను నేను తిరిగి గా ♦ నంగ గలనె?
అగ్నిదేవుఁడు గ్రహియించు ♦ నాహుతితతి
తిరిగి గ్రహియింపలేనట్టి ♦ తీరు గాఁగ.

సూత్ర—క. మాతా! శీతాద్రిసుతం
జాతా! స్ఫీతాంబకజల ♦ జాతా! పూత
ఖ్యాతసుగుణసంఘాతా!
నాతాపము దీర్పుము భృత ♦ నతజనజాతా!

పురు—(తనలో) ఆహాహా! నాబహిఃప్రాణ మైనయురగలోకనివాసినియే మో కదా.

గీ. ఎండిపోయినయీగాత్ర ♦ మెట్లు పులక
రించు? నర్మదయేగాని ♦ యెడల నిప్పు
డుష్ణతప్తభూభాగమం ♦ దొదవు నెట్టు
లతిశిశిరసాంద్ర మేఘోద ♦ యమునఁ గాక?.

ఛీ! పురుకుత్సా! భ్రమపడుచుంటివేమో! గర్జారవమునం గాని శిలీంధ్రములు మొలక లెత్తునా? అయినను ప్రకృతివిరుద్ధ మేమియు లే దనుకొనెదను.

గీ. తనకు నమ్మకమైనవై ♦ ద్యవరుఁ గాంచు
తోడనే రోగి కిసుమంత ♦ తొట్రుపాటు
తగ్గి కాసంతయారోగ్య ♦ దశయు వచ్చు
మందు వేయ వేదనువెట్టి ♦ మాట యేల?

కావున నిశ్చయముగ నీమె నర్మద యనుకొనెదను. ఈమె యెవ్వరని యెవరినైన నడిగినఁ గాని యీమె నాకాంతయే యని పలవరించినఁ గాని వీరందఱు నన్నుఁ జూచి నవ్వుదు రేమో? అయిన నొక రేమనుకొందురో యని సంకోచపడుట కవకాశ మీయఁద

గినయవస్థలో లేనైతిని. ఆహా! నాయవస్థ దినదినప్రవర్ధమాన మగుచున్ని పాతరోగియవస్థవలె నున్నది కదా.

గీ. ఈమె యెవ రన దోషమే? ♦ యింద్రు డనుగు
వాఁడ; క్షుధను ప్రాణంబులే ♦ పీడనున్న
పాంథుఁ డొకపండు గాంచి యా ♦ వనమువాని
దానివెల యెంత యనినచో ♦ దైన్య మగునె.

పండు నాకొసఁగు మనిన దైన్య మగు నటువలె ఈమె నాకు సుఖప్రదాయిని గనుక నా కిప్పింపు మని యింద్రు నడిగిన దైన్య మగునుగాని యీమె యెవ్వరని యడిగిన బాధ లే దనుకొనెదను.

ఇంద్రు—పురుకుత్సా! గాలిచే కొట్టుకొను కేతనమువలె నేల యట్లు సంభ్రమించుచుంటివి?

పురు—(చేతులు జోడించుకొని) అయ్యా! ఈత్రిపురసుందరీవేష మభినయించెడు వార లెవరో నే నడిగిన నన్ను మన్నింతురుగాక.

ఇంద్రు—(నవ్వుచు) సూత్రధారు నడుగవలసినమాట నన్నడుగు చుంటి వేమి?

పురు—దేవా! క్షమింపుము. సూత్రధారు నడుగవచ్చునా?

ఇంద్రు—ఎందులకు నీకంత తొందర! (అపవారించి) దేవీ! చూచితి వా! పురుకుత్సునివికారము.

నార—(తనలో) ఆహా! అంతతొందర యెందులకని సహస్రాక్షుఁ డాక్షేపించుచున్నాఁడా! రెండుయామముల రాత్రి యుండగనె వడి వడిగ పోయి మునికొంప దీసినప్పు డీశాంత మితని కెక్కడఁ బోయెనో!

పురు—ఓసూత్రధారా! నర్మదావేష మభినయించువా రెవరు? (అందఱునవ్వుచున్నారు.)

సూత్ర—రాజేంద్రా! ఇచట నర్మదావేషము లేదే!

పురు—(సూత్రధారుని చేతులఁ బట్టుకొని) నర్మదావేషము గాక యథార్థమైననర్మదయే కద!

సూత్ర—రాజా! మీయభిప్రాయము నాకు తెలియకున్నది.

పురు—(తనలో) ఒకలు తెలియక నాయభిప్రాయమే నే నెఱుగనప్పుడు నాయభిప్రాయము వీనికి తెలియకపోవుట వింత గాదు. (ప్రకాశముగా) అయ్యా! త్రిపురసుందరీవేష మభినయించువా రెవరు?

సూత్ర—అయ్యా! క్షమింపుము. అట్లు చెప్పుట సామాజికశాసనమునకు విరోధము. అయినను తాము రాజేంద్రు లాజ్ఞాపించితిరి కాన—

ఇంద్రు—ఏమీ! సూత్రధారా! విశ్వకర్మచే నిర్మింపఁబడిన బంగరు బొమ్మ కాదా?

సూత్ర—చిత్తము. ఆసంగతియే మనవి చేసికొనఁబోవు చున్నాను.

పురు—విశ్వకర్మచే నిర్మింపబడినబంగరుబొమ్మయా యిది! (తనలో) నాదియు బంగరుబొమ్మయే కదా. అయిన నది విశ్వకర్మచేగాక విశ్వకర్తచే నిర్మింపఁబడినది. ఓహో! విశ్వకర్మా! సృష్టికర్త సామర్థ్యముకంటె నీసామర్థ్యమే యెక్కువ గనున్నది.

గీ. అన్నివిధముల సారూప్య ♦ మందినట్టి
ఘటములను జేయఁజాలఁడా ♦ కంజభవుఁడు
నాతి నర్మదప్రతిబింబ ♦ మైౕ తనర్చు
ప్రతిమనిర్మించునీ కివే ♦ వందనములు.

అయ్యో! నర్మద యని యెంతగా భ్రమసితిని! చిట్టచివరకు బొమ్మను జూచి నర్మద యని సంతసింపవలసివచ్చెను. నిజమైననర్మదనుగాంచి సుఖించుమహాభాగ్యమునాకీజన్మమందు లేదుకదా.

గీ. బొమ్మ నీక్షించి నాముద్దు ♦ గుమ్మ యంచు
నెంచి చివరకు పండ్లిగి ♦ లించినాఁడ
నెండమావులనీ రంచు ♦ నెంచి యుఱికి
చతికిలంబడుదాహపీ ♦ డితునికరణి.

ఆహా! ఆప్రతిమ యెంత దివ్యదర్శన మిచ్చుచున్నది. సృష్టించిన విశ్వకర్మయైనను నిది ప్రతిమగాక యప్రతిమకళాకలితయైనకాంతయని భ్రమపడవలసిన ట్లున్నది.

బృహ—రాజేంద్రా! మఱచిపోయినవిద్యను తిరిగి యాకర్షించువాని వలెనంత యస్తిమితముగ నుంటివేమి?

చంద్రు—(తనలో) తరలిపోయినభార్యను తిఱిగి తెచ్చుకొన్న నీకంటె కట్టులేయుండును.

పురు—మఱచిపోలేదు. మరచిపోవుట కవకాశము లేదు. తిఱిగి తెచ్చుకొనుట కసలే లేదు.

ఇంద్రు—(నవ్వుచు) రాజా! ఏమైన కథ పాడుచుంటివా?

పురు—నేను కథ పాడుచుట లేను గాని, ఈప్రతిమ నాకన్నులను పాడుచుచున్నదని చెప్పిన మీ కందఱకు కథగ నుండునుకద. మహేంద్రా! ఇది యథార్థమైనప్రతిమయేనా?

ఇంద్రు—నీ వాలోచించుకొనరాదా? మాటలు గాని యభినయము గాని దేనియొక్కప్రయోగము నవసరము లేనిపాత్రను కనుపఱచుటకు ప్రతిమ చాలదా? యథార్థమగునా యని ఇన్నిమాటలడిగెద వేల?

పురు—మహేంద్రా! నే నింద్రజాలమునఁ బడియుంటినికదా. ఇఁక సిగ్గువిడిచి చెప్పెదను. ఉరగలోకమందు వరించి భూలోకంబున పరిరంభసౌఖ్య మొందుచుండఁగఁ గోలుపోయిననాకాంతాశిరోరత్న మగునన్మదయే యని నన్ను భ్రమింపఁజేయుచున్న యీ

బంగరుబొమ్మనుసమీపించికనులారఁజూచుటకుపెలవ్రసంగుఁడు.

ఇంద్రుఁడు—శచీ! అంగీకరింపవచ్చునా?

శచి—కానిమ్ము. (పురుకుత్సుఁడు తోట్రుపాటుతోఁ బ్రతిమను సమీపించుచున్నాఁడు.)

చంద్రుఁడు—రాజేంద్రా! చేతితో నంటకూడదు సుమా!

పురు—గీ. అమితదూరంబునం దుండి ♦ కుముదవల్లి
నీవు కరముల నంటి గి ♦ ల్గింత లిడఁగ
మంచిదయ్యెనే? బొమ్మనే ♦ గాంచి యంట
దోస మగునె? తప్పెఱుఁగుట ♦ దుర్లభంబు.

బృహ—(తనలో) భళి! రాజేంద్రా! అసిచుని త్రిపురారివలె శూలమునఁబొడిచితివి.

సూత్ర—ఓపురుకుత్సా! రాజేంద్రా! త్రిపురసుందరి నేనిచ్చట ప్రార్థించుచుండ మీరేలవచ్చితిరి.

పురు—ఓసూత్రధారా! నీ వెందులకు వచ్చితివి?

సూత్ర—దేవీకటాక్షము గోరి ప్రార్థింప వచ్చితిని.

పురు—నేనును దేవీకటాక్షముం గోరియే ప్రార్థింప వచ్చితిని.

సూత్ర—నాటకరంగస్థలమున కితరులు రాఁగూడదు. రాజేంద్రా! మానాటకమున కేల యభ్యంతరము కలిగించెదరు?

పురు—అభ్యంతర మేమియు లేదు. ఈత్రిపురసుందరి—కాదు.—ఈత్రిలోకసుందరిని ప్రార్థించుటకు వచ్చిననన్ను మీనాటకములోని మఱియొకవేషధారిగా భావించుము.

శచి—(నవ్వుచు) మహేంద్రా! కాంతలను స్వాధీనపఱుచుకొనుటకుఁ బురుషు లెన్నియసందర్భవేషముల నైన వేయుదురుసుమా!

ఇంద్రుఁడు—(తలపంకించి యున్నురనుచుఁదనలో) ఆహా! శచి యహల్యావృత్తాంతమునే తిరిగి యుద్ఘాటించుచున్నది.

గీ. పతులను శ్రేష్ఠుల కసూయ ♦ పడుచు నుడుకు
సతులనాలుకకొన తమ ♦ పతుల నంట
గట్టిమాట లాడఁగఁదగు ♦ నట్టియదను
కొఱకు వేచియుండును తేలు ♦ కొండివలెను.

బృహ—(తనలో)

గీ. శచిచురుకుమాటచే నొచ్చి ♦ జంభవైరి
కనులు కొలుకులఁ గెంపులు ♦ గ్రమ్మఁ గ్రాలు
ఖరకరోజ్జ్వలకిరణావి ♦ కాసమృదుల
తరుణ శోణసహస్రప ♦ త్రములకరణి.

ఇంద్రు—నాటక మారంభింపకుండఁగనే ప్రయత్నమునకు విఘ్నము కలిగినది. కావున సూత్రధారా! మీరు పొండు.

సూత్ర——చిత్తము.

పురు—అయ్యో! నన్ను. నన్ను. ఈబంగరుబొమ్మకూడనీనాటకపాత్రలలో నొకటి గనుక దీనిని వారుతీసికొనిపోవుదురేమో! కటాక్షింపుము.

ఇంద్రు—అది యిక్కడనే యుండును. మీరు పొండు. (సూత్రధారుఁడు మొదలగువారు పోవుచున్నారు.)

పురు—గీ. పరమసంతోష మొసఁగిన ♦ పడఁతిఁ బాసి
పడఁతిరూపంబుఁ గని గుండె ♦ బాదుకొంటి
ఖ్యాతబిరుదాళి నొసఁగిన ♦ కత్తి బోవ
నొరను గని యేడ్చురణశూర ♦ వరునికరణి.

ఆహా! ఎంతనిర్భాగ్యుఁడను! అపూర్వసౌందర్యవతి యగుకాంతాశిరోమణిని బాసి వలవల నేడువవలసి వచ్చెను. ఛీ! ఇఁక బతుకేల? బ్రతికియుండి యేమియనుభవింపఁగలను?

గీ. కాంత నను వీడిపోయిన ♦ కారణమున
మొదలిశక్తులు సర్వంబు ♦ నుడిగిపోయె

దారువున నున్నజ్వాలిక ♦ తరలి పోవ
వట్టిమసిక ట్టె మిగిలిన ♦ భాతి గాఁగ.

ఇంద్రు—[తనలో]

గీ. ప్రాణమునకంటె నెక్కువౌ ♦ పడఁతిఁ బాసి
భామరూపంబుఁ గనియెద్బు ♦ వాఁడతండు
గౌతమునినాతిదైనయూ ♦ రాతిబొమ్మ
నేనుచూచిన మాత్రియింత ♦ యేడ్చు నేమొ?

పురు—ఓహో! ప్రియసఖీ! నర్మదా! అయ్యో! యథార్థమైన నర్మదకు నేను దూర మైతినిగదా. బొమ్మతో నేడువవలసి వచ్చెను. ఎంతప్రారబ్ధము! ఏమీ! ప్రారబ్ధమేమున్నది? ఈప్రతిమను జూచుటయైన కొంత యదృష్టమే యనుకొనెదను.

గీ. కాంతబాసినవలవంత ♦ గ్రమ్మచిత్త
మందు ప్రతిమావిలోకనా ♦ నంద మొదవి
సుఖముదుఃఖంబునేకమై ♦ సొబగుఁగాంచె
నెండయును వాన యేకమై ♦ యెసఁగునట్లు.

ఇంద్రు—సుఖదుఃఖములయొక్క యైక కాలికసమావేశము పురుకుత్సుని యం దెంతవింతగ శోభించుచున్నది.

గీ. కనులు వర్షించుఁ మోము వి ♦ కాసమొందు;
నొడలు స్తంభించు!. గాత్రమం ♦ దొదవు చెమట;
యశ్రుగతనీరవాహిని ♦ యైనయంత్రి
జనితరత్న ప్రతిమకట్లు ♦ సముచితముగ.

పురు—మహేంద్రా! జీవనవంతుండనైన నన్ను బొమ్మగఁ జెప్పుచుంటివి. నాజీవనమునకు జీవనమైననర్మదనుగూడనీవేబొమ్మగఁ జేసితివా?

గీ. అంత కింతయ్యె నసుచు దై ♦ న్యంబు కొంత,
దుఃఖశాంతికినేదిఁయో ♦ దొరకె నంచు

ధైర్య మొక కొంత, గ్రమ్మగాఁ ♦ దనరుఁజిత్త
మర్ధసంగ్రస్తచంద్రగ్ర ♦ హణముభంగి.

బృహ—(తనలో) ఆమూర్ఖునే తిరిగి తలఁచుచుంటివా!

పురు—గీ. ప్రతిమ నంటుకోరిక ముందు ♦ వంక, కడలు
వెనుకకును, లాగ మది నడు ♦ మను గలంగ
తూళ్ళయూస ముందునకును ♦ గాళ్ళనాచు
వెనుక లాగ గ్రుక్కెడుహంస ♦ విధముగాఁగ.

ఆహా! పరమేశ్వరుఁడా? ఎంతయిక్కట్టు నొందింపఁజేసితివి! ఈ యినను నిన్నన నేల?

ఆ. భయము, సిగ్గు, నెనరు, ♦ బలుశంక, సంభ్రమం
బాశ, సంతసంబు ♦ లన్ని కలసి
చిత్రగతిని గ్రమ్మె ♦ చింతాబ్ధిమహా మది
జలదగతసురేంద్ర ♦ చాపమట్లు.

ఆహా! నర్మదా! త్రిలోకసుందరీ! ఎచ్చటికిఁ బోయితివి? నిన్ను విడిచినేను బ్రతుకఁగలనా?

గీ. పడఁతిపై నిరాశ ♦ ప్రాణాళిఁబై కెద్వ
ప్రతిమఁ జూచుకోర్కె ♦ వాని క్రింద
వైపులాగ నడుమ ♦ పరగ స్తంభించె చి
దంబరేశ్వరునివి ♦ ధంబుగాఁగ.

సూర్య—(తనలో)

గీ. పడఁతి యెదుర నున్న ♦ ప్రతిమగా భ్రమపడి
యింత కొట్టుకొనుచు ♦ నేడ్చు నితఁడు
సుఖము చిక్కు నేమి? ♦ సుఖమంచు నెఱుఁగక
బ్రమయునరునిపా ట్ల ♦ పార మగును.

ఇంద్రుడు—పురుకుత్సా! అనవసరముగ నాటకమునకు విఘ్న మొనరింపుటయే గాక నీవంతచే మాకుఁగూడ సంతాపము కలుగఁజేయుచుంటివి. ఇటు రమ్ము చాలు. ఆహా! విచిత్రచరిత్రుఁడవు!

పురు—మహేంద్రా! క్షమింపుము నేనువిచిత్రచరిత్రుఁడ.

ఉ. ఎట్టులొ స్వర్గలోకమున ♦ కేగి వెలందుక నట్లొ చూచి నే
నెట్టులొ ధాత్రిఁ జేరి మఱి ♦ యెట్టులొ దానిని గౌఁగిలింపఁ దా
నెట్టులొ పోయె నచ్చటికొ ♦ యెట్టుల బొమ్మను చూడనయ్యెనో
యెట్టులు ముందు కాఁగలదొ ♦ యిన్నిటికంటె విచిత్ర మేమగున్!

(పురుకుత్సుఁడు ప్రతిమయెదుట రెండుమూఁడుసార్లు నటునిటు తిరుగుచున్నాఁడు)

ఆహా! ఏమిది!

ఆ. ఎదుర నున్ననైన ♦ నిటుప్రక్క, నటుప్రక్క-
నున్న నన్నె జూచు ♦ చున్నయట్లు
కానుపించకుంట ♦ నే నిది ప్రతిమ గా
దంచు నెంచెదను య ♦ థార్థముగను.

(కొంచెము సమీపించి)

ఆ. ఆముఖంబునుండి ♦ యంభోజవాసన
వచ్చుచుంట నద్ది ♦ ప్రతిమ గాదు
చేతఁ జేయఁబడిన ♦ చూతఫలంబున
కెటులు సౌరభంబు ♦ ఘటనపడును!

ఇంద్రుడు—(తనలో) ఆహా! ఇతఁడు ప్రతిమ కాదని నిశ్చయించుకొనుచున్నాఁడుకదా (ప్రకాశముగా) పురుకుత్సా! వెనుక వదలినభ్రమను తిరిగి గ్రహించుచుంటివా? శిరోజములందలికమలముల యొక్కగంధమును ఆస్యాంభోజగంధ మని భ్రమపడుచుంటివా?

పురు—చింతచే మతిపోయినవాఁడ నైనను నేను భ్రమపడుట లేదను కొనెదను.

గీ. ఊష్పతావియె కాకున్న ♦ నువిదచనుల
నడిమిపైఁట నూఁగించలింపఁ ♦ బనుట యెటులు
ప్రసవమంజరులను గప్పి ♦ పండుటాకు
చిఱుతగాలిని గదలిన ♦ చెన్ను వీరుఱు.

శచి—పురుకుత్సా! ఎంత వెట్టివాఁడవు. జాఝామారుతనుచలె నెను పసిఁపు మాటలాడు మెనచఁగా—

పురు—అయ్యో! భ్రమపడితిని క్షమింపుము. (ఆలోచించి) అయ్యో! ప్రతిమగాదు.

గీ. తొంగలించె మెఱ రెప్పల ♦ తుదలయందు
బాష్పకణములు నిలిచెను ♦ ప్రతిమ గాదు
మించుబతావుం రేకుల ♦ మీఁదఁ దేనె
మంచుకణములు భాసించు ♦ మాడ్కిఁగాఁగ.

ఇంద్రు—పురుకుత్సా! ఎంత వెట్టివాఁడవు. దానికనులు ప్రశస్తమైనమణులచే నిర్మింపఁబడినవి. అమూల్యమణులు నీయుగ్రమ్ముట సహజమేగదా! అదిగాక చంద్రుఁడు సమీపమం దుండుటచే చంద్రకాంతమణిచే చేయఁబడినశిల్లద్రవము స్రవించు చున్నది. చంద్రా! యీరాజచంద్రుని భ్రమకు నీవు కారణ మైతివి గనుక నీవీపాటికి నీలోకమునకేగి సుఖింపుము.

చంద్ర—(నవ్వుచు) చిత్తము (అనినిష్క్రమించుచున్నాఁడు.)

బృహ—(తనలో) ఇక్కడిపీడ వదలినది (ప్రకాశముగా) మహేంద్రా! నేనును పోయెదను. సెలవిమ్ము.

ఇంద్రు—అచార్యోత్తమా! నమస్కారము.

బృహ—కళ్యాణమస్తు (అని నిష్క్రమించుచున్నాఁడు.)

సూర్య్య—నాటకమునకు విఘాతము తటస్థమైనది. నేనును బోయెదను.

ఇంద్రు—శ్రమయిచ్చినందులకు మన్నింపుము.

సూర్య్య—(పోవుచున్నాఁడు)

పురు—ఓహో! చిత్రమా!

ఆ ప్రతిమయంచు నిపుడు । పడఁతియం చప్పుడు
భ్రమకు సత్యమునకుఁ । బరగనపుడు
గొట్టుకొంచు బాధ । బెట్టింపు డయ్యయో!
పుంసకిలాపబంతిఁ । బోలుచుండి.

ప్రతిమ యగునో కాదో యనుసంశయమును బాపుకొనుటకు
ను సుఖపడుటకును నా కొకయుపాయము దోఁచుచున్నది.

గీ. దానిచరణాంబుజాబుల । పైని శిరము
భగ్నమని కొట్టుకొన్నచోఁ । బ్రతిమయైన
తల పగులును బాధలు దీరు । నలి సుఖింతుఁ
బ్రతిమ గాకున్న సుఖము చె । ప్పఁగ వశమె?

(కిరీటము దీసి చేతఁ బట్టుకొని) ఆహా! నర్మదా!

గీ. రతినిగలిగినబడలిక । ప్రాలి నీదు
చనులఁ దలఁగ్రుచ్చి నిద్రించి । సౌఖ్య మొందఁ
దగిననేను నీప్రతిమపా । దములు నాదు
తలనుగలరక్తమున నయ్యో! । తడుపవలసె.

హర హరా! (అని తల గొట్టుకొన యత్నించుచున్నాఁడు.)

ఇంద్రు—(రాజుచేతినిబట్టుకొని) నారదమునీంద్రా! తాము నాయంద
నుగ్రహించియీతనిని వెంటనే భూలోకమునకు తీసుకొనిపొమ్ము.

(అప్పుడు నారదుఁడు రాజుచేతిని బట్టుకొని తీసుకొనిపోవుచున్నాఁడు.)

పురు—అయ్యో! మునీశ్వరా! ప్రతిమ నింకొకసారి చూడనిమ్ము. శి
వశివా! శివ శివా! (అని క్రిందికి పోవుచున్నాఁడు) (అప్పుడుత

ర్మదగుండెలు కొట్టుకొనుచు దేవళములోనుంచి యువతలకు వచ్చి యింద్రునిపాదములమీఁదఁ బడుచున్నది)

నర్మ — అయ్యో! నాకాంతునితో నన్నుఁగూడ భూలోకమునకుఁ బంపలేకపోయితివా? పంపుదువని కొండంతయాశ పెట్టుకొంటిని. నాకిఁక నాతనితో సమావేశము స్థిరముగఁ గలుగునుగదా, యను నైశ్చ్యముచేత నింతకష్టమునకు నోర్చితిని. నాకాంతుఁడు నామెడుటనుంతబాధ పడెనో అంతకు రెండురెట్లుబాధ నేనును లోపలఁ బొందితిని. నీవు నన్ను శిక్షింతు వను భయముచేతను, ఇఁక నాపురుషస్థ తెలుఁగలవనునమ్మకము లేను నంతబాధయు నోర్చితిని. నాకష్ట మంతయు వృథ యయ్యెను. ఉరగలోకమున నే నుండ నక్కడ వానితో నొకసారి యెడబాటు నొందితిని. భూలోకమున నాతని కౌఁగిలించుటకు యత్నింప నక్కడ రెండవసారి యెడబాటు నొందితిని. ఇదిమూఁడవసారి. మీసన్నిధిని నాకే విపత్తు రావలసినదికాదు. ఒడలు మండుచున్నది. నోటివెంట మాట రాకున్నది అయ్యో! తల్లీ! నీ వైన నీభర్తతోఁ జెప్పుము. అంతఃపురవాసవు నీకు తెలియని దేదియు లేదు. నీవైన నన్ను కటాక్షింపుము. ఓతల్లీ! ఓతండ్రీ! నాకు పురుకుత్సునిదర్శనము కలుగఁజేసెదరా! నన్ను ప్రాణత్యాగము చేయు మనెదరా! అయ్యో! నాథా! పురుకుత్సా! మందభాగ్య నైననాకా ఆను నీకెంతసుఖము తప్పించెను! (అని యేడ్చుచున్నది.)

ఇంద్రుడు — నర్మదా! ఆశ్చర్యపడకు. నీకు పురుకుత్సునియెడలఁ గల ప్రేమ యెంతయో యిదివఱకెఱుఁగుదుము గాని పురుకుత్సునికినీయందుగల ప్రేమ యెంతయో మాకు తెలియకపోవుటచే నీ చిత్రచరిత్రను నడిపించవలసివచ్చినది. నీ వదృష్టవంతురాలవు. తగుసమయ మాలోచించినిన్ను భూలోకమునకు పంపెదను. వి

చాపపడవలదు. యథార్థముగ నీవు సుఖింపఁగలవు. ప్రొద్దు పోయినది. ప్రయాసపడితివి. లోనికి పోదము.

శచి—నర్మదా! జయమగుఁగాక. నీమనోరథము నెఱవేఱును.

నర్మ—నేను నిశ్చయముగ స్వప్నమున సుఖపడితినా!

(ఇంద్రశచులు) అదృశ్యమగుదురు.

నర్మ—నాకు సెలవు దయచేయుఁడు.

ఇంద్రు—వెళ్ళుము. (నర్మద నిష్క్రమించుచున్నది)

ఇంద్రు—శచి! పురుకుత్సుప్రేమ యెట్టిదో కనిపెట్టితివా! నర్మదయొక్క ప్రేమ యెక్కుడని నాతో పంతము వైచితివి కదా. ఇప్పుడు సంతుష్టిపడితివా!

శచి—పురుకుత్సునిమాటలను విని యతని ప్రేమయే యెక్కుడని మీరు భ్రమపడితిరా! చాలు. హృదయాంతరమైన ప్రేమ యెప్పుడును మాటలచే వెల్లడింపఁబడదని మీరెఱుఁగరా!

ఇంద్రు—కావున నీవ గెలిచితివా? అందులకు నాకును సమ్మతమే దేవీ! మిక్కిలి ప్రొద్దు పోయినది. ఇఁక పోయి శయనింతము. (శచిని కౌఁగిలించుకొని.)

గీ. నీదుసౌందర్యవిభవంబు ♦ నిశ్చలముగఁ
గాంచఁ గనులు సహస్రంబు ♦ గలిగినటులు
గాఢపరిరంభసౌఖ్యంబు ♦ గాంచుటకును
బాహువులుగూడ వేయిగా ♦ వలసె నాకు.

శచి—అది యెంతపని మీరు తలఁచుకొనినయెడల మఱియొకయేమిని యైనను కల్పింపఁగలరు,

[అని యిద్దఱును నిష్క్రమించుచున్నారు.]

చతుర్థాంకము సంపూర్ణము.

శ్రీ

నర్మదాపురుకుత్సీయము.

పంచమాంకము

రంగము—పురుకుత్సుని రాజమందిరము.

(ముందు విదూషకుడును, వెనుక కళ్యాణియు, ప్రవేశించుచున్నారు.)

విదూ—అంతకంటె నే నెఱుఁగను. ఎఱిగినను చెప్పఁదలఁచుకోలేదు. ఎవరికిఁ జెప్పినను సకుమహాత్రులకు చెప్పఁదలఁచుకోలేదు. నీకు చెప్పినను, నీవు మహారాణిగారితోఁగూడను చెప్పఁగూడదు. ఎవరితోఁ జెప్పినను, నీవు చెప్పితివని మాత్ర మెవరికిని దెలియఁగూడదు. అట్లు చెప్పినను రాజుగారితో మాత్రము చెప్పఁగూడదు. రాజుగారితో చెప్పినను ఇప్పు డాయనకుఁ గలిగిన తాపజ్వరము నివర్తించిన పిమ్మట చెప్పవచ్చును. అప్పటికైనను దేవిగారి సన్నిధిని చెప్పఁగూడదు, ఇఁక నేను పోయెదను. (అని పోవుచుండఁగా.)

కళ్యా—[వెనుకఁబోవుచు] అయ్యా! పోవద్దు.

విదూ—ఛీ! అవతలకు పొమ్ము. కలకంఠమును కాకి వెంబడించినట్లు నీవు నన్ను విడువకున్నావేమి!

కళ్యా—అయ్యా! మీకంఠధ్వనిని సంపూర్ణముగా వినుటకే కూడ వచ్చుచుంటిని.

విదూ—హాహా! (అని నవ్వుచు) కఱ్ఱదెబ్బ వినుటకు కాదుగదా.

కళ్యా—అయ్యో! తాము పూజ్యులు ఆఁడుదానిని కొట్టెదరా (అని కఱ్ఱనుపట్టుకొనుచున్నది)

విదూ—కఱ్ఱను వదలుము.

కళ్యా—వదలెదనుగాని కూర్చుండుము.

విదూ—సరే (అని యిద్దఱును కూర్చున్నారు.)

కళ్యా—అయ్యో! మనరాజుగారి కేతాదృశ దుఃఖము గలిగినదో.

విదూ—వైద్యులు బాగుపఱచుటకు—జాతక భాగములను వైద్యులయొక్క హస్తభాగ్యానుసారముగ కుదురుదురు, గొప్పవారి రోగములకును పరమమిత్రత యని యెఱుంగవా!

కళ్యా—అలాగున కాదు. ఎటువంటివైద్యుఁడు వచ్చినను వారియొద్ద నౌషధముపుచ్చుకొనుట లేదు. సరేకదా, యత్నమైన నియ్యక నిరాకరించుచున్నాఁడు. యీవ్యాధికిన దృష్టమున్నట్లు చేయునంతటినిస్పృహకు కారణ మేమైయుండును?

విదూ—తుపాను రాబోవుటకుముందు సముద్రము నిశ్చలముగ నుండు ననుసంగతి నీ వెఱుంగవా!

కళ్యా—విప్రవర్యా! అయిన నేమి?

విదూ—అఖండమైనసంతోషము రాఁబోవుటకు ముందు కొన్నికొన్ని ప్రకృతులకు నత్యంతమైననిరాశ కలుగును.

కళ్యా—విప్రవర్యా! ఈమహారాజునకు మనోవ్యాధియేనా?

విదూ—కళ్యాణి! నీవు జెట్టిపోతు నెప్పుడైనఁ జూచితివా?

కళ్యా—జెట్టిపో తనగా నాఁడుదానిని చూచినప్పటికి నీవలె పాఱిపోవు స్వభావము కలదేకదా.

విదూ—అదే కాదు దగ్గఱకు వచ్చినయెడల నిట్టుతోఁకతోఁ గొట్టు స్వభావముకలది కూడను. [అని కఱ్ఱ యెత్తుచున్నాఁడు.]

కళ్యా—అయ్యా! క్షమింపుము. జెట్టిపోతుప్రశంస నెందులకు చేసితిరో చెప్పెదరా!

విదూ—రాజుగారివ్యాధి యట్టిస్థితిగనె యున్నది.

కళ్యా—ఏగాలు!

విదూ—జెట్టిపోతునందు తాచుపాములక్షణములు కొన్నియు ఇతర జాతిపాములక్షణములు కొన్నియు కలసి యుండునుగదా.

కళ్యా—అఘాడసంతోష మానస్సు స్థైనది గనుక నింతచింత కలిగినదని తాము సెలవిచ్చితిరే! అది యేదై యుండును?

విదూ—భోజనవేళ మైనప్పుడు కడుపు మండుచుండదా? ఇఁక నేను పోవలెను (అని పోఁబోవుచున్నాఁడు)

కళ్యా—నేనువిడువను వదలను. (అని చేతులు గట్టిగఁబట్టుకొనుచున్నది)

విదూ—ఓసీ! ఓసీ! ఈ పెనుఘాతమునుండి నన్ను కాపాడుము. (అప్పుడు సుమతి ప్రవేశించుచున్నది!)

సుమతి—ఏమి! బ్రాహ్మణోత్తమా! ఆఁడుదానిచేతిలో గిజగిజకొట్టుకొనుచున్నారు.

విదూ—మారాజుగారివంటివాఁడే గిజగిజ కొట్టుకొని వ్యాధిగ్రస్తుఁడు కాఁగా ఇఁక నామాటెంత?

సుమ—(తత్తరముతో అపవారించి) కళ్యాణీ! రహస్య మేమైన వెల్లడించినాఁడా?

కళ్యా—నర్మద, మణియుంగరము. ఈరెండుమాటలు తప్పమఱేమియుఁ జెప్పలేదు. చిట్టితట్టను ముందు బెట్టి మలపగేదెను పాలుపితు కువిధమున తినుట కేమైన నీతనిముందుఁ బడవైచినయెడల నీర హాస్యము మనము గ్రహింపవచ్చు ననుకొనెదను. నేను పోయి ఫలములను తెచ్చెదను. (అని పోవుచున్నది.)

సుమ—[తనలో] నేను మాటలాడించి చూచెదను. [ప్రకాశముగా] విప్రశేఖరా! నీవు కాశి కెప్పుడైన పోయితివా?

విదూ—మామామగారు కాలముచేసినప్పుడు.

సుమ—చాలుచాలు. అంతటితో నూఱకుండుము. ఆకాశగంగ యెచ్చ ట పుట్టి యెచ్చటకు వచ్చి యెక్కడకు పోయెనో యెఱుఁగు దువా?

కళ్యా—[ప్రవేశించి] అయ్యా! ఈఫలములను తీసుకొండు.

విదూ—ఆహా! [అనినవ్వుచు] కళ్యాణీ! నామనస్సునంటి ఫలములనే యిచ్చితివి. [సుమనోవాని వంకఁ జూచుచు] అమ్మా! ఆకాశగంగ స్వర్గలోకమందు పుట్టి, రాజశేఖరునిచే తలపై పెట్టుకొనఁబడి, యంతట భూలోకమునకుఁ వచ్చి, తరువాత పాతాళలోకమునకు బోయెను.

సుమ—నర్మదయో?

విదూ—[తలవంచుకొని పరధ్యానముగా] ఉరగలోకమున బుట్టి, భూలోకమునకు వచ్చి మనరాజశేఖరునిచే కౌఁగిలించుకొనఁబడి, తరువాత రాక్షసునిచే స్వర్గలోకమున కెత్తుకొని పోఁబడెను.

(అనిచెప్పి వ్రేలు కరచుకొనుచున్నాఁడు.)

సుమ—(అపవారించి) కళ్యాణీ! ఇతఁడు చెప్పినమాటలు అసందర్భములుగ నున్నను నితరవైఖరి చూడఁగ యథార్థ మని తోఁచుచున్నది.

విదూ—(తనలో) అయ్యో. కోపమున మగవిప్రులను నులుమబోయిన పీరపతిప్రతచంద్రనున్నపిల్ల డబాలున క్రింద పడినట్లు ఆకలిచే నీఫలముల నులుచుదృష్టి నుండగ నీరహాస్యము బయలైనది. ఇఁక నిక్కడ నుండఁగూడదు. (ప్రకాశముగా) అమ్మా! నేను రాజుగారియొద్దకుఁ బోవలెను, సెలవిమ్ము.

సుమ—రాజుగారిపుడే పథ్యము పుచ్చుకొన్నారు.

కళ్యా—అమ్మా! భోజనముకూడ నైనది. నేను చూచి వచ్చినాను.

సుమ—నీవు పోయి యామునను జాగ్రత్తగ పట్టుకొని తీసుకొనిరమ్మా.

కళ్యా—చిత్తము (అని పోవుచున్నది.)

సుమ—విప్రవర్యా! తనయిష్టమున్న కాంతతో తా ననుభవింపక ననవసరముగ నీమనఃఖేదమును నీదేహవ్యాధియు రాజుగారెందులకు పెట్టుకోవలెను.

విదూ—అమ్మా! ఇంక దాపరికమెందులకు! ఆతనిలో నింతమాత్రము ను లేదు. ఆకాంత యీభూలోకములోనే లేదు. మఱి యెచ్చట గూడనున్నట్లు లేదు. ఆమాదిరి ప్రతిమమాత్ర మొక్క టింద్రుని కచ్చేరిలో నున్న దని రాజుగారు నాతో నీమధ్యనే చెప్పినారు. ఆప్రతిమను చూచుకొనికయే ప్రాణసంరక్షణమందు విరక్తిని గలిగించుచున్నది. రాజుగారు కళ్యాణి నానుకొని వచ్చుచున్నారు. ఆహా! ఏనుఁగుమొత్తుబడినదిగదా!

(రాజును కళ్యాణియు ప్రవేశించుచున్నారు.)

సుమ—నాథా! నమస్కారము. మీకు భోజన మేమైన హితవుగ నున్నదా!

పురు—దేవి

గీ. దుష్టజనునకు నీతి వా ♦ గ్ధోరణివలె
కఠినమానసున కనూన ♦ గానమువలె
విరసజనునకు కవితాని ♦ వేదనంబు
బోలె జ్వరితున కగుఁగాదె ♦ భోజనంబు.

విదూ—అమ్మా! పరస్త్రీని వలచి దానికొఱకుఁ దపించువానికి భార్య యొక్కమందలింపుమాటలవలెనే తాపజ్వరపీడితుఁడైన యీమహారాజునకు భోజన మహితముగనె యుండునుకదా.

సుమ—నాథా! మనకిద్దఱకొక శరీరమే కద.

పురు—సందేహ మేమి?

విదూ—అమ్మా! మీకిద్దఱకు నొకశరీరమే కావున నాయనకు జ్వరము వచ్చుచున్నది. కనుక మీరు లంఘనములను చేయుడు.

సుమ—ఒకదేహమైనయెడల మనస్సొక్కటిగనుండవలసినదే కదా.

విదూ—అందులకు సందేహ మేమి?

పురు—దేవీ! నన్ననుమానించుచుంటి వేమి? మన సొకటియగుటచేత నీదేహములు రెండైన నొక్కటిగనే యనిపించుకొనుచున్నది.

గీ. జంటపూవుల నొకకాడ ♦ యంటఁ జేయు
గుత్తి యొక్కటి యనిపించు ♦ కొనును, పేట
లొనర రెండైనను కొలికి ♦ నొకట గాన
నొక్కముత్యాలహారమై ♦ యొప్పఁగాదె?

విదూ—దేవీ, మహారాజుగారి ప్రేమయుంగరమును జూడుము! బంగారమును మణియును కలసియున్నను నుంగర మొక్కటి యని యనిపించు కొనుట లేదా! (ప్రేమ గిలుకుకొనుచున్నారు.)

పురు—(తత్తరముతో నుంగరమును దీసి దాచుకొని) ఛీ! బ్రాహ్మణుఁడా! అనవసరమైనమాటలు నీ కేల? దేవి! దేవి! అతనితో నేమి?

కళ్యా—(అపవారించి) నర్మద యిచ్చినది యీయుంగరము దేమైయుండును.

సుమ—(అపవారించి) ఇంకను సందేహ మేమి!

పురు—(తనలో) ఓహో! నర్మదా!

గీ. ఇట్టె వచ్చితి వట్టెపో ♦ యితివి గాని
సతత మిది నాకు కోత నా ♦ సతికి కోత
ఆటకాఁడైన పతిదేవు ♦ లాట చూచి
కోటి యీర్ష్యచే కన్నులఁ ♦ బొంచుకొనును.

విదూ—(తనలో) బాలవ్యాధి మెరపువలె వచ్చి పోయినను కాల్చుట వలనఁగల్గుమచ్చలు చెహామాదు శాశ్వతముగ నిల్చినట్టులీమహారాజునకు—

సుమ—(ఆకర్ణించి) విప్రవర్యా! నాకాంతునిట్లేల నూఁడవలసినయాతనయుఁగ్రహము గనుపడుటలే దేమి? అది సర్మద కీమహానుభావుఁడే స్పృహా?

విదూ—చెప్పు కమలప్రసూతమాత్రమునకే నేనేపసపట్లు ఝల్లున క్రింద కుప్పలుపెట్టు నేనహాత్రము మీఁదు కదిపినను పట్టులేనినామనస్సు ఏ విరహస్యములన్నియు జారిపోవునుగాన—

పురు—(కోపముతో) ఛీ! మూర్ఖా! రహస్యము లని ప్రేలుచుంటివి. రహస్య మేమున్నది?

సుమ—నాథా! రహస్య మేమియును లేదుకదా! రహస్య మేమో యని యాలోచించుచుంటిని సుమా! (రాజునొద్ద నున్నయుంగరము బహిర్భాగ రముగ దీపించుచున్నది)

పురు—(తనలో)

గీ. నాఁగుఁగ భామినీవాలంభ ♦ నాతి కిపుడు
బయలుపడియెనిపర్వ్యాప ♦ ప్రకటమగుచు
నామతప్పిక నొప్పఁకో ♦ నంగవలెను
దొంగిలిససొత్తుతోఁ జిక్కు ♦ దొంగవలెను.

సుమ—నాథా! ఎంతప్రశస్తమైనమణిని సంపాదించితివి!

పురు—(తనలో) నూనుకొని త్రాగుటకుఁదప్ప నాకిఁక దానిచేఁ బ్రయోజన మేమున్నది? అహో! చిత్తమా! ఎన్నిబాధలకు లోనైతివి!

గీ. నక్మదాక్షోభ మొకవైపు, ♦ నాతి దూరు
నేమొ? యనుచింత యొకవైపు, ♦ సీఘ్వరార్తి

నర్మదాపురుకుత్సీయము.

యొక్కదిశ, నుండ నుడికెద ♦ వృష్ణకాల
మందు త్రేతాగ్నిమధ్యస్థ ♦ యాజివలెను.

విదూ—(అపవారించి) పడవ నడిపించువాని కీత రాకున్న ప్రయోజన మేమి! కావున నీ విప్పు డవశ్యము బొంకవలెను.

పురు—(అపవారించి) ఏమని?

విదూ—(అపవారించి) ఇంద్రుఁ డీమణి నీకిచ్చె నని!

సుమ—నాథా! ఈమణియే యింతసుందరముగ నున్నది. ఈమణి నీకిచ్చినయామె యెంతసుందరముగ నుండునో?

విదూ—వరాహమింతకంటె మంచిమణుల నిచ్చును.

పురు—(అపవారించి) ఇంద్రుఁ డీమణిని నా కిచ్చె నని బొంకు మంటివా! నేనింద్రలోకమునకుఁ బోకమునుపే నర్మద నీకిచ్చినమణి యుంగర మిచ్చెదవేమో సుమా! అని కళ్యాణి వినునట్లు నీవు నాకు చేసినహితబోధనచేతకదా ఇంత ములిగినది. అయినను,

గీ. ఎప్పుడైనను నర్మద ♦ నేను గెలయు
నాశ నాకున్న బొంకంగ ♦ నగును; జీవి
తాశయే లేనిప్రబలరో ♦ గార్తునకును
మందుమాకులచేఁ బని ♦ యెందుఁగలుగు?

సుమ—నాథా. ఈయుంగరమును స్పృశింప నే నర్హురాలను కాను. నీవే తీసికొనుము. (ఇచ్చుచు) నే నొకమాట చెప్పుచున్నాను వినుము. తాము స్వతంత్రులు. తమ కెవ్వారిపైనైన మక్కువ యున్నచో నాకాంతను మీరు స్వేచ్ఛగా ననుభవింపవచ్చును గాని, నే నేమందునోయనుభయము లేశముగాని మీ కవసరము లేదు. ఆటులభ్యంతరపెట్టుదానను కాను. నాథా! నా మాట విని చింత పెట్టుకొనక వ్యాధిని వృద్ధిపఱుచుకొనక నీమనోభీష్టమును తీర్చుకొనుము.

పురు—దేవీ! నీ వెంతమాత్రమును సంకోచింపఁ బనిలేదు. నేను వల చినకాంత యేలోకంబునఁగూడ లేదు. నీసవతి యీభూదేవియే తప్ప మఱెవ్వరును లేరు. కావున నీవు పరితపింపవలసినపనిలేదు (ఉస్సురనుచు) జ్వరము తగిలెడువేళ యైనది కాఁబోలు! ము క్కు, చెవులు, నోరు, ఒడలంతయుఁగూడ నాగ్చుకొనిపోవుచు న్నది. ఆహాహా, తాప మధిక మగుచున్నది.

సుమ—నాథా! నేను విసరెదను. (విసరుచున్నది) నిద్రమాత్రము రా నియ్యకుఁడు. కళ్యాణీ! నీవు నాకాంతునిపాదముల నొత్తుము.

కళ్యా—చిత్తము (అని పాదముల నొత్తుచున్నది.)

సుమ—విప్రవర్యా! నాకాంతుఁడు జ్వరబాధచే తపించుచున్నాఁడు పో యివైద్యునిఁ బిలువుము.

పురు—(వద్దని చేయి యూఁపుచున్నాఁడు.)

విదూ—(చేయిఁబట్టుకొని నాడీపరీక్ష చేయుచున్నాఁడు) అమ్మా! యీ దినపుజ్వరము నిన్నటికంటె హెచ్చుగ వచ్చినది.

సుమ—అయ్యో! ఏమిచేయుదము! ఔషధము పుచ్చుకొనుమన్నఁ బు చ్చుకొనకున్నాఁడు. ఈసమయమున నెవ్వరైన మహానుభావు లు వచ్చి నాకాంతునికి జ్వరబాధ నివర్తింపఁజేసినయెడల నేను సుఖపడుదునుకదా.

(అంతట పురుషరూపధారిణి యగునర్మద ప్రవేశించుచున్నది.)

నర్మ—ఆహా! ఇప్పటికైన నింద్రునికి నాపై కటాక్షము గలిగినది. నా నాథుఁడు తాపజ్వరపీడితుఁడై యున్నాఁ డని బృహస్పతి దివ్య దృష్టిచేతనెఁ దెలిసికొని యాతనికి వైద్యముచేయుమని చే పురుష వేషమున న న్నిచ్చోటికి పంపించినాఁడు. దేవవైద్యుఁ డననియు, అమృతహస్తనామకుఁడననియు నే నిఁక ప్రకటింపవలసి యున్న ది. ఆహా! రాజేంద్రా! తల్లిదండ్రుల, నిష్టభృత్యులను, నివాస

మఱియు నురగలోకమును గూడ వదలి నీకొఱకేకదా భూలోకమునకు వచ్చితిని. ఆస్థానభ్రష్టత్వము చాలక చిత్రకేతుని చేసికొఱకే కదా ఇంద్రలోకమున కెత్తుకొనిపోఁబడితిని. ఆయవమానము చాలక, ఇంద్రసూర్యచంద్రాదులదివ్యసభామంటపమున సిగ్గులేక నాటకములో మొండివేసము నీకొఱకేకదా వైచితిని. ఇప్పుడు మఱింతసిగ్గుమాలి పురుషవేషమునుగూడ ధరించి, ఈ రాజద్వారముముద్ద నీకొఱకేకదా వేచియుంటిని. ఆహా! నీపై ననురాగము నన్ను మూఁడులోకములుఁ ద్రిప్పినదికదా. ఎన్ని వేషములనైన వేయించినదికదా. ముప్పతిప్పలను బెట్టుచున్నది కదా ఇప్పటికైన నీవు లభించినయెడల నేను పరమధన్యురాలను. వైద్యము చేయుమనుటయే కాని యొక్కఁడునైన నింద్రుఁడు నాచేఁ బెట్టినాఁడు కాఁడు. పొమ్మనుటయే చాలని నేను పరుగెత్తుకొని వచ్చితినికాని, మంచిబుద్ధి నైననాకు మందుమాటయే జ్ఞాపకమువచ్చినదికాదు. ఏమిచేయుదును! ప్రాణనాథుఁడు సురక్షితముగ నుండునో యేమియు తోఁచకున్నది. ఆహా! దైవమా! శుభసూచకముగ నెడమకన్నదరుచున్నది. ఆర్తరక్షణపరాయణుండైన నారాయణుండు రక్షింపకపోవునా. హృదయమా! ధైర్యమున నుండుము. ఇంతటనుంచి పురుషలక్షణ మభినయింపవలసియున్నది.

గీ. పడఁతి నేనిఁకు పురుషరూ ♦ పంబుఁగొంటి
నైనను విరుద్ధ మేమున్న ♦ దవనియందు
పురుషలక్షణములు గల ♦ పొలఁతుకలును
లోన స్త్రీలైనపురుషులు ♦ వేనవేలు.

విదూ—వయస్యా నిద్దుర బోవుచున్నావు.

పురు—సూర్యాస్తమయసమయ మైనది. ఇఁక నిద్రపోయిన నేమి?

సుమ—నాథా! జాగ్రత్త! ఇంక రెండుగడియలవఱకు మేలుకొనుము. (తనలో) శంకరా! భక్తవశంకరా! నాకాంతున కారోగ్య మిచ్చి నన్ను కటాక్షింపుము.

నర్మ—భేదలేశమైన లేకుండ పౌరుష మభినయింపవలసినసమయము వచ్చినది నిన్ను పురుషుఁడు గుర్తుపట్టువఱకు నీ వతని మనస్సున కనుమానము గలుగఁజేయునడవడిని నడచినయెడల శిక్షింతు నని కూడ నాసహాస్త్రిముహానుభావుఁడు నోటికి తాళమును, చేతి కరవాలమును గూడ నైచినాఁడు. అహా! ఎంతదయార్ద్రహృదయుఁడోగదా! ప్రతిపురుషవేష మభినయించుటకంటె యిప్పురుషవేష మభినయించుటయే యన్నివిధముల కష్టతరము. ఏల యన, ప్రతిపురుషవేషమందు స్వాభావిక లక్షణములను స్తంభింపఁజేయుటయేకాని యీవేషమందు నైజలక్షణములను స్తంభింపఁజేయుటయేకాక విజాతీయలక్షణములనుకూడ నభినయింపవలసి యున్నది. అహా! పరాత్పరుఁడా! నాబుద్ధిహీనతచేత నానాథునికి నేను దూర మగునట్లు చేయకుమా! హృదయమా! అనర్హమైనపౌరుషము నెట్లు గ్రహించెదవో! ధైర్యమును నుండుము! (ఆలోచించి) అభేద్యమైనపురుషవేష మమరినది కదా. చిత్తమును భద్రపఱచితినికదా. ఇంకఁబౌరుషము కూడ రానున్నది. [ఆలోచించి] అయ్యో! పైలక్షణములచేత నే పురుషుఁడ నెట్లగుదును?

ఆ. తలను పాగ యున్నఁ ♦ దరవారి చేనున్న
నేను పురుషుఁడనుగ ♦ నెట్టులౌదు
పడగ, తోఁక యున్న ♦ వాయు వాధారంబు
నైన గాలిపడగ ♦ యగునె పాము?

పురు—అయ్యో! ఒడలు నొప్పి లెత్తుచున్నది.

సుమ—సఖీ! నేను పాదముల నొత్తుదును నీవు విసరుము.(అట్లుఁజేయు చున్నారు.)

నర్మ—నానాథు డెట్లులున్నాఁడో! అతని మాటకు నేను మిక్కిలి సంభ్రమించుచుంటిని. మందబుద్ధియైన వేషధారి తెరచాటునుం చి యొకసారి పుస్తకమును జూచి మఱి రంగస్థలమునకు వచ్చి నట్లు నేనును, నన్ను భద్రపఱచుకొనెదను.

సీ. చూచిచూడనియట్టి ♦ చూపులు విడనాడి
నిశ్చలం బగుచూపు ♦ నిలుపవలయు
తక్కులు, దాటుటల్, ♦ టెక్కులు, పలుబోక;
లును మాని గాంభీర్య ♦ మొనయవలయు
గజయానమై ఖురుల్ ♦ గడలకుఁ బోఁద్రోచి,
హర్యక్షయానంబు ♦ పందవలయు
పంచమస్వరపరి ♦ భావిగాత్రము వీడి,
మందరనాదంబు ♦ నొందవలయు.

గీ. సిగ్గు, తలవంపు, బెదరునుఁ ♦ జెనకినిశ్చ
లతయు నున్ముఖత్వంబు, ధీ ♦ రతయు, నేర్వ
వలయుపలుమాట లేల? స్త్రీ ♦ భావములను
వదలి పౌరుషభావముల్ ♦ బడయవలయు.

పురు—సుమతీ! శిరోవ్యధగ నున్నది. నీవు నాతల నొత్తుము.

సుమ—అటులే!

నర్మ—ఇఁక రాజదర్శనము చేయవలయును. [అటు నిటు నడచి] యుద్ధమునకుఁ బోవు సేనానాయకుఁడు తన సేనాభాగముల కాఖరు మాఱు వారివారిచే నిర్వర్తింపఁబడఁదగినపనుల నాజ్ఞాపించురీతిని నేనును నాయవయవముల కొక్కసారి నడుచుక్రమము చెప్పి మఱి పోయెదను.

సీ. అక్షులారా! మీర ♦ లారాజుఁ జూచుచో,
వదనపద్మముమీఁద ♦ వ్రాలవలదు
హస్తంబులార! మీ ♦ రతనిచేఁ జూచుచో,
పరిరంభవాంఛలఁ ♦ బొరయవలదు
వదనమా! యామహా ♦ ప్రభువరుతోఁ బల్క,
నోష్ఠాశ నువ్విళు ♦ లూరవలదు
గాత్రమా! యారాజు ♦ గాలి సోఁకినమాత్ర,
పులకాంకురాదులఁ ♦ బొందఁబోకు
గీ. మఖిలకరణాళి కధిపతి ♦ వైనమనస!
నీవు నాథుని జూచుచో ♦ నిశ్చలముగఁ
బాదల నన్నియు భద్రమా, ♦ నుకుటసీత
బాగుగానున్న సర్వంబు ♦ బాగుగాదె.

ఇదుగో! రాజద్వారము, సేవకా!

సే—అయ్యా!

నర్మ—ఇంద్రునియొద్దనుండి వచ్చిననన్ను మీరాజుగారియొద్దకు తీసికొ నిపొమ్ము.

సేవ—చిత్తము. మనవిచేసి వచ్చెదను. [అని రాజునొద్దకుఁ బోయి] మహారాజా! ఇంద్రలోకమునుండి యెవరో వచ్చియున్నారు.

పురు—[దద్దిరపడి] సరి! సరి! ఇట్లుతీసికొనిరమ్ము.

సేవ—[తిరిగివచ్చి] అయ్యా! తాము లోనికి దయచేయవచ్చును.

నర్మ—సరే! [అని రాజునొద్దకు వెళ్ళి నిలుచున్నది.]

పురు—అయ్యా! నమస్కారము. ఇట్లుదయచేయుఁడు.

నర్మ—ఆరోగ్యమస్తు (తనలో) ఆహా! ఎంతవైపరీత్యము! భార్యభర్తకు దీవించవలసివచ్చెను. (ప్రకాశముగా) అయ్యా! మీ రనారో గ్యస్థితినుంటి రని పురందరుఁడు విని మీయందలియభిమానవము

చే దేవవైద్యుఁడ నైననన్ను మీ కారోగ్యమును కలుగఁజేయు
టకొఱకిచ్చటికి పంపించుటచేత వచ్చితిని.

పురు—నే నెవరియొద్ద నౌషధము పుచ్చుకొనఁ దలఁచుకొనలేము. మీ రింద్రునియాజ్ఞచే వచ్చితిరి గాన నాలోచింతము.

సుమ—[నర్మదకాళ్లపైఁబడి] అయ్యా! నానాథుని రక్షింపుము.

నర్మ—లెమ్ము లెమ్ము (తనలో) నాసవతి నాకాంతునెదుట నాకాళ్ల బడ నెడ లుప్పొంగుచున్నదికదా.

సుమ—ఓతమ్ముఁడా!

నర్మ—ఏమి! [తనలో] చెల్లెలా! యనిన యథార్థముగ నుండునుకదా.

సుమ—నామంగళసూత్రమునకు భద్రము కలుగఁజేసెదవు కద.

నర్మ—[తనలో] పురుకుత్సునిచేతితో నామెడనుగూడ నొకమంగళసూత్రమును కట్టించెదవా? (ప్రకాశముగా) అక్కా! పురుకుత్సరాజేంద్రునకు శీఘ్రముగ నారోగ్యమును కలిగించెదను.

సుమ—అట్లైన నీ కేదికావలసిన నది యియ్యఁగలదానను.

విదూ—అమ్మా! తొందరపడకుము. ఈవైద్యుని నమ్మవలసినపని లేదు. వీనివలన ముప్పు కలుగును.

సుమ—ఛీ! ఎందుచేత.

విదూ—వయసుతక్కువవైద్యుని, వయసుమీఱినవారకాంతను నూర నుండి వెడలఁగొట్టవలసినది కదా.

సుమ—తమ్ముఁడా! నీ వేదికోరిన నది తప్పక యిచ్చెదను.

నర్మ—అక్కా! వైద్యవృత్తి నీచమైనది. కంటికి జోడున్నంతవఱకు నక్షరములు తాటికాయలవలె నగపడి జోడు దీసినతర్వాత వలుసులవలె నున్నట్లు తనకుఁగాని తనవారికిఁగాని రోగ మున్నంతవఱకు వైద్యుఁడు కొండవలె నగపడి రోగము పోయినపిమ్మట నుసిపుసుగువలె నుండును.

సుమ—ఇదిగో! నామంగళసూత్రముతో నేను ప్రమాణము చేయుచున్నాను. నీవు కోరిన దంతయు నిచ్చెదను.

విదూ—అయ్యో! దేవీ! కొంప ముంచుకొంటివా! బక్కపలచగనున్న వైశ్యు నెన్నఁడును నమ్మరాదుగద.

నర్మ—దాన మీయఁబోయినబలిచక్రవర్తి కడ్డుదగిలినశుక్రాచార్యుని వలెనే యుంటివి!

విదూ—భళి! చక్రవర్తిని నపుగఁద్రొక్కుటకువచ్చినమాయావేషధారివేనా!

నర్మ—(తనలో) నీకు నన్నానవాలు పెట్టెదుకాఁబోలు!

సుమ—తమ్ముఁడా! వానిమాటల కేమి! లెమ్ము.

నర్మ—అక్కా! ఔషధ మారంభింపవచ్చునా?

సుమ—అవశ్యము నాధా! ఈమహానుభావుఁడుమీ కారోగ్యమును కలుగఁజేయుటకు భగవంతునివలె వచ్చినాఁడు. కావున నాతనినైద్యమున కంగీకరింపుము.

పురు—ఈతఁడు నాకు వ్యాధి కుదర్పఁగలఁడనితోచుచున్నది. ఈతని యొద్ద నౌషధమును పుచ్చుకొనెదను. నీవు ధైర్యమున నుండుము. ఇంతవఱకును నీవు భోజనము చేయకుండుట యెంతమాత్రమును బాగుగనున్నది కాదు. కాన శీఘ్రముగ లోనికిఁబొమ్ము.

సుమ—నేను పోయెదను. [పోవుచు] తమ్ముఁడా! యెల్లరక్షింతువుగా!

నర్మ—అక్కా! వాగ్దాన మెల్లు చెల్లించుకొందువుగా! [సుమతియు కళ్యాణియును లోనికిఁ బోయిరి.]

విదూ—అయ్యా! తమపేరేమి?

నర్మ—అమృతహస్తుఁడు.

విదూ—(తనలో) తెలివితేట లెటు లుండునో కాని పేరుమాత్రము విన్నకడుపు చెక్క లగుచున్నది. [ప్రకాశముగా] అయ్యా! తామెప్పుడైన పెరుగుతోటకూరపులుసు పుచ్చుకున్నారా?

నర్మ—ఇప్పుడు దాని ప్రశంస యెందులకు.

విదూ—వైద్యులుగాన నడిగితిని. పెరుగుతోటకూరలోని పెరుగు ఆవుపెరుగా? గేదెపెరుగా? దానిగుణ మేది? ఈరెండుసంగతులును తెలియవలయును.

నర్మ—వెఱ్ఱివాఁడా! పెరుగుతోటకూర యని పే రున్నంతమాత్రముననే యందులో పెరుగు గల దని యెంచితివా?

విదూ—ఆలాగునా! అయ్యా! తమయమృతహస్తనామము నట్టిదే కాదుకద.

నర్మ—[తనలో] వీఁడు నన్ను వంచింప మొదలుపెట్టినాఁడు. నాకార్య మెట్లు నిర్వహింపఁగలనో!

పురు—అమృతహస్తా! ఆవావదూకునితో నీకు సంభాషణ మెందులకు? ఇట్లువచ్చి నాయొద్ద కూర్చుండుము.

(నర్మదరాజునొద్దఁ గూర్చున్నది.)

విదూ—ఈతనిచికిత్సాజ్ఞాన మెట్టిదో తెలిసికొనుటకు కొన్ని ప్రశ్నల నడిగిసమాధానముల నొందినతరువాతనీతనివైద్యమున కంగీకరించెదను గాని—

పురు—అనవసర మైనయాలస్య మెందులకు?

విదూ—పశ్చాత్తాపముకంటె శ్రేష్ఠముగదా.

పురు—కానిమ్ము అడుగుము.

నర్మ—(తనలో) అయ్యో! ఏమి యడుగునోకద.

విదూ—అయ్యా! ప్రపంచమందలిరోగము లెన్ని?

నర్మ—అనంతములుగదా!

విదూ—తప్పు! తప్పు! హాహాహా! (అని నవ్వుచు) పుట్టురోగములు పెట్టురోగము లని రెండే రోగములు. దేహమందు స్వాభావికముగఁ బుట్టెడురోగములు కొన్నియు, మోహాదిదుష్కర్మప్రారబ్ధవశముచే తెచ్చిపెట్టుకొన్న రోగములు కొన్నియు నున్నవి. ఈ రాజుగారిది పుట్టురోగమో పెట్టురోగమో బాగుగ పరిశీలించుటయే కర్తవ్యము.

పురు—వయస్యా! బాగుగఁ జెప్పితివి. అమృతహస్తా! మాట లాడుటకుశక్తి లేదు. నాప్రారబ్ధ మేమని చెప్పఁగలను? వైద్యులుమీయొద్ద దాఁచిన వినియోగము లేదు. (ఉస్సురనుచు) అయ్యో! నర్మదా!

నర్మ—(తనలో) నాకాంతుఁ డతిసంభ్రమమున "నర్మదా" యని పిలుచుచుండ నేను సమీపమున నుండియేపలుక కూరకుంటినిగదా. (ప్రకాశముగా) రాజేంద్ర! ఏమో చెప్పబోయియూరకుంటివిగదా.

పురు—(ఉస్సురనుచు) ఏమున్నది? నర్మదయీరీతిగానాగొంతుకోసినదని—

నర్మ—(తనలో) అయ్యయ్యో! హృదయమా! మెత్తబడుచుంటివేమో సుమా! సమీపమున నుండునవయవములయొక్క కాఠిన్యమును కొంతయెరవైనఁ దీసికొనుము. (ప్రకాశముగా) రాజేంద్రా! నీ వెవ్వరినైన వలచి నిరాశతో నుంటివా?

పురు—అయ్యో! ఒకరిని గాదు. ఇద్దఱినివలచి నిరాశతో నుంటిని.

నర్మ—(తనలో) అయ్యో! ఆరెండవ దెవతెయో? హృదయమా? తూలిపోవుచుంటి వేమో!

పురు—సీ. నర్మదను నేను వలచితి ♦ నాతి నాదు
భాగ్యహీనతచే వశ ♦ పడక పోవ
తిరిగి మృతిని నే వలచితి ♦ దీనిఁగూడ
వశముగాకుండఁజేయుంగ ♦ వచ్చి తీవు.

నర్మ—(తనలో)

గీ. రమణుమదిఁ గాంచి యతనిఁజే ♦ రంగనీవు
చిత్తమా పొందె దిత్తరి ♦ తత్తరంబు
గూటనున్నట్టిప్రియుఁ గను ♦ గొంచు గూడు
జేర తెపతెపలాడెడు ♦ చిలుకవలెను.

(ప్రకాశముగా) రాజేంద్రా! నీయవస్థఁజూడ నాకును మిక్కిలి సంతాపకరముగ నున్నది.

విదూ—అయ్యా! భిషగ్వర! రోగికంటె యెక్కువగ సంతాపము నొందుచున్నవైద్యుఁ డుండఁగూడదు. కాన శీఘ్రముగ తా మింక దయచేయుఁడు.

పురు—ఇస్సిరో! వయస్యా! ఊరకుండుము.

గీ. చెవికి హాయిగ సంగీత ♦ సేవ నిచ్చి
చిత్త మానందసరధిఁ ♦ జేర్చుమృదుల
పరభృతంబును నీ వేల ♦ పారఁదోల
కఠినయత్నుఁడ వైతివి ♦ కాకమున్ను.

అయ్యా! వైద్యశిఖామణీ! ఇంద్రదసభామంటపమున నుండునర్మదారూపముగుబంగారుపుబొమ్మ యిప్పుడునుగూడ నచ్చటనే యున్నదిగదా.

నర్మ—(తనలో) అయ్యో! ఒడలు జలదరించుచున్నదే! ఏమని చెప్పుదును? (ప్రకాశముగా) నీయెదుట నాప్రతిమ యేలాగున నుండెనో! ఇప్పుడునుగూడ నాలాగుననే యున్న దనుకొనుము.

పురు—తాపజ్వరముతో నున్న నాకుఁ దాపాధిక్య మగునని దీపమును దూరముగ నుంచుకారణమున నీరూపము నాకంటికి బాగుగ నానకున్నను, నీకంఠస్వరమును వినినతోడనే విశేషపరిచిత మగురాగమునుగుర్తుపట్టునట్లు నాకర్ణములు శోభిల్లుచున్నవి. కను

లకుం గూడ నానందమును గలుగఁ జేయునుగాక. వయస్యా! పని చెప్పితినని కోపపడక యాదీపము నిటు లుంచుము.

విదూ—(తనలో) రాజు తనరోగమును మఱచినాఁడు. వైద్యుఁడు తనవైద్యమును మఱచినాఁడు. నేను బ్రాహ్మణత్వమును మఱచి సేవకవృత్తిని జేయుచున్నాను. (దీపమునుఁ దీసికొని వచ్చి సమీపమం దుంచినాఁడు.)

నర్మ—(తనలో) ఓచిత్తమా!

గీ. తోడను చీఁకటియును నీవుఁ ♦ దోడుదొంగ
లగుచు నన్నాచితిరి యింక ♦ నయ్యో! యొక్క
దొంగ చిక్కె దీపికచేత ♦ దొరకు దేమొ
నీవు రాజేంద్రవదనసం ♦ దీప్తిచేత?

పురు—(నర్మదముఖమువంకఁ దేరిపారఁ జూచి తొందరతో) మిత్రమా, ఆహాహా! అత్యాశ్చర్యకరముగ నున్నది. ఈమహానుభావుని నీవుఁగూడ బాగుగఁబరిశీలించుము.

విదూ—(పరిశీలించి) ఈతనిముఖము మూషివాయణపుముత్తైదువుమొగములాగున నున్నది.

పురు—ఛీ! వ్రేలరి. ఓయమృతహస్తా! నాయిష్టసఖుఁ డేమైన నసందర్భవాక్యములను బలికినచో నీ వాగ్రహపడకు సుమా. వయస్యా! ఇంకొకసారి బుద్ధి కలిగి పరిశీలించుము.

గీ. నర్మదను బోలుపురుషర ♦ త్న మగువీని
ముఖము జూడఁగ నుబ్బుచు ♦ పొరలి మేర
మీఱి పొంగి నాచిత్తము ♦ మించు; పూర్ణ
శీతకరుఁ జూచునంభోధి ♦ రీతిఁగాఁగ.

నర్మ—(తనలో) చిత్తమా! తొందరపడకు.

గీ. సంభ్రమము గట్టిపెట్టుచు ♦ శాంతముగను
సౌఖ్యమొందుము త్వరపడ ♦ సౌఖ్యభంగ
మగును; దాహార్తుఁడగునాతఁ ♦ డతిరయమునఁ
ద్రాన మొనరించుచోఁ బొర ♦ బారుఁ గాదె?

పురు—వయస్యా! ఈమహానుభావుఁ డేమో కాని మూఁపుమూర్తులను నానర్మదనుఁబోలుచున్నాఁడుసుమా.

గీ. మోమువైఖరి యల్లదే; ♦ ముదితవ్రేళ్ళ
తీరు నయ్యదె; మాటల ♦ సౌరు నదియె;
మగతనము వచ్చి యున్నంటి ♦ నగడుచేసె
మంచుబడి మోటుదేరుప ♦ ద్మములమాడ్కి.

విదూ—నే నిప్పుడు బాగుగఁ బరిశీలించితిని, ఇతఁడు మాచకమ్మవలె నున్నాఁడు. ఈపేడిమోము జూడరాదు గావున వీని నిచ్చట నుండి యిప్పుడే వెడలఁగొట్టవలెను.

పురు—అమృతహస్తా! వానిమాటలతో నేమి. మోహావేశమున నే నే మైనన ప్రియవాక్యములను బలికినచో క్షమించవలయునుసుమా! నీవు నర్మదకు సోదరుఁడవు కావుగద.

నర్మ—నర్మద యెవరో, దానిసోదరుఁ డెవఁడో, అదియెచట నున్నదో, కూడ నేనెఱుఁగకున్నవాఁడను. కానిమ్ము! రాజేంద్రా! అనవస రమైన సంభాషణములతో పనియేమి. నీచేతి నిట్లు తెమ్ము.

పురు—(చేతినిచ్చుచు)

గీ. నాదుదక్షిణహస్తంబు ♦ నర్మదాశు
భాంగి కొసగంగఁబడియె నో ♦ యమరవైద్య!
నీవునర్మదరూపున ♦ నివ్విటిలుట
నీకు నిచ్చెద నొకసారి ♦ నెమ్మినిదిగో!

విదూ—(ఆహాహాయని నవ్వుచు) ఆమెకరము నీ కియ్యఁబడినదా? నీకరమామె కియ్యఁబడినదా? ఎంత యవశుఁడ వైతివి.

నర్మ—(నాడీపరీక్ష జేయుచు) (తనలో)

గీ. నాదుమదికంటె వేగ మీ ♦ నాడి కొట్టు
కొనుటలే; దైన స్వాతంత్ర్య ♦ మున నితండు
త్రాస మొందెడు; నే నాఁడు ♦ దాననింద్రు
కట్ల నుంట తాపం బది ♦ కట్టవలసె.

రాజేంద్రా! ఇప్పుడు నీ కెట్లున్నది?

విదూ—ఎల్లుండుటకును నీవు చేసినప్రయోజకత్వ మేమి?

పురు—గీ. ఈవు చేఁజూడ నెపెల్ల ♦ నేదొ ఝల్లు
ఝల్లుమనుచును గ్రమ్మను ♦ చల్లగాను
వ్రేళ్ళమెఁజొట్ట కదుపఁగ ♦ ఘల్లుమనుచు
వేగ ధ్వనియుంచుసంగీత ♦ పేటివలెను.

విదూ—ఆహాహా! రాజేంద్ర! అంజనపుముగ్గున గూర్చున్నవానివలె మిక్కిలి స్వతంత్రబుద్ధితో మాట లాడుచున్నావు!

పురు—అమృతహస్తనామము సార్థక మైనది. అయ్యా! కరుణించి యింక నొకసారి చేయిజూపుము.

నర్మ—నాడిని గ్రహించితిని; యిఁక నవసరము లేదు.

పురు—గీ. కరమునను బాధ యేదియు ♦ గలుగ లేదు
ఉన్న బాధలు వక్షము ♦ దున్న వయ్య!
అచటఁగూడను నీచేతు ♦ లలమి తాప
శాంతిఁజేయంగ నిఁక నవ ♦ సరము గలదు.

విదూ—చిల్లిపడినకుండలోనుంచి నీరు ప్రాకిపోవునటులు నీజ్ఞానము నశించుచున్నదిసుమా!

నర్మ—[తనలో]

గీ. ప్రేమచేఁ బూర్ణమైనట్టి ♦ వెలఁదిమనసు
వెలువరింపకయుండఁగ ♦ గలుగు నెటులు?
గట్టునను నీరునిరుగనఁ ♦ గెరలుకనుల
వెల్లిగానకుండఁ నిలుపుట ♦ కల్లగాదె?

ఈయనురాగవికారమును నే నింక మఱుఁగుపెట్ట సమర్థురాలను గాను. ఆహా! భగవంతుఁడా! నాకాంతుఁడు నన్ను శీఘ్రముగ గుర్తుపట్టునట్లు కటాక్షింపుము. కానిమ్ము. ఇటులకొంత సాహసింతును. [ప్రకాశముగా] రాజేంద్రా! నీయిష్టసఖుఁడు చెప్పినట్లు యిది పెట్టెకోఁగమే. దీని కౌషధములు లేవు. మంత్రములవలననే యీవ్యాధిని సాధించవలసి యున్నది. నేను నీతోడఁబైఁ గూర్చుండి నీమెడపై చేయునైచి యొకపాటగడియ నేను జపము చేయవలసి యున్నది. అంగీకారమేనా?

పురు—(పెన్నిధిసన్నవము) ఎంత నెత్తినావు. అందులకు నే నంగీకరించకపోదునా! పడీ! శీఘ్రముగ రమ్ము.

(అని తన తొడపైఁ గూర్చుండఁబెట్టుకొనుచున్నాఁడు)

(నర్మద జపము చేయుట కభినయించుచున్నది.)

పురు—(తనలో)

ఆ. ఉరగలోకమందు ♦ నువిద నాతొడపైని
నేఁడెయున్నయట్లు ♦ దీర్ఘసుఖము
పొందినాఁడఁ గాఁక ♦ బుతుఘుఁ డీతఁడు గాఁడు
కోర్కె లిచ్చినాఁడు ♦ కొమ్మ యేమొ?

(తనలో) అయ్యయ్యో! ఈనిర్భాగ్యునకంతయదృష్టమా! ఓ యామృతహస్తా!

గీ. పదియేండ్లైన నేనుసు ♦ పడుచు; నేను
కాంతనైనను నీతోర ♦ మింతు; నటులు

నోచవేదయ్యె పాక్షిక ♦ ఘనుఁడగురాజు
నెలమి నిర్భాగ్యకవి యాశ్ర ♦ యించునట్టులు.

విదూ——ధాన్యప్రపాతరస్సై మొలచినకుక్క-గొడుగువలె నితఁడు నీకొడపై యున్నాఁడుకద. వయస్యా! యెంతపరాధీనుఁడ వయితివి!

నర్మ——(లేచి) రాజేంద్ర! నాజన్మ మైనది. నీకొట్టిలున్నది.

పురు——నాకేమియుజబ్బులేదు. అత్యంతసుఖవంతుఁడనై యున్నాను.

గీ. భవ్యభవదీయగాత్రసం ♦ స్పర్శనమున
తాపమ్మాతి కాక సౌఖ్యవ ♦ గ్గినను నయ్యె
పూర్ణశశికిరణస్పర్శ ♦ మును చకోర
మునకు నత్యంతసంతోష ♦ మొసగినట్టులు.

నర్మ——నీకు సుఖముగ నున్నది కావున నేనిఁక పోయెదను.

పురు——(నర్మదయొక్క రెండుచేతులను పట్టుకొని) అయ్యో! అయ్యో! నన్ను విడిచి పోయెదవా?

గీ. నర్మదను గాంచుభాగ్యంబు ♦ నాకు లేదు
నాందుపలితికి కీర్తలి ♦ నర్మదగను
రాష్ట్రమిఁక నీదె నీవె నా ♦ రాజ్ఞవైతి
ప్రాపు మిచ్చుట సత్యంబు ♦ సుంత నేను.

విదూ——నీరాష్ట్రము కాంతని కేమిపనియున్నది? ఈతనికనువగురాష్ట్రము నే నిచ్చెదను.

పురు——వయస్యా! రాష్ట్రమునిచ్చునంత వాఁడవా?

విదూ——ఒకటికాదు. రెండు. దసపురాష్ట్రము, కళింగరాష్ట్రము.

పురు——చాలు. అయ్యో! (నర్మదనుండకదిరిగి) నారాజ్యమును నీవంగీకరింపవలయును.

విదూ——వయస్య! అయ్యయ్యో! ఎవఁడో మంత్రగానికి పూర్వార్జితమైన నీరాజ్యము లర్పణచేయఁ దలఁచితివా! ఆహాహా! ఎంత మతి

మాలినవాఁడ వయితివి! మోహావేశముచే నాఁడుదాని కిచ్చిన నింతనగుబాటు లేదుకద. అయ్యయ్యో! మగవానికి వలచి యీప్రయోజకత్వమును చేయుచుంటివా! అమృతహస్తా! నేను చెప్పుచుంటిని. నీవు మాంత్రికుఁడవు. రాజా! నీవు మొదటే రాజ్యమత్తుఁడవు. తరువాత మోహపీడితుఁడవు. తత్కారణమున జ్ఞానశూన్యుఁడవు. అందుపైని ప్రజ్ఞారాహిత్యుఁడవు. మీఁదిమిక్కిలి నీతని మంత్రములుకూడ నీతల కెక్కినవి. ఈసమయమునఁ జేసిన నాద్దానము వాద్దానముగాదు. ఇచ్చునీవి యీవికాదు. జాగ్రత? జాగ్రత్త. ముందే చెప్పుచుంటిని.

పురు—(కోపముతో) వయస్యా? నీకునోరుమూఁతపడదుకద.

విదూ—నన్ను తిరస్కరించుచుంటివా? నీకు నేను జడువను. పూర్వార్జితమైనరాజ్యము నీటఁగలసిపోవుచుండ నే నూరకుందునను కొంటివా? మతి యున్నవానికి నోరు మూఁతపడనిష్టము లేదు. మతి పోఁదలఁచినవానికి మతికంటె నోరే ముందు పోయినయెడల మానధనప్రాణోపద్రవకరములగుప్రలాపములు పలుకుట తటస్థపడుకద!

నర్మ—నాకు నీరాజ్యముతో పని యేమి? నీతో పనియుండియే వచ్చితిని. నీవేసర్వమును పరిపాలించుకొనుము.

పురు—అట్లుకాదు. నారాజ్యమును నీవు స్వీకరింపక తప్పను. నీకు నేను సేవకుఁడ నగుదును.

విదూ—అయ్యో! నాప్రారబ్ధము! నాకుదాసానుదాసత్వము కూడనా.

పురు—తే. పద్మబాంధుఁడు మొదలు మా ♦ వంశమునకు
నేనె మావంశమునకంత ♦ మైనవాఁడ
రవికులము నేఁటితో సరి ♦ రాజ్య మిదిగొ
గైకొనుము నాకిరీటాది ♦ కంబుతోడ.

(అని నర్మదతలపై నున్నపాగ దీసి కిరీటము పెట్టఁబోవుచు) ఆ
హా! ఆహాహా! ఏమిది! ఆహాహా! ఏమి నర్మదా! హానర్మద?

గీ. మున్ను మూర్ధము ముద్దిడ ♦ నన్ను నేనె
ముద్దుగొనునట్లు గనఁబడె ♦ “ముదిత! యేమి?,,
యనిన “మాజాలివారికి ♦ ను శశి రంబు
నందు వెలుఁగొందు,,నని చెప్పి ♦ తప్పుకు నీవు.

గీ. అదిగో! మశి; నేను ముద్దుగా ♦ న్నదియె యిచట
పాపటకు చిట్టిదివరను ♦ ప్రతిభగాంచు
గాఢమోహంబునను దాఁకి ♦ గాంచి యొక్క
దరిని జేసనాము దిక్కంబు ♦ కరంశి.

(అనిగాఢముగ కౌఁగిలించుకొని) ఆహా! నీవునర్మదవే (తొందర
తో నర్మదయొక్క కుడిచేతిని తనకుడిచేత బట్టుకొని) ఇదిగో నే
నిచ్చినయుంగరము. ఆహా! నర్మద! నీవు చేయుంగర మిదు
గో. నీచిటికెనవ్రేలును నాచిటికెనవ్రేలు నొక్కటిగ దగ్గర
నుంచుము.

గీ. కరము కరమును జేర్ప నుం ♦ గరము లిచట
దనరు కర్కటలగ్నజా ♦ తకుఁడనైన
నాకు గురుశుక్రు లిద్దఱు ♦ నారతంబు.
భాగ్యకోణంబునను జేరు ♦ భంగిఁగాఁగ.

విదూ—గురుఁడు షష్ఠాధిపతి గనుక కొంచెము కలహము గలుగు నని
తలఁచెదను.

పురు—ఆహా! ప్రాణేశ్వరీ! నేను మహాదృష్టవంతుడను కద. ఇంక కొం
చెమువశిష్ట మున్నది.

గీ. అంగి పాటకరింపఁగ నుబ్బి ♦ తొంగిచూచు
పీనిగానంగ నాకనుల్ ♦ వేచియుంకు

కంజముకుళంబులను నాఁచు ♦ గ్రమ్మఁ గానఁ
బడక ఝుమ్మని విలపించు ♦ భ్రమరములన.

(అని బలవంతముగా నర్మదపై నంగీ తీసివేసినాఁడు.)

(నర్మద సిగ్గున నిలుచున్నది.)

విదూ—ఆహా! వయస్యా! కాటుకకన్నులవాఁడ వదృష్టవంతుఁడవు. ఎట్లాగ వేగినబూరె నోటనగి లోపల తియ్యనిపూరణ మగపడిన ట్లు నీకవచమును తీసినవెంటనే యీసుందరవిగ్రహ మగపడినది.

పురు—సీ. ధన్యతను జెందినాఁడనో ♦ తరుణి! నిన్ను
మొదటఁగోల్పోయి యిప్పుడు న ♦ మ్మోదమునను
దనరఁగాంచుటచేత ను ♦ ధాంగలకముఁ
తిరిగి గ్రహియించు నలసుర ♦ నపుసనిరతి.

నర్మ—నాథా! నాకు భయము నైచుచున్నది.

విదూ—అమ్మా! ఇఁకను భయ మెందులకు? (అని నవ్వుచున్నాఁడు)

పురు—ఆహా! తిరిగి యెవ్వరైన గ్రహించుకొనిపోదురని భయపడు చుంటివా?

గీ. గట్టిగను కౌఁగిలించితి ♦ కాంత! మోద
వార్ధి మున్గితి మొకరి లే ♦ వంగ నెంత్రం
వలనుపడ దిక్కుఁ గ్రహియింప ♦ న తెరువగాం
గేలమున నెత్తుఁ ద్రాడుగా ♦ క్క-నయుబోలె.

విదూ—అమ్మా! ఎలుకనుబట్టి పిల్లి యటుకమీఁదకు పారిపోవునట్లు నిన్ను గ్రహించి పైకి తీసికొనినవాఁ డెవఁడు?

నర్మ—నాథా! ఇంద్రునియాజ్ఞచే చిత్రకేతుఁడను నాసోదరసమానుఁడు.

పురు—ఆలాగునా? ఇంద్రసభామంటపంబున నేను నిన్ను చూచి యే ప్రతిమ యని భ్రమించితినా?

నర్మ—అవును. నాయెడల నీమోహ మెట్టిదో తెలిసికొనుట కావి చిత్రనాటకమునకు మి మ్మిగ్రనూఁకు పిలిపించినాఁడు. నీవు నాకో ఆ కెంతవిలపించిన నేనింద్రునియాజ్ఞాబాధమున నుండుటచే—

పురు—ఆహా!

గీ. చిత్రమును నిన్ను నిన్నును ♦ చిత్రభంగి
నున్న నిన్నును మఱి చూపుఁ ♦ గన్న నిన్ను
నన్నిరూపులు గని భాగ్య ♦ సౌఖ్యమునను
పోల్చలేకుంటి నిన్నును ♦ బుద్ధిలేమిఁ
బ్రాంతినొకుపలె క్రొత్తలె ♦ బాలగుఁ గావె.

విదూ—నీవు గ్రహించని కేళీపాటవమిదిగాని నేను వెంటనే గ్రహించినాను.

పురు—(సస్మితము) ఏమది?

విదూ—దేవులలను చెప్ప లుదాహృకాదా.

పురు—(సల్లాపము) ఉదాహరణపోవుట కాదు. తప్పుపాటు లేదు.

విదూ—అదే. అదే. ఈచూపులనే సూక్ష్మము దొంగగోరి వయినసీతోడ పైఁగొంగెన్నిడి కనులు మూసికొని దొంగజపము చేయుచుండ నేనుదొంగచూపులఁ జూచి యితఁడు దొంగపురుషుఁ డనుకొంటిని. స్వామీ! ఆసంగతి నీతో చెప్పఁబోవ యత్నించుచుండ నీ పెద్దకలకలముతో నాకన్నులు మూసికొనిపోయినవి. రాజా! ఎంతమాత్రమైన నెవరికైనఁ దోచ నిచ్చితివా! నన్నేమైనఁ జెప్పనిచ్చితివా! పత్రిరాట్టుముందు బంగారుపిచుకపలుకు యేమి వినఁబడును?

పురు—దేవి! నేను యథార్థముగ చెప్పుచున్నాను. నాకొక్కటే ధైర్యము.

గీ. పురుషగతినుండ నాకనుల్ ♦ పోల్చుకున్న
సహజముగ నాదుమది నిన్ను ♦ సరగ నెఱుఁగ

కున్నగాటంపుమబ్బులో ♦ నున్న మిత్రు
దారి కనిపెట్టుసూర్యకాం ♦ తంబుభంగి.

విదూ—వంట మైనవిమ్మట పొయ్యి విశేషముగ మండినభంగిని యదృష్టమున సఫలుఁడ వయిననీబుద్ధియిప్పుడు మిక్కిలి ప్రకాశించుచున్న దే.

పురు—(నవ్వుచు) ఛీ! వయస్యా! సిగ్గు లేక నన్నా క్షేపించు చుంటివా! నేనుపురుషుని వలచితి నని నాకు మతి పోయినదనియు, నితని మంత్రములునాతల కెక్కెననియు గింజుకొంటివిజ్ఞాపకము లేదా? నాయంతఃకరణము పరిశుద్ధమైనదో నీయంతఃకరణము పరిశుద్ధమైనదో కనిపెట్టితివా.

విదూ—నేను వద్దువద్దని చెప్పుచుండఁగా రాజ్య మితనికి గాదు. ఈమె కిచ్చెదననిగంతులువయిచితివే! ఏదీ! ఇయ్యఁగలిగితివా! ఎవరియంతఃకరణపారిశుధ్య మిందుగనుపడుచునేయున్నది. రాజా! పెండ్లిభోజనము దొరికినబ్రాహ్మణునిముఖమువలె నీముఖ మీాదినము నవింతగ ప్రకాశించుచున్నది. రాజా! నాసంతోషమును పట్టలేకున్నాను. (గంతులు వైచుచు నర్తించుచున్నాఁడు.)
ఓరాజా! ఓదేవి! ఓదేవి! ఓరాజా! అని కేకలు వేయుచున్నాఁడు. (అప్పుడు సుమతి ప్రవేశించుచున్నది)

సుమ—(తొట్రుపాటుతో రాజునుకౌఁగిలించుకొని) ఎందులకు ఎందులకు రాజా! ఎటులుంటివి? (రాజును విదూషకుఁడును సంభ్రమపడుచున్నారు.]

నర్మ—అక్కా! పురుకుత్సున కారోగ్యమును కలుగఁజేసినయెడల నేను కోరిన దంత యిచ్చెద నని మంగళసూత్రముతో వాగ్దానము చేసితివి. నీకాంతునకు సంపూర్ణమైన యారోగ్య మిచ్చితిని. నేను కోరున దేమనఁగా నీకాంతుని నాకీయుము.

విదూ—అయ్యో! దేవీ! ఒక్క పలచనివానికి పైనయొక్క మోస్తరు లో పల నొకమోస్తరు నని నేచెప్పినమాట వినకపోయితివి.

సుమ—(నర్మదవంక యెఱ్ఱబారజూచి) ఛీ! అవతలకు పొమ్ము నీ వెవ తెవు? అమృతహస్తున కిచ్చెదగాని నీకిచ్చెదనంటినా?

పురు—ఆ. అమృతహస్తుఁ డిదియె ♦ యమృతాధరయు నిదె
నేను వలచినట్లు ♦ నీకు వితఁడు
చెప్పపొలతి యిదియె ♦ యిప్పు డీవిచ్చిన,
నియ్యకున్న, దీని ♦ కే నిజంబు.

సుమ—రాజా! నీకు నిశ్చయముగ నారోగ్యముగ నున్నదా!

పురు—నే నబద్ధ మెటు లాడఁగలను! ఇంతయారోగ్యస్థితి నాజన్మము లోనే నెఱుఁగను.

సుమ—రాజా! నిన్ను నేనిచ్చుటకు నా కేమియధికారము మున్నది నర్మదా! ఈరాజు నా చేత నొకరి కియ్యఁబడునంతయస్వాతంత్ర్యము గలవాఁడనని యాతఁడు చెప్పినచో నీ వతనిని దీసికొనవచ్చును.

పురు—(తల వంచుకొని నవ్వుచు మాటలాడక యూరకుండెను.)

నర్మ—రాజా! ఎందులకంతదీర్ఘాలోచన చేయుచుంటివి! మాట లాడ వేల?

సుమ—మహాచక్రవర్తివి. సర్వస్వతంత్రుఁడవు. ఆలోచించి మాకి మా టలాడుము.

పురు—(నవ్వుచు)
ఆ. ఏకకాంత యుండ ♦ నే నస్వతంత్రుండ
నిద్దఱుండ వేఱె ♦ యెన్న నేల?
నొక్కచిలుక వాఁడి ♦ నొగి జోగుజోన్నవె
న్ను నను జోడువాఁడిలఱ ♦ ననువుగాఁగ.

సుమ— ఇంత యస్వతంత్రుండ వైనసీమోము జూడరాదు. ఈమెను పురుషవేషమున నీవే తీసుకొనివచ్చి నన్ను వంచించితివి. (అని కోపమునఁ బోవుచున్నది.)

పురు—[ఆమె రెండుచేతులను బట్టుకొని] అయ్యయ్యో! నేనెఱుంగను. దేవీ! నిష్కారణము కోపపడకుము నన్ను కటాక్షింపుము.

నర్మ—నాథా! నీభార్య నిన్ను వాకిచ్చినది. ఇఁక నీవటు పోవలదు. ఇటు రమ్ము. (అని చేయిపట్టుకొని లాగుచున్నది.)

పురు—(గడ్డముపట్టుకొని) నర్మదా! ఒక్కనిమిషము క్షమింపుము. సుమతీ! నేను నిర్దోషిని. నన్ను కటాక్షింపుము.

విదూ—(తనలో) జాగిలపుజోటిమధ్య నక్కపడి చిక్కిన ట్లున్నది కదా (ప్రకాశముగా) అమ్మా! సుమతీ! ధర్మశాస్త్రవిదుండ నైననేనొకసంగతిఁ జెప్పఁబోవుచున్నాను. వినుము. అజ్ఞతచేఁ జేయఁబడిన వాగ్దానము నెఱవేర్పఁదగినది కాదు. ఈవైద్యుని నర్మదగా నెఱుఁగక నీవుచేసినప్రమాణము చెల్లఁదగినది కాదు. ఈవ్యవహారము న్యాయసభకెక్కవలసినదై యున్నది. కాని న్యాయాధిపతియైనరాజు ప్రతివాదికి పాక్షికుఁడు. ఈతనువు నాయొద్దకు మార్చినమొదల—

పురు—ఛీ! ఊరకొమ్ము.

విదూ(నవ్వుచు) లోకువ నేనే కద.

పురు—(గడ్డముపట్టుకొని) సుమతీ! నేనుచెప్పినట్లు వినుము. నామర్యాదను గాపాడుము. నర్మదా! నీవు కోపపడకుము.

గీ. ఇంతి! నీసొత్తు కేవల ♦ మేను గాను
సుమతి కేవలమును నీదు ♦ సొమ్ము గాను.

విదూ—(నవ్వుచు) రాజా చెప్పకపోయితివి! తృతీయపంథను ద్రొక్కు

చుంటివా?

పురు— వరుస మీరిద్దఱును నన్ను ♦ పంచుకొనుఁడు
లలిని ప్రాక్పశ్చిమార్ధగో ♦ ళములు వరుస
తరణికాంతిని గ్రహియించు ♦ దారిగాఁగ.

సుమతీ! నీకిష్టమేనా, ఓయురగలోకవాస్తవ్యా! ఇటురమ్ము. ఇటురమ్ము. నీకును సమ్మతమేకదా!

[అంతట నురగ లోకాధిపతి యగు మందారుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

గీ. ఒక్కనాఁ డొక్క కూఁతురు ♦ ముక్కుపచ్చ
లైన నారనికన్నెక ♦ నేను కనుల
కఱవుదీరఁగఁ గాంచి సు ♦ ఖంబుఁ బడఁగ
మాయమైపోయె నేమందు ♦ మాయవిధిని.

ఆ. ఉరగలోకమెల్లఁ ♦ బోరిపోరి గాలించి
దానిఁ జూడలేక ♦ ధరణిఁ జేరి
యుంటి నిటను లేక ♦ యున్న స్వర్గమె నాకు
దిక్కు గాని యేమి ♦ దిక్కు గలదు?

ఆ. కాని యొక్కగాలి ♦ కబురు నా చెవిఁ బడె
చక్రవర్తియింట ♦ చాన గలద
టంచు వానిభార్య ♦ యగుటకు వచ్చెనో?
కాకయున్న నేమి ♦ కారణంబు?

ఆ. పంసువాటీకులము ♦ భస్మమై పోవఁగ
సిగ్గువిడిచి మగనిఁ ♦ జెందఁ గోరి
యూరసూరఁ గాక ♦ నొగి లోకములనెల్ల
దిమ్మ్రిల్లుచుండె ♦ బమ్మ్రసాంత.

ఆ. మల్లెపూలదండ ♦ మగ్గుటగనిమునం
దెట్టెలుంతు నసుమ ♦ నింతహాస్య

మేను జేయవలసె ♦ దానికి నెనవైన
వరుఁడు వెదుక వెదుక ♦ దొరుకకుంట.

ఆ. ఎదిగినట్టిబిడ్డ ♦ యింటనుండగఁ గొంచె
మటును నిటును గలుగు ♦ వటునిఁ జూచి
త్వరగ ముడినిబెట్టి ♦ వారిఁ గూర్పనియట్టి
కుమతి ముక్కు చెవులుఁ ♦ గోయవలయు.

ఆ. మాకు సంతు లేదు మా ♦ కర్మ మని కుళ్ళి
మూల్గుచుండ్రు పుట్టి ♦ మురిగినటులు
పిల్ల లున్న నేమి ♦ యిల్లుఁ గూల్చెడువారు
చేటుఁ బడుట కడుపు ♦ చేటు గాదె.

దైవమా! ఏమి చేయఁవచ్చును. ప్రారబ్ధ మనుభవించక తీఱునా ఈచక్రవర్తియొక్క మందిరమునకు పోయెదను. ఆహా!

ఆ. అతఁడు నేనుసముల ♦ మైననాతనియింటి
కేను బిలువకుండ ♦ నేగుచుంటి
పిల్లకొఱకుఁగాదె ♦ వెత లిన్ని బడనయ్యె
కడుపువంటితీపి ♦ కలదె యొకటి?

ఇదిగో రాజమందిరము. ద్వారరక్షకా!

సేవ—అయ్యా!

మాందా—మీరాజును జూడ మఱియొక రాజు వచ్చె నని చెప్పుము.

సేవ—చిత్తము. (అని యామాటలనే చెప్పుచున్నాడు.)

పురు—ఏమీ! మీరాజునుచూడ మఱియొక రాజు వచ్చె నని చెప్పె నా! నాకధీనులైనభూలోక రాజన్యులలో నెవ్వఁడు నింతగర్వించినవాఁడు లేఁడే! ఏమీ! ఏ రాజయ్యుండును? వచ్చుట యిష్టగోష్టికా? యుద్ధమునకా? ఎవరైన నేమి? ఎందులకైన నేమి? తీసుకొనిరమ్ము.

సేవ—(వచ్చి) అయ్యా! తాము లోనికి రావచ్చును.

(మందారుఁడు లోనికిఁ బ్రవేశించెను.)

నర్మ—(పరుగెత్తుకొని వచ్చి కాళ్ళపైఁ బడి) తండ్రీ! క్షమింపుము! తండ్రీ! కటాక్షింపుము!

మందా—ఛీ! దుర్మార్గురాల!

ఆ. తండ్రి చచ్చె ననుచు ♦ దలఁచితివే! నీవు
భయము లేకసిగ్గు ♦ బారదోలి
మగనికొఱకు నీవె ♦ మహిఁయెల్ల దిరిగెదు
కాలుగాలుపిల్లి ♦ కరణిగాఁగ.

ఛీ! దుష్టవర్తనురాలా! నావెంటరమ్ము (అని నర్మదను బలాత్కారముగా చేయి బట్టుకొని తీసుకొనిపోఁబోగా.)

పురు—(అదరిపడి కత్తి చేతబూని) ఓహో! ఇతడు నామామ కాఁబోలును! అయిననేమి!

క. ప్రాణము బోయినపోనీ
మానిని దక్కించుకొనెద ♦ మరి శూరుఁడిలన్
ప్రాణము పోయిన పోనీ
మానము దక్కించుకొనిన ♦ మాడ్కిన్ వేడ్కన్.

ఛీ! మూర్ఖుఁడా.

ఆ. కత్తి వ్రేటు దినెదో? ♦ కాంతను విడిచెదో?
మామ వగుట రెండు ♦ మార్గములను
జూపినాఁడ గాని ♦ చూపుతో నాకత్తి
మెత్తబారవలయు ♦ నిట్టితరిని.

మందా—ఛీ! చోరుఁడా! ఛీ! మాంత్రికుఁడా!

ఆ. మాయమంత్రములను ♦ మాబిడ్డ నురగలో
కంబునుండి లాగ ♦ గలిగితివిర

ఐంద్రజాలి కేంద్రుఁ • డవనిలో నున్నట్టి
ధనపుఁ బ్రాఁతుఁ బైకిఁ • దార్చుకరణి.

గీ. మించుకన్నుల సిగ్గు హ • రించుటకును
బ్రహ్మ యీరాజ్యమును నీవు • పాలు జేసె?
పంక్తి ఓని పూలఁ దాల్చుచుఁ • బ్రబలుటకును
వనము కాపరియైనట్టి • వానికొలుపు?

గీ. నీవు నాకూఁతు హరియింప • నేను కాని
గొంచుపోవుట తప్పుగ • నెంచితివిర!
దొరనుమించిన యధికారి • దొంగఁజేసి
యిట్టులే గ్రుడ్డిగా రాజ్య • మేలుచుంటె?

ఛీ మూర్ఖుఁడా! నేనునాకూఁతును విడువను. చేతనైనయెడల యుద్ధమునకు రమ్ము.

పురు—అవశ్య మిదిగో వచ్చెదను. వయస్యా! ధనుర్బాణముల నిటు దెమ్ము. సేవకా! కవచమునుగూడ శీఘ్రమున నాయత్తపఱుపుము.

మందా—ఇదిగో నేనును గూడ యుద్ధమునకు సిద్ధపడుచుకొనుచున్నాను. అవశ్యము తగుస్థలము చూచి యిప్పుడే యుద్ధ మారంభించెదము.

నుమ—నాథా! యుద్ధమందులకు శాంతింపుము.

పురు—(కోపముతో) నేను బ్రతికియుండుట నీ కిష్టములేదా!

నర్మ—తండ్రీ! కత్తి మాయసేల కటాక్షింపుము.

మందా—ఛీ! పాంసులా! నోరు మూసికొని నీ వచ్చట దూరమున కొంతసేపు కూర్చుండుము.

నర్మ—(కొంచెము దూరముగ పోయి తనలో)
అహా! భగవంతుఁడా! ఇప్పటికైన నన్ను గష్టక్క నియ్యక పోయి

తివా? ముందునుయ్యి, వెనుకగొయ్యి, మధ్యనన్నుంచితివా? ఒకవైపున తండ్రి, యొకవైపున పెనిమిటి. ఎవరిమాటవిందును? ఎవరిమాట వినకపోదును? ఇద్దఱు నొకరిపై నొకరు నాకొఱకు కత్తులను దూసుకొని యున్నారు. ఓతండ్రీ! అనేకతపములను జేసి నన్ను గాంచి పదునాలుగేండ్లు ఱల్లారుముద్దుగఁ బెంచిననీవు బహుకష్టములఁ బడి మూఁడులోకములు దిరిగి యేడ్చి యేడ్చి మహాచక్రవర్తిశిఖామణిని చెట్టఁబట్టి వానిప్రక్క నుండఁగ నన్ను బలాత్కారముగ నీడఁదెకి యిట్లు నాగొంతుఁ గోసెదవా? విశ్వామిత్రశాపమువలన దపించి యధోలోకమునఁ బడినన్ను గాంచి ప్రేమించి నాకొఱకు కంటికిమంటికేకధారగ నేడ్చి దుఃఖభారమున రోగపడి చివరకు నన్నుఁ గాంచుటకు ఫలము; ఓనాథా! ఓమహాచక్రవర్తీ! నాతండ్రియు నీమామయు నైన యీవృద్ధమహారాజుయొక్క రక్తమున నీయొక్క వస్త్రములను దడుపుకొనుటయేనా? అయ్యయ్యో! మీయిద్దఱిరక్తమును నా పెండ్లికాలమందు వసంతోత్సవ మగునా? నాథా! అల్లుఁడు మామను నమస్కరింప వలెగాని కత్తినిబూడుచునా. ఓతండ్రీ !నీకత్తి వ్రేటులా నీయల్లునికిదీవెనలు? ఓనాథా నాజన్మమునకు కారణమైననాతండ్రియొక్కరక్తముతో తడిసిన చేతులతోనా నాకుమంగళసూత్రధారణము చేయదలఁచితివి? ఓతండ్రీ నానాథుని జంపిన చేతులతోనా నన్ను తిరిగి యురగలోకమునకు గొనిపోదలఁచితివి? ఓహో! భగవంతుడా! ఏమి దిక్కు యేమి చేయుదును! ఏది గతి! అయ్యో! నాథా! నీవుగాని, అయ్యో! నాతండ్రీ! నీవుగాని మీరిద్దఱొకసారిగాని నాకనులయెదుట చావకమునుపే యింతముప్పునకు కారణమైన నే నంతమునొందుట మంచిది కాదా! తండ్రీ! నీవునాజన్మమున కెట్టికారణ మై

తివౌ, నాచావునకు కూడ, నిట్టికారణమే మైతివి సుమా! నాథా! నీయెదుట నీకొఱకే చచ్చుచుంటినిసుమా! ఇంతకష్టపడి నిన్ను లభింపచేసుకొనినందులకు నొక్కసారి గట్టిగ నిన్ను కౌగిలించుకొనకే చచ్చిపోవుచుంటినిగదా ఇంద్రా! మృషావాదీ! నీపెనిమిటితో నిన్నుఁగూర్చెద నని చెప్పితివే! ఏదీ! ఓశచీ! మగనాలా! నీమాటకూడ యబద్ధ మయ్యెనుకదే! తండ్రీ! పెండ్లికాలమందు నాకు గొంతు త్రాడా యరణ మిచ్చుచుంటివి? ఓసూర్యభగవానుఁడా! నీయింటికోడలిని కావలెనని నే నెంత యేడ్చినను నాకు స్వాధీన మైనది కాదుగదా. ఓపురుకుత్సా! ముందుజన్మమునసైనను నీవే నాకుభర్తవు కావలెనుసుమా! అయ్యో! చంపుకొనుట కిచ్చట నేమున్నది. గ్రుక్కెడుప్రాణమదెంతసేపు పోవలెను. ఇదిగో నానాథుని కరస్పర్శచే పరమ పూజ్యమైనయీపైఁటకొంగున గొంతున కురి పోసుకొనెదను. అయ్యో! అయ్యో! గళసూత్రయోగమే కాని మంగళసూత్రయోగము లేదయ్యెనా? (కొంగున కన్నుల కద్దుకొని) తండ్రీ! నమస్కారము. నాథా! నమస్కారపూర్వకముగా దూరమున నుండి కన్నులచేతనే కౌఁగిలించుకొనుచున్నాను. హా ఇంద్రా! మాయకాఁడా నీవలనచెడితిని (గొంతుక కురిపోసికొని) హార హారా! హార హారా! (అని నేల వ్రాలుచున్నది.)

[అప్పుడు శచీదేవేంద్రులాకాశయానమునఁ బ్రవేశించుచున్నారు.]

ఇంద్రు—నర్మదా! నర్మదా! ఆఁగుము. ఇంద్రుడు మృషావాదికాఁడు. లెమ్ము నర్మదా లెమ్ము.

నర్మ—(అదరిపడిలేచి) మహేంద్రా! నమస్కారము! నాపెనిమిటిని నాకు దయచేయుఁడు.

ఇంద్రు—(నవ్వుచు) అందుకొఱకేగద వచ్చితిని.

శచి—(నవ్వుచు) నర్మదా! ఇల్లాలిమాట యసత్యము కాలేదుకదా.

నర్మ—(నమస్కరించి) తల్లీ! క్షమింపుము.

ఇంద్రు—పురుకుత్సా! ఏమీ ఈవింత! ఆతనికూఁతురు నీప్రక్కను, నీక త్తియతనిప్రక్కనా? చాలు చాలు! మామగారిని శిక్షించునంతటిమహాగుణ మీశ్వరభక్తివలన గలిగినది కాఁబోలు నేమి? చాలుఊరకుండుము.

పురు—పురందరా! నమస్కారముతమయుష్టానుసారమే నడుచువాఁడను.

మందా—పురందర! నమస్కారము.

ఇంద్రు—కళ్యాణమస్తు! మందారా! నీవునాకు స్నేహితుఁడవును నేను చెప్పినట్లు వినువాఁడవే కద.

మందా—తులసీదళమునువలె తమయానతిని శిరమున ధరింతును.

ఇంద్రు—అటులైన వినుము. నాకుపుత్త్రసముఁడగుమాంధాత పరలోకగతుఁడగుటచే ఆతనికుమారుఁడైన పురుకుత్సునకు నేనే తండ్రివంటివాఁడను. నర్మదకుఁదగిన వరుఁడు పురుకుత్సుఁడే. వారిదాంపత్యమువలన మనమిద్దఱము వియ్యమందవలసి యున్నది. వీరిద్దఱిని సంఘటన జేయుటయందు నీ ప్రధాని యగు నంశుమంతుఁడును నాసఖుఁడగు చిత్రకేతుఁడును నేనునుగూడ మిక్కిలి శ్రమ చేసితిమి! అంశుమంతుఁడాకస్మికముగ మరణించుటచే పాపమీసంగతి నీకుదెలియనందులకు విచారించుచున్నాను.

మందా—మహానుభావా! తమయిష్టప్రకారమే నడువవలసినవాఁడను. సెలవైనయెడల నురగలోకమున వివాహ మొనరింతును.

ఇంద్రు—(నవ్వుచు) మిత్రమా! నే నెచ్చటనుండ నదియే యింద్రలోకము. నీవెచ్చటనుండ నదియే యురగలోకము. ఈపురుకుత్సునిది భూలోకమేకద! మూఁడులోకము లిచ్చట సమావేశ మైనవి. వివాహమునకు నింతకన్న తగినస్థలమేది.

విదూ-అలస్యమెందులకు నేను బ్రహ్మనై, ఇప్పుడే వివాహము చేయుంచెదను

విశ్వా—(ప్రవేశించి) ఆఁగు ఆఁగు ఇదిగో! పురుకుత్సుఁడు చెప్పినట్లు వ్యతిరేక బ్రహ్మ, నైననేను వచ్చుచుంటిని. పురుకుత్సా! ఇప్పుడు నాశాపమునకు విమోచనము కలిగినది.

గీ. "బ్రహ్మసృష్టించునిక్ష్వాకు ♦ వంశజులకు
సురలలోకమె గతి యింత ♦ వఱకు నీవు
భళిర తద్వ్యతిరేకవు ♦ బ్రహ్మవగుట
నా కధోలోకగతి యిచ్చి ♦ నావు కావె,,

అని నన్నాక్షేపించితివి జ్ఞాపకమున్నదా?

పురు—(నమస్కరించి) అయ్యా! క్షమింపుము.

ఇంద్రు—గాధినందనా ఇంద్రుఁడు నమస్కరించుచున్నాఁడు.

విశ్వా—కళ్యాణమస్తు.

మందా—విశ్వామిత్రా! మందారుఁడు నమస్కరించుచున్నాఁడు.

విశ్వా—కళ్యాణమస్తు! వివాహముహూర్తము సమీపించుచున్నది. సూర్యోదయమైనవెంటనే సుముహూర్తము. అదుగో భాస్కరుఁడుదయించుచున్నాఁడు.

సీ. అల్లుఁడా నీదుపా ♦ దాబ్జంబు లీతఁడు
 గడుగఁ దెచ్చినరత్న ♦ కలశ మనఁగ
కన్యాప్రదానన ♦ త్కాలంబునను నీకు
 గట్టెడు మేల్వాసి ♦ కంబనంగ
వియ్యంకు లొకరిపై ♦ వేడ్క నొక్కరు జల్లఁ
 బట్టిన బగ్గుండి ♦ పళ్లెమనఁగ

(నర్మదనంకదరిగి)

ప్రాకృతి నీదుసా ♦ భాగ్యవృద్ధి కొసంగు,
 బంగారుకుంకుమ ♦ బరిణెయనగ.

(పురుకుత్సునివంకఁజూచి)

గీ. పరిఘవిల్లుచుభవదీయ ♦ వంశనాథుఁ
డైనరవిపెండ్లిపెద్దయై ♦ యలరుకతన
వచ్చెఁజూడఁగననదే ♦ ప్రాగ్ధరమునఁ
బొలుచునత్యుత్తమప్రభా ♦ పూర్ణుఁడగుచు.

పురు—ఓప్రభాకరా! నమస్కారము.

విదూ—వయస్యా! ఈసూర్యునిఁజూచి నీకునమస్కరించవలెనని బుద్ధిపుట్టినదికాని పెండ్లి యరిసెవలెనుండుటచే నీతనినోటఁబడనైచుకొనవలెనని నాకు బుద్ధిపుట్టుచున్నదిసుమా.

విశ్వా—పురుకుత్సా! నర్మదా! మంగళస్నానగౌరీపూజాదులు చేయించవలసియున్నది. మీరులోనికిరండు. మందారా! కన్యాప్రదాతవు. నీవుకూడరమ్ము. (పురుకుత్సుడు, నర్మదయు, సుమతియు, విదూషకుఁడును, విశ్వామిత్రుఁడు, మందారుఁడును లోనికిఁబోవుచున్నారు.)

ఇంద్రు—శచీ! భగవంతుఁడనుకూలదాంపత్యము నేమకూర్చినాడుసుమా.

శచి—సందేహమేమి!

(విశ్వా, పురు; నర్మ, మందా, విదూ, ప్రవేశించుచున్నారు.)

విశ్వా—పురుకుత్సా! పితృసమానుఁడగునింద్రునికి నీయిద్దఱుభార్యలతోను నమస్కరించుము. (పురుకుత్సుఁడు నమస్కరించుచున్నాడు.)

ఇంద్రు-గీ. భార్యలిద్దరునిన్గొల్వఁ ♦ బరమభక్తి
శాశ్వతంబుగనిలయేలు ♦ చక్రవర్తి
శ్రీసతియుభూసతియుపాద ♦ సేవఁజేయ
విమలదయలోకములఁబ్రోచు ♦ విష్ణుభంగి.

నీమామగారికి నమస్కరింపుము. (పురుకుత్సుఁడు నమస్కరించుచున్నాఁడు.)

మందా—పురుకుత్సా!

గీ. వీరిద్దరి నొకరీతి ♦ గారవమున
గాంచి ప్రతిభాధికతనీవు ♦ గాంచుమయ్య
భవ్యభవదీయవంశాధి ♦ పతియగురవి
మొలమిభార్యాద్వయంబుతో ♦ నెసఁగినటుల.

ఆ. ఉరగకాంతనీకు ♦ నువిదయాటనునీదు
చరితవినెడుచదువు ♦ నరులకెప్పు
డురగభయము లేక ♦ నుండునట్లుగ నేను
వరమునిచ్చినాఁడ ♦ వత్సనీకు.

ఇంద్రు—గాధినందనా! తాముఁగూడ నేమైన నీతనికివరమొసంగెదరా!

విశ్వా—(నవ్వుచు) నాయాశ్రమమందు దుప్పినిచంపినయప్పుడే యీత నికివరంబిచ్చితి. వినను నర్మదా!

గీ. మున్నురగలోకమందున ♦ భువినిపిదప
దివినితనువాతనటుమీఁద ♦ భువినిదిరిగి
యిటనెమైదవపరిపతి ♦ నెనయునీకు
నైదవతనంబుశాశ్వతం ♦ బౌనుగాత.

పురు—అయ్యా! ఋషిసత్తమా! ఇంద్రాదిదేవతలదర్శించియు తిరిగిభూలోకమునకువచ్చి సూర్యసమానుడగు పుత్త్రునిగాంచి సుఖింతువని దామునాకు సెలవొసంగిరి. అంతయును నెరవేరెనుకాని—

విశ్వా—(నవ్వుచు) నీతాతయువనాశ్వుఁడు సంతానముకొరకింద్రియాగమునుజేసి నీతండ్రియగుమాంధాతనుగాంచెను. ఆతనికి ఇంద్రయాగమునందుగాని ప్రత్యక్షముగాని దేవేంద్రుఁడు నీమహాదృష్టవశమున నిప్పుడే శచీసహితుఁడై ప్రత్యక్షమయ్యెను. నీచేత నిప్పుడింద్రయాగమును జేయించుకొనలేకవచ్చియుంటిని. యాగదీక్షితుఁడవుగమ్ము. నీకుసంతానము కలిగినదనే భావింపుము.

పురు—మహేంద్రా! తమసెలవుగూడ దయచేయఁబడునుగాక.

ఇంద్రు—అవశ్యముచేయుదుము. ఇకనిక్కడ నవశిష్టమేమున్నది.

విదూ—(నిలుచుని)అయ్యో! అయ్యో! యింకొకచిన్న యవశిష్టమున్నది. హోమమొకటి చేయవలసియున్నది.

విశ్వా—హోమమెందుకు?

విదూ—క్షమించినచో చెప్పెదను.

ఇంద్రు—క్షమించితిని. చెప్పుము.

విదూ—(తానుదూరముగానిలుచుండి) హోమమెందుకు చేయవలె ననగా (ఒకటిరెండు అనిమోషువరకులెక్కపెట్టి) ఈసప్తగ్రహ కూటమువలని బాధప్రపంచమునకు లేకుండుటకొరకు—

పురు—(మహేంద్రా) అవశిష్టమును నాయానందమునకు మితియును గూడలేదు. ఐననిటులకోరెదను.

గీ. ధరనెయీతిబాధలులేక ♦ దనరుఁగాక
ప్రజలయన్యోన్యవైరముల్ ♦ వాయుఁగాక
కవితరాజపోషణమున ♦ గ్రాలుఁగాక
నీతిపాలనమునరాజు ♦ నెగడుఁగాక.

ఇంద్రు—తథాస్తు.

విశ్వా—తథాస్తు. తథాస్తు.

పంచమాంకము,

సర్వముసంపూర్ణము.